# తొలి పలుకులు

ఈ చిన్న పుస్తకములోని మొదటి భాగములో పేర్కొనబడినట్లు "ద్వేషం నుండి విడుదల" మరియు "ఇతరులను క్షమించుట" అనే అంశములు గతించిన ఇరవై సంవత్సరములలో అనేక బైబిల్ కళాశాలలలో బోధింపబడినది. ఇక్కడ మరియు ప్రపంచమంతటా వందల కొలది టేప్ సందేశాలు పంచబడినవి. కొన్ని సంవత్సరముల క్రితం మా పెద్ద కొడుకు డగ్లస్ సెక్రటరి క్రిస్ లామొరియాక్స్, ఒకానొక టేప్ లోని సందేశాన్ని వ్రాసారు. మరియు బాగా సవరించిన తర్వాత, దీని వెయ్యి ప్రతులను ఒక పుస్తకముగా కూర్చినారు.

మా కుమార్తె పేరు హీథర్ విల్సన్ టొరొస్యాన్. ఈమె ఎరారట్ టొరొస్యాన్ గారి భార్య. వారి పిల్లలు - ఎరాన్, మాసిస్ మరియు సెవాన్ . ఈవిడ ఈజిప్ట్‌లో **8** నెలలు మరియు టర్కీలో **5** సంవత్సరములు క్రైస్తవ సేవకురాలుగా పనిచేసారు.

క్రిస్ వ్లాకొస్ అనే అతను మా యొక్క పనిని తన "హిస్ ప్లేస్ పుస్తకశాలను" ఉటాలో ప్రోవో అనే ప్రాంతం వద్ద ప్రారంభించారు. "సాల్ట్ లేక్" అనే బైబిల్ పాఠశాలలో ప్రముఖంగా తన బోధ పరిచర్యను సాగిస్తున్నారు.

---


మీకు ఈ పుస్తకములు కావలసినచో, సంప్రదించవలసిన చిరునామా:

సహో. టి రాజేష్

6-96, శ్రీనివాస నగర్ కాలని, రామచంద్రాపురం, హైద్రాబాదు-502032.

ఆంధ్రప్రదేశ్. ఇండియా. ఫోన్: 911-245027

S.T.D: 08455-245027


# విషయసూచిక


ద్వేషం నుండి విడుదల పొందుట - ఎలా?................ **1**

*జిమ్ విల్సన్*

ఇతరులను క్షమించుట.................................. **29**

*జిమ్ విల్సన్*

మనిషి యొక్క కోపము.................................. **51**

*హీథర్ విల్సన్ టొరొస్యాన్*

క్రోధావేశం............................................. **60**

*జిమ్ విల్సన్*

గాయమును స్వీకరించుట.............................. **67**

*హీథర్ విల్సన్ టొరొస్యాన్*

నాలుకకు కళ్లెం వేయుట............................... **73**

*క్రిస్ వ్లాకొస్*

స్వపరీక్ష ................................................ **79**

*జిమ్ విల్సన్*

తల్లిదండ్రులతో సంబంధము........................... **86**

*జిమ్ విల్సన్*

పరిపూర్ణమైన ప్రేమ.................................. **102**

*జిమ్ విల్సన్*

స్త్రీ ఏ విధంగా భద్రపరచబడుతుంది..................... **116**

*జిమ్ విల్సన్*

# ద్వేషం నుండి విడుదల పొందుట - ఎలా?

## *జిమ్ విల్సన్*

*సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి. కావున మీరు ప్రియులైన పిల్లలవలె దేవునిపోలి నడుచుకొనుడి. క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళవాసనగా ఉండుటకు మనకొరకు తన్నుతాను దేవునికి అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను; ఆలాగుననే మీరును ప్రేమగలిగి నడుచుకొనుడి (ఎఫెసీ. 4:31-5:2).*

మనము ద్వేషమును విసర్జించివేయాలని ఈ వాక్య భాగము బోధిస్తుంది. ఏ విధముగా మరియు ఎందుకు వదిలివేయాలని చర్చించడానికి ముందు, యేసు క్రీస్తు సిలువలో మనకొరకు చేసినదంతయు మన పాపపు క్రియలకు ఫలితమైయున్నదని ప్రాముఖ్యంగా గుర్తించాలి . మన క్రియలన్నిటిలో దేవునిని పోలినవారమై యుండాలి.

పాత నిబంధనలో 'నయోమి' అనే పేరుగల ఒక స్త్రీ యుండెను. ఆమె పేరుకు 'మధురము' అని అర్థము. ఆమె తన భర్త మరియు కుమారులతో కలసి ఇశ్రాయేలు దేశం నుండి వేరే దేశమునకు వెళ్ళెను.



అక్కడ ఆమె భర్త మరణించాడు. ఆ తరువాత పది సంవత్సరాల కాలములోనే ఆమె ఇద్దరు కుమారులు మరణించారు. విధవరాళ్ళైన తన కోడళ్లతో ఆమె కొన్ని విషయాలు చర్చించింది.

రూతు **1:13b** "యెహోవా నాకు విరోధియాయెను; అది మిమ్మును నొప్పించినంతకంటె నన్ను మరి యెక్కువగా నొప్పించినదని వారితో చెప్పెను!" ఎవరు ఎక్కువగా ద్వేషమును కలిగియుండుటకు హక్కు ఉన్నదని నిర్ణయించటానికి ఆమె పోల్చుచున్నది.

సర్వశక్తుడు నాకు చాలా దుఃఖము కలుగజేసెను గనుక నన్ను నయోమి అనక 'మారా' అనుడి. నేను సమృద్ధిగల దాననై వెళ్లితిని, యెహోవా నన్ను రిక్తురాలినిగా తిరిగి రాజేసెను. మీరు నన్ను నయోమి అని పిలువనేల? యెహోవా నామీద విరుద్ధముగ సాక్ష్యము పలికెను, సర్వశక్తుడు నన్ను బాధపరచెను అని వారితో చెప్పెను. **(రూతు 1:20-21)**

ఆమె దేవుని పట్ల ద్వేషము కలిగియుండెను. దేవుడే ఆమె భర్తను తీసుకొనెను. దేవుడే ఆమె కుమారులను తీసుకొనెను. కాబట్టి ఆమె దేవునికి వ్యతిరేకముగా మారినది. ఈ మూడు వచనాలలో ఐదు పర్యాయములు ఆమె తన ద్వేషమునకు దేవునిని బాధ్యునిగా ఎంచినది.

ఈ దినములలో ఇటువంటి ప్రజలు అనేకులు ఉన్నారు. వారు కేవలము ద్వేషమును కలిగియుండుట మాత్రమే గాక, ద్వేషమును

కలిగియుండుటయే వారికి ఆనందం. ఏదోరకంగా వారు దీనిని ఇష్టపడతారు మరియు దీనిలో జీవిస్తారు. ఒక వేళ వారు దీనిని విసర్జించినట్లైతే ఏమి చేయవలెనో వారికి తెలియదు. తాము జీవించటానికి ఏ ఉద్దేశము లేకుండా ఉంటారు. ద్వేషమును కలిగియుండుటకు వారు ఇష్టపడతారు.

లోకములో మరియు సంఘములోను ఇటువంటి రకమైన ప్రజలను మనము ఎరిగియున్నాము. ద్వేషము కలిగియున్న వారిని గుర్తించడము చాలా సులువు. ఒక వ్యక్తి యువకుడైనప్పటికిని దీనిని అతని కళ్ళలోను మరియు ముఖకవళికలో గుర్తించవచ్చును. దీనిని వారి మాటలలో చూడవచ్చును; చిరునవ్వులో లేక నవ్వులో చూడవచ్చును. వారు ద్వేషాన్ని కలిగియుండటం నీవు చూడగలవు. దీనిని వారు మాట్లాడుతున్న స్వరములో వినవచ్చును. వారు తమకు ద్వేషం లేదని సమర్థించుకొన్నప్పుడు నీవు గ్రహించగలవు. ద్వేషగుణము కేంద్రమైనది మరియు అది అంతట వ్యాపిస్తుంది.

బైబిల్‌లో ద్వేషగుణం గలవారిలో నయోమియే గాక ఇతరులు కూడా ఉన్నారు. నిజానికి, కొద్దిమంది మాత్రమే ఉన్నారు. ఉదాహరణకు, యోనా ద్వేషగుణం గలవాడు. “అప్పుడు దేవుడు – ఈ సొరచెట్టును గురించి నీవు కోపించుట న్యాయమా? అని యోనాను అడుగగా యోనా – ప్రాణము పోవునంతగా కోపించుట న్యాయమే అనెను”



(యోనా 4:9). తన దృష్టికి అలా కోపంగా ఉండటం న్యాయసమ్మతమైనదని అతడు అనుకున్నాడు. *కోపంగా ఉండటం నాకు ఇష్టము. దేవా! నీవు ప్రజలను క్షమించడం మంచిది కాదు. నీవు ప్రజలను క్షమించుట నాకు ఇష్టము లేదు.*

ఒకరికి ఒకరు వ్యతిరేకముగా ఉండటం ప్రజలకు ఆనందం. కాని మనము సమస్త ద్వేషమును విసర్జించి, మృదువైన హృదయాన్ని కలిగియుండాలని దేవుని వాక్యము కోరుతుంది. ఇక్కడ ఒక ప్రశ్న: దయ, కనికరం, మృదువైన హృదయం కలిగియుండి అదే సమయమున ద్వేషమును కలిగియుండటం సాధ్యమేనా? ఇవన్నియు అంతర్గత స్వభావములు. నిర్వచనం ప్రకారము, దయగల హృదయము మృదువైన హృదయాన్ని కలిగియుంటుంది. ద్వేషగుణం కూడ అంతర్గతమైనదే, కాని అంతర్గతంగా రెండు విభిన్నమైన మరియు పరస్పర విరుద్ధమైన స్వభావాలను కలిగియుండటం సాధ్యము కాదు.

సమస్తమైన ద్వేషమును విసర్జించి, ఒకని యెడల ఒకడు దయ మరియు కనికరము కలిగియుండాలని పౌలు చెప్పాడు. కాబట్టి, ద్వేషగుణము విసర్జించబడాలి. కాని అది విసర్జింపబడటానికి మునుపు, ద్వేషం అంటే ఏమిటో మరియు అది అంతరంగములో ఉన్నదని తెలుసుకోవడం చాలా ప్రాముఖ్యము.

ఇతరులు ద్వేషమును కలిగియున్నప్పుడు గమనించడం చాలా తేలికైనది. కాని దానిని మనలో గుర్తించడం తేలికైనది కాదు. కాబట్టి, ఈ సమస్యను గురించి బైబిల్ తెలియజేస్తున్న నిర్వచనమును బాగా అర్థం చేసుకోవడం ప్రాముఖ్యమైనది.

ఒక క్రైస్తవుడు ఒక పాపం చేసాడని మనము అనుకుందాము. ఉదాహరణకు, అతడు ఒక అబద్ధము చెప్పాడు. అతడు అబద్ధము చెప్పినప్పుడు దాని గురించి దోషిగా భావిస్తాడా లేక ద్వేషంగా భావిస్తాడా? జవాబు – దోషిగా భావిస్తాడు. మనము పాపము చేసినప్పుడు దోషిగా భావిస్తాము. ఇది స్పష్టమైనది. ఇప్పుడు మరియొక వ్యక్తి అదే క్రైస్తవుని గురించి ఒక అబద్ధము చెప్పి దానిని పట్టణమంతా చాటింపచేసాడని అనుకుందాము. ఇట్లుండగా, దీనిని గురించి ఆ క్రైస్తవుడు ఏమి భావిస్తాడు – దోషిగానా లేక ద్వేషముగానా?

'దోషం' అనగా మనము పాపం చేసినప్పుడు అనుభవించే భావన, మరియు 'ద్వేషం' *అనగా ఇతరులు మనకు వ్యతిరేకముగా పాపం చేసినప్పుడు అనుభవించే భావన.* ముఖ్యముగా ద్వేషం యొక్క అర్థం ఇతరులు చేసిన క్రియను చూపుతుంది. ఒకవేళ మనము అపరాధము చేసినట్లైతే, దోషులముగా భావిస్తాము. మరియు మనము ఈ పాపమును ఒప్పుకొని, విడచిపెట్టాలని మనకు తెలుస్తుంది. మనము పాపమును ఒప్పుకొనక పోవచ్చు, కాని మనము ఒప్పుకొనకపోవుటకు



ఏమి చేయవలెనో తెలియనందువల్ల కాదు. అయితే, ఇతరుల యొక్క ద్వేషముతో మనము ఏమి చేస్తాము? ద్వేషము అనేది ఇతరులు చేసిన పాపముపై (వాస్తవమైనదైన లేక ఊహించినదైన) ఎల్లప్పుడు ఆధారపడి యుంటుంది.

మొదటిగా ఊహించుకొన్న పాపము గురించి ఆలోచించండి. అనేకమైన సమయాలలో ఇతరులు చెప్పని విషయములను గూర్చి చెప్పినట్లు మనము ఊహించుకొని ద్వేషమును కలిగియుంటాము. మనము తప్పుడు సమాచారము విన్నాము గనుక ద్వేషమును కలిగియుంటాము. ఎదుటి వ్యక్తి అడగలేని క్షమాపణ కొరకు మనము ఎదురు చూస్తాము. దీనికి ప్రతిగా, అతను చేయని తప్పుకు క్షమాపణ అడగలేదని మనము జీవితాంతము ద్వేషమును కలిగియుంటామా?

కొన్ని సందర్భాలలో, ద్వేషమును కలిగిన అనేక మంది ప్రజలు తాము ఊహించుకొన్న పాపాల విషయమై ద్వేషము కలిగియుండుట సాధ్యమనే విషయాన్ని గ్రహించలేకపోవుచున్నారు. ద్వేషము గురించి సంబంధించినంత వరకు, ఎదుటి వ్యక్తి యొక్క దోషము ఎల్లప్పుడు వాస్తవంగా కనిపిస్తుంది. ఇటువంటి వ్యక్తి ద్వేషమును విసర్జించేవరకు ఎదుటి వ్యక్తి యొక్క నిజమైన దోషమును గుర్తించలేడు.

అయితే, నిజముగా పాపము చేసినవారి సంగతి ఏమిటి? వాస్తవముగా తప్పుచేసి బాధపెట్టినవారి పట్ల ద్వేషము కలిగిన ప్రజలు

అనేకులు ఉన్నారు. ఇప్పుడు నిజమైన గాయమును ఏ విధముగా పరిష్కరించగలము?

ద్వేషము అనేది ఏదోవిధంగా నీకు సంబంధించిన పాపముపై ఆధారపడి ఉంటుంది. అది పాపము ఎంత పెద్దది అనే విషయమునకు సంబంధించినది కాదు కాని, పాపము ఎంత సన్నిహితమైనది అనే దానిపై ఆధారపడును. ఉదాహరణకు, ఒకవేళ అతి నీచమైన జారత్వము ఇరాన్, ఇరాక్, ఎల్ సల్వాడర్ లేక కొలంబియాలలో జరిగినట్లైతే మనము ఏమి చేస్తాము? మనము దీని గురించి చదివినప్పుడు దోషముగా భావించము. మనము దీని గురించి చదివినప్పుడు ద్వేషముగా కూడ భావించము. మనము భయపడవచ్చు లేక ఆశ్చర్యపడవచ్చు కాని మనము దోషముగా మరియు ద్వేషముగా భావించము. అది భయంకరమైన పాపము అయినప్పటికి దీనిని ఎవరో ఒకరు చేసినారు. కాబట్టి, ద్వేషము అనేది – "పాపము ఎంత నీచమైనదనే విషయానికి సంబంధించినది కాదు కాని *పాపము చేసిన వ్యక్తి ఎంత సన్నిహితుడో అనే దానిపై ఆధారపడును.*" ఇది సమీపంగా ఉన్న వారితో సంబంధించి ఉంటుంది.

సమీపంగా ఉండే వ్యక్తులు ఎవరు? జవాబు తేలికైనదే : తండ్రులు, తల్లులు, సహోదరులు, సహోదరీలు, భర్తలు, భార్యలు, పిల్లలు, స్నేహితులు, నీతో నివసించేవారు, పైఅధికారులు, తోటి పనివారు



మరియు వ్యాపారభాగస్థులు. కొంతమంది బంధువులు – తాతలు, మామలు మరియు ఇతరులైయుండవచ్చును. దేవుని పట్ల కూడ ద్వేషము కలిగిన ప్రజలు అనేకులున్నారు.

సన్నిహితములేనివారు చేసిన చెడుపట్ల మనము ద్వేషమును కలిగియుండము. ద్వేషము మనకు అతిసమీపముగ ఉన్న వ్యక్తిపై మరియు అతడు చేసిన కార్యంపై ఆధారపడి ఉంటుంది. అది గొప్ప విషయమై ఉండవలసిన అవసరము లేదు, *అది కేవలం సన్నిహితమైనదై ఉండవలెను.* అతడు చాలా చిన్న పని చేయకపోవచ్చు. దాని గూర్చి నీవు ద్వేషము కలిగియుంటావా? లేదు! కాని అలాగే **5,000** సార్లు చేసినట్లైతే?

ద్వేషము కలిగియుండుటకు హక్కు కలదని మీరు అనుకొనవచ్చును. కాని ద్వేషము కలిగియుండే హక్కును బైబిల్ ఎవరికి అనుమతించదు. *సమస్త ద్వేషమును విసర్జించాలని* వాక్యం సెలవిస్తుంది.

*మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమో అనియు, చేదైన వేరు ఏదైనను మొలిచి కలవరపరచుటవలన అనేకులు అపవిత్రులై పోవుదురేమో అనియు.....(హెబ్రీయులకు 12:15)*

ఇక్కడ ద్వేషము వేరుతో పోల్చి వివరించబడినది. వేరు అనేది భూమిలోపల ఉండుట వలన కనిపించదు. కాని వేర్లు పెరిగి మొక్కలు

అయినప్పుడే ఆ వేర్లను గుర్తించవచ్చును. వేర్లు ఇతర చర్యలను కలిగియుండును. నీవు వేర్లను చూడనంత మాత్రాన అవి లేవని ఎంతమాత్రమును చెప్పలేవు; మరియు నీవు వాటిని ఎన్నటికిని చూడలేవని కూడా చెప్పలేవు. వేరు నీళ్ళతో పోషించబడి ఇక వేరువలె ఉండక, చివరికి అవి మొలకెత్తును.

ఫలించిన ఫలము దానిని ఉత్పత్తి చేసిన వేరుతో నేరుగా సంబంధమును కలిగి ఉంటుంది. యాపిల్ చెట్టువేరు మనకు యాపిల్‌పండ్లను ఇస్తుంది. ఒకవేళ వేరు చేదైనదైతే ఫలము కూడ చేదుగా ఉంటుంది. ఈ వచనము ఇదే విషయమును తెలియజేస్తుంది– “ద్వేషముగల వేరు ఏదైన మొలచి, కలవరపరచుట వలన అనేకులు అపవిత్రులై పోకుండునట్లు జాగ్రత్తపడుడి.” ద్వేషము సంఘము ద్వారా వ్యాపించడం ఎప్పుడైనా నీవు చూశావా? పచ్చిక బయళ్ళలో మంట వ్యాపించునట్లుగా ద్వేషము ప్రజలలో కూడ వ్యాపించగలదు. ఇది పనిచేసే స్థలములలోను లేక గృహములలోను వ్యాపించగలదు. ఈ విధముగా ఎందుకు? ఎందుకనగా, ఇది ఎవరో ఒకరు పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. అతడు ద్వేషమును కలిగియున్నాడు కాబట్టి వేరు ఉపరిభాగమునకు వచ్చి ఫలమును ఫలించుటకు కారణమాయెను. అతడు పంచుకున్నాడు మరియు దాని కారణంగా అనేకులు ద్వేషముగల వారుగా మారినారు. హెబ్రీయులకు వ్రాసిన రచయిత ఈ విషయమై మనలను హెచ్చరిస్తున్నాడు. దేవుని కృప నుండి తప్పిపోకుండునట్లు



జాగ్రత్తపడుడని చెప్పాడు. నీవు ద్వేషానికి అనుమతి ఇచ్చినప్పుడు, అది ఫలించి అనేకులను అపవిత్రులనుగ చేయును. ఇది అనేకులను పాడుచేయును.

ఒకవేళ ఒక వ్యక్తి అనేక సంవత్సరాల నుండి తనలో ద్వేషమును కలిగియున్నట్లైతే ఏమి జరుగును? శారీరకంగా అతనికి ఏమి జరుగుతుంది? అతడు శారీరకంగా రోగగ్రస్తుడు కాగలడా? ఉదాహరణకు, కుంటుంబములో ఒక సభ్యుని పట్ల ద్వేషము ఉన్నదని అనుకుందాము. అతడు ఆ విషయమును పంచుకొనకుండా తన మనస్సులోనే పెట్టుకున్నాడు కనుక ఎవరినీ అపవిత్రపరచలేదు. ఆ ద్వేషాన్ని అలాగే మనస్సులో మరికొన్ని సంవత్సరములు కలిగియుంటే, చివరికి తననుతానే గాయపరుచుకుంటాడు. అతడు డాక్టరు వద్దకు వెళ్లగా, డాక్టరు అతనితో, “నీకు రోగము కలదని నీవు చెప్పిన విషయము సరియైనదే, కాని నీ సమస్యను నేను పరిష్కరించలేను కనుక సరైన డాక్టరు వద్దకు నిన్ను పంపుతాను.”

అయితే ఆ డాక్టరు అతనిని మానసిక వైద్యుని వద్దకు పంపుతాడు. ఆ వైద్యుడు సమ్మతించి, “నిజమే, నీకు రోగము కలదు. మరియు నీవు ఎందుకు రోగముతో బాధపడుతున్నావో నాకు తెలుసు. ఇరవై సంవత్సరములుగా నీ తండ్రి పట్ల ద్వేషము కలిగియున్నావు కాబట్టి నీవు రోగగ్రస్తుడవయ్యావు. ఇన్ని సంవత్సరములుగా దానిని

అణచివేసినావు కనుక అది నీ అంతరంగమును పాడుచేసినది. నీవు అంతరంగములో ఈ విషాన్ని పెట్టుకున్నావు మరియు ఈ విషము నిన్ను శారీరకముగా రోగగ్రస్తున్ని చేసినది. కాబట్టి నీవు ఇంటికి వెళ్ళి మీ తండ్రితో ఈ విషయాన్ని పంచుకోవాలని నేను కోరుతున్నాను. ఎందుకు ఈ విషయాన్ని నీలోనే ఉంచుకొని జబ్బునం కొనితెచ్చుకుంటావు? దానిని బయటకు తీసివేయుము, లేకపోతే ఇది ప్రతి ఒక్కరిని రోగగ్రస్తులనుగా చేయును."

లోకరీతిగా రెండు పరిష్కారాలు ఉన్నాయి – ద్వేషమును నీలోనే ఉంచుకొని, నిన్ను నీవే రోగగ్రస్తునిగా చేసుకోవటం, లేక దానిని ఇతరులతో పంచుకొని జబ్బును వ్యాపింపజేయడం. దీనికి పరిష్కారము ఏమిటి? దానిని వేరుతోసహా పెరికివేయటం దేవుని యొక్క పరిష్కారము. *కాని దీనికి దేవుని కృప అవసరమైయున్నది.* ఇది చేయుటకు మనిషి యేసు క్రీస్తును ఖచ్చితముగా తెలుసుకొనవలెను. ఆయనే కృపకు ఆధారమై యున్నాడు.

ద్వేషము పట్ల లోకానికి ఉన్న పరిష్కార మార్గాలు క్రైస్తవులు వాడకూడదు. క్రైస్తవులు లోకాన్ని వెంబడించినప్పుడు వారికి రెండు నిస్సారమైన అవకాశాలు ఉంటాయి. సమస్తమైన ద్వేషమును విసర్జించాలని బైబిల్ సెలవిస్తుంది. నీవు దానిని నీలోనే ఉంచుకొనవద్దు మరియు ఇతరులతో పంచుకొనవద్దు. యేసు క్రీస్తు ద్వారా దానిని పరలోకపు తండ్రికి అప్పగించండి.



*అయితే మీ హృదయములలో సహింపనలవికాని మత్సరమును వివాదమును ఉంచుకొనినవారైతే అతిశయపడవద్దు, సత్యమునకు విరోధముగా అబద్ధమాడవద్దు. ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చునదికాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునైయున్నది.* ***(యాకోబు 3:14,15)***

నేను నా యవ్వన ప్రాయంలో ఉన్నప్పుడు ఓడలో ఒక ఉద్యోగస్థునిగా పనిచేసాను. అప్పుడు చిన్నచూపు మరియు అసూయ అనేవి అనుభవయోగ్యునిగా చేస్తాయని నేను అనుకున్నాను. ఉద్యోగములో ఉన్నత పదవి పొందిన కొలది ఎక్కువ అనుభవయోగ్యునిగా అవుతానని మరియు ఈ విషయాలు తక్కువ అవునని నేను అనుకున్నాను. కాని, నేను వయస్సులో పెరుగుతున్న కొలది అసూయ కూడ అధికమైనది. *ద్వేషము అనేది పెరుగుతూనే ఉంది.* దీనికి ఒక పరిష్కారం ఉంటే తప్ప ప్రజలు అనుభవముతో పాటుగా దీనిని విడనాడలేరు. సంవత్సరములు గడుస్తున్న కొలది వారు ఇంకా ఎక్కువ ద్వేషము కలిగియుంటారు. ఇది హీనాతిహీనంగా మారుతుంది.

ఒకవేళ నీవు ద్వేషము మరియు అసూయకు చోటిస్తే అవి చెడు క్రియలకు దారితీయును. ఇవి పరలోకసంబంధమైనవి కావు. ఇవి నేరుగా సాతాను మరియు నరకమునకు సంబంధించినవి. ప్రతి చెడు కార్యము ఈ స్వభావము నుండి వచ్చిన పరిణామమే. స్పష్టముగా చెప్పాలంటే, మనకు ఒక నిజమైన సమస్య కలదు. ద్వేషమును మనము

ఏ విధముగా విసర్జించగలము? ద్వేషమును విసర్జించడానికి మునుపు, మనము ద్వేషమును కలిగియున్నామని గ్రహించవలెను. మనము ద్వేషాన్ని కలిగియున్నామని ఎలా చెప్పగలము?

ఇది ద్వేషము గూర్చి ఒకానొక సత్యము: *ద్వేషము ప్రత్యేక విషయాలను గుర్తించుకుంటుంది.* నీ జీవితములో నీవు వేలకొలది సంభాషణలు కలిగియున్నావు, వాటిలో చాలా వాటిని నీవు మరచిపోయినావు. కాని వాటిలో ఒకటి, ఐదు సంవత్సరముల క్రితం జరిగినదని అనుకొనుము. అయినను నీవు ప్రతి పదాన్ని, అతని స్వరమును మరియు అతని కంఠధ్వని యొక్క ప్రతి భాగములోని మార్పును జ్ఞాపకం ఉంచుకుంటావు. ఖచ్చితముగా ఏమి జరిగినదో నీవు బాగా ఎరుగుదువు – దీనిని బట్టి నీవు ద్వేషమును కలిగియున్నావని తెలుస్తుంది.

అద్భుతకరమైన సంభాషణలు కూడ బాగా గుర్తించుకోవడం సాధ్యమని ఎవరైనా ఆక్షేపించవచ్చును. ఇది సాధ్యమేనా? సాధ్యమే! కాని ఆ విధముగా కాదు. ఇలా ఎందుకు? ఎందుకనగా పదే-పదే ఆలోచించడం ద్వారా జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటుంది. సాధారణముగా, ప్రజలు అద్భుతమైన విషయాల గురించి అత్యధికముగా ఆలోచించరు కాని, వారు చెడు విషయాల గురించి మరీ మరీ ఆలోచిస్తారు. విడాకులు తీసుకోవాలనుకున్న వారితో నేను సంభాషించి వారికి సలహాలను ఇచ్చాను. వారిలో కొంతమందిని వారి



వైవాహిక జీవితములో సంతోషకరముగా ఉన్న సమయము నుండి నేను వారిని ఎరుగుదును. కాని విడాకుల సమయమున వారు ఒక్క సంతోష సమయమును కూడ గుర్తించుకొనలేకపోయారు. వారికి గుర్తున్నదంతయు చేదు అనుభవమే. వారు ద్వేషమును కలిగియున్నారు.

అంటే, వారికి సంతోష సమయములు లేవని కావు. తాము ఎంత మంచి వారమో మరియు ఎదుటి వ్యక్తి ఎంత తప్పిదము చేసినాడో అనే దాని మీదనే ఏకాగ్రత ఉన్నదని దీని అర్థం. ఒకవేళ ఎవరైనా, కొన్ని సంవత్సరాల క్రితం బాలుడిగా ఉన్నప్పుడు, యువ్వనస్తునిగా లేక యువ్వనస్తురాలిగా ఉన్నప్పుడు జరిగిన విషయాలను గుర్తించుకొనే చురుకైన జ్ఞాపకశక్తి ఉంటే మరియు ఆ జ్ఞాపకము ఒకరిని నిందించేదైతే, ఇది ద్వేషమునకు సూచన. ద్వేషమునకు పరిష్కారము దానిని విసర్జించటయే.

ఒకమారు టెక్సాస్ నగరములోని డల్లాస్‌లో ఉన్నప్పుడు ఒక అద్భుతమైన అనుభవము నాకు కలిగెను. ఒక శనివారం రాత్రి, నేను ఒక పాత స్నేహితుని గృహములో ప్రసంగిస్తున్నాను. నేను డల్లాస్ ప్రాంతములో ఎక్కువ దినములు ఉండబోవుచున్నాను గనుక, దానికి మునుపే ఆ దేశములోని ఇతర భాగాలలో వేరు వేరు సమయాలలో నాకు పరిచయమైన వారిని అక్కడికి ఆహ్వానించాను.

నాకు ఆతిథ్యము ఇచ్చిన వ్యక్తి ద్వేషము అనే అంశముపై మాట్లాడమని చెప్పగా, నేను మాట్లాడినాను. ఆ తర్వాత, ఒక దంపతులు వచ్చి నన్ను కలసినారు. వారు ఎనిమిది సంవత్సరముల నుండి నాకు పరిచయము. ఆ దంపతురాలు నా వద్దకు వచ్చి, “మాకు వివాహమై ఎనిమిది సంవత్సరములు అయినది. వివాహపు మొదటి సంవత్సరమున నేను, నా తల్లి పట్ల ఉన్న ద్వేషమంతయు నా భర్తపై అనుదినము చూపేదానిని. నా తల్లి పట్ల ఉన్న ద్వేషాన్ని నా భర్తపై చూపటం వలన మా వివాహపు మొదటి సంవత్సరము భయంకరముగా మారినది” అని ఆమె చెప్పెను.

ఏడు సంవత్సరముల క్రితం నేను ‘ద్వేషం’ అనే అంశంపై ప్రసంగించాననియు మరియు ఆమె తనకున్న ద్వేషాన్ని విసర్జించెనని నాతో చెప్పినది. తనలాగే తల్లి పట్ల నిజముగా ద్వేషము కలిగియున్న వేరొక స్త్రీని ఒక దినమున ఆమె కలిసెను. ఆమె ఇలా అనుకున్నది, “నేను ఆ స్త్రీకి సహాయం చేయగలను. నాకున్న సాధారణమైన అనుభవాలు పంచుకోగలను.” నేను ఇది పంచుకోవటానికి ఆమె వద్దకు వెళ్ళాను, కాని నేను ఏ విషయాలు కూడ గుర్తుకు తెచ్చుకోలేకపోయాను మరియు ఆ విషయాలలో నాకున్న విస్తారమైన జ్ఞాపకశక్తి అంతయు కోల్పోయాను. చివరికి నేను ఆమెకు చెప్పగలిగినదంతయు ఏమనగా, “గత విషయాలను నేను గుర్తుచేసుకునే దానిని, కాని ఇప్పుడు వాటిని



ఏ మాత్రము గుర్తు చేసుకోలేక పోతున్నాను.” ప్రభువు నిజముగా ఆమె ద్వేషము గూర్చి లక్ష్యపెట్టాడు.

వేరొక సమయమున, వివాహము అనే అంశంపై నాలుగు వారాలు నేను బోధిస్తున్నాను. వార్తా పత్రికలలో ప్రకటన ఇచ్చాను కాని, ఈ కూడికకు వచ్చేవారు ఎవరో నాకు తెలియదు. ఒక డాక్టరు ద్వారా ఒక స్త్రీ ఈ కూడికకు నడిపింపబడెను. నేను నిజాయితిగా చెప్పాలంటే, ఆమెను చూచిన వెంటనే అంత ద్వేషముగల స్త్రీని మునుపెన్నడు చూచినట్లు నాకు అనిపించలేదు. ఆమె నలుబది సంవత్సరాలుగా ద్వేషమును పెంచుకున్నది. ఆ రాత్రియే ఆమె దానిని విసర్జించినది మరియు మరుసటి దినమున నేను పనిచేసే పుస్తకశాల వద్ద నన్ను కలుసుకోవాలని నిర్ణయించుకొనెను. ఆమె పుస్తకశాలలోనికి రాగా ఆమె ఎవరో నేను గుర్తించలేకపోయినాను. *ఆమె ఎంతో భిన్నంగా కనిపించినది.* గత రాత్రే నేను ఆమెను కలిసాను, కాని ఆమె ఇప్పుడు అంతరంగములో ఎంతో పవిత్రముగా ఉన్నది.

సమస్య ఏమైయుంటుంది? మనము ద్వేషమును ఎందుకు విసర్జించుటలేదు? నేను ఒక అబద్ధము చెప్పినట్లయితే, నేను దానిని ఒప్పుకొనగలను మరియు క్షమింపబడతాను. నేను దానిని విసర్జించాలంటే, ఆ ద్వేషము నా హృదయములో ఉన్నదని గుర్తించాలి. దీనికి బదులుగా, మనలను గాయపరచిన వారిపై కేంద్రీకరించడానికి

శోధింపబడతాము. చూడండి! అతను ఏమిచేసాడు – ఇది ద్వేషము యొక్క స్వభావము. ద్వేషమును విసర్జించులాగున, నేను దీనిని ఒప్పుకొని మరియు విడిచిపెట్టక మునుపు, ఇది నా సమస్య అని గుర్తించడం అవసరమైయున్నది.

కాని, " నేను ద్వేషిని కాను. కేవలం తొందరగా గాయపడతాను," అని నీవు చెప్తావు. కాని గాయపరచబడినప్పుడు ఉండే లక్షణాలు కోపంగా ఉన్నప్పుడు ఉండే లక్షణాలకు అతి సన్నిహితముగా ఉంటాయి. తక్షణమే వచ్చే కోపం ఏమిటో నీకు తెలుసా? మీరు అనవచ్చు, "ఇది ద్వేషం కాదు – ఇవి కేవలం గాయపడిన భావాలు." కాని గాయమును కలిగియుండడానికి మరియు కోపం కలిగియుండడానికి దగ్గర సంబంధము ఉన్నది. ఎవరో ఒకరు గాయపరచబడతారు మరియు అతనికి కోపము వస్తుంది. కోపానికి మరియు ద్వేషానికి మధ్య మరియొక దగ్గర సంబంధము ఉన్నది. కోపము లోతైన ద్వేషముగా మార్చబడుతుంది.

విడచిపెట్టనటువంటి కోపమే ద్వేషమనబడును. ఈ కోపము చెడిపోయి కుళ్ళి పోయినది. ఇది హృదయములో పోషింపబడుతుంది కనుక నీచముగా మారుతుంది. ఎలాగైతే లేఖనములలో అసహ్యమునకు మరియు హత్యకు సంబంధమున్నదో అదేవిధముగా ద్వేషమునకు మరియు అసహ్యమునకు సంబంధము ఉన్నది. ఈ సంబంధాలు



గొలుసువలె కొనసాగుతుంటాయి. నేను చెప్పునదేమనగా గాయం అనేది హత్యకు దారితీయగలదు. ఈ బోధ చాలా కఠినముగా ఉన్నదని ఎవరైనా అభ్యంతరపడవచ్చును. కాని దీని యొక్క బలము బైబిల్ నుండి లభించును.

ఈ *ద్వేషము ఎంత పాపమైనదో మీకు స్పష్టము* చేయాలని మేము కోరుకుంటున్నాము. మొట్టమొదటిగా ద్వేషముగల వ్యక్తి తాను ద్వేషిననియు మరియు రెండవదిగా, అది నీచమైన పాపమనియు గుర్తించవలెను. మరలా చెప్పాలంటే, ప్రజలు పాపం గురించి లక్ష్యం చేయకపోవడానికి గల కారణం – అది ఎదుటి వ్యక్తి యొక్క పాపమని వారు అనుకుంటారు. అపవాది ఇలా చెప్తాడు, "సరే, అతను అబద్దము చెప్పడం మానివేస్తే, లేక ఇదికాని అదికాని చేయడం మానివేస్తే మరియు అతను క్షమాపణ అడిగితే అప్పుడు నీకు మంచిగా అనిపిస్తుంది."

కాని ఒకవేళ అతను మానివేయకపోతే? ఒకవేళ అతను ఎన్నటికిని మానివేయకపోతే? ఎదుటి వ్యక్తి పాపములో కొనసాగుతున్నాడు కనుక నీ జీవిత కాలమంతా నీవు ద్వేషములో ఉండిపోతావా? ఇది ఏమాత్రము వివేకవంతముగా లేదు. మీరు ఈ విధముగా అనవచ్చును, "అతను క్షమించుమని అడిగినప్పుడు నేను అతనిని క్షమిస్తాను. కాని అంతవరకు మాత్రము కాదు. అంతవరకు ద్వేషము కలిగి ఉండడానికి నాకు హక్కు ఉన్నది. అతను క్షమించమని అడిగినప్పుడు నేను అతనిని క్షమిస్తాను.

అప్పుడు అంతా బాగుంటుంది.'' నీవు ద్వేషమనే ఈ అడ్డు గోడను ఉంచుకొని మరియు ఒక దినము ఆయన నీ వద్దకు వచ్చి, ''నన్ను క్షమించు'' అని అడిగితే, అప్పుడు నీవు అతనిని క్షమించగలవా? లేదు! ఎందుకనగా, ద్వేషము క్షమించదు. అతడు క్షమించమని నిన్ను అడిగినప్పుడు, నీవు అతనిని క్షమించులాగున అతను అడుగక మునుపే నీవు క్షమించడానికి సిద్ధముగా ఉండాలి. అతను క్షమాపణ అడుగక మునుపే నీవు క్షమించుటకు సిద్ధపడినట్లైతే అప్పుడు అతను క్షమాపణ అడుగుతాడా లేదా అనే విషయముపై నీ యొక్క క్షమాపణ ఆధారపడదు. వేరొక మాటలో చెప్పాలంటే, నీవు ఒక వైపు నుండి ద్వేషమును విసర్జిస్తావు. ఎదుటి వ్యక్తి ఏమి చేస్తాడో అనే విషయంపై ఇది ఆధారపడదు.

మొదట చెప్పబడినరీతిగా, ద్వేషము అనేది ఇతరులు చేసిన పాపముపై (వాస్తవమైనదైన లేక ఊహించబడినదైన) ఎల్లప్పుడూ ఆధారపడియుంటుంది. ఇది కేవలం ఇలా అనిపిస్తుంది. నిజానికి ద్వేషము వ్యక్తిగతమైన పాపము. ద్వేషము కలిగిన వ్యక్తి గాయపరచిన వానిపట్ల సొంతముగా ద్వేషము కలిగియుండడానికి నిర్ణయించుకుంటాడు.

కాని మీరు అనవచ్చు, ''లేదు, నాకు విరుద్ధముగా అతను పాపం చేసాడు; మరియు అతను క్షమాపణ అడిగినప్పుడు అంతా మంచిగా అవుతుంది.'' కాని, ఇది నిజం కాదు.



క్షమాపణ అడిగినప్పటికి ఎదుటి వ్యక్తి ద్వేషములోనే ఉన్న సందర్భాలను నేను ఎరిగియున్నాను. ఊహించండి! గాయపరచినవాడు చనిపోయాడు, కావున క్షమాపణ అడుగలేడు. చనిపోయి చాలా యేండ్లు గడిచిన తల్లిదండ్రుల పట్ల ఇంకను విపరీతమైన ద్వేషమును కలిగియున్న ప్రజలను నేను ఎరుగుదును. కాని, వారిలో ఆ ద్వేషం ఏమాత్రమును చనిపోలేదు. ద్వేషం అనేది వ్యక్తిగతమైన పాపం మరియు ఇది ఇతరులకు సంబంధించినది కాదు.

ఒకసారి వాల్లా వాల్లా అనే రాష్ట్రంలోని చెఱసాలలో ఖైదీలతో ఒక దినం గడపడానికి నేను వెళ్ళాను. అది క్రిస్మస్ సమయం. నేను అక్కడ సుమారు ఆరుగంటలు గడిపాను. మధ్యాహ్న సమయమున నేను అత్యధికమైన భద్రతతో ఉండి సువార్త గురించి మాట్లాడుతూ బోధిస్తున్నాను. కఠినమైన నేరస్తులకు సువార్త ఎలా చెప్పాలి అని ఒక వ్యక్తి అడిగాడు. అతను నిజముగా సువార్తపట్ల చాలా ఆసక్తి కలిగియున్నాడని అనుకొని అతనితో దీని గురించి మాట్లాడాను. ఆ తర్వాత తక్కువ భద్రత ఉన్న వేరే ప్రాంతములో కూడ సమయము గడిపాను. సాయంకాలమున నేను మొదటి స్థలమునకు వెళ్ళి ద్వేషము అనే అంశము మీద మాట్లాడాలని అనుకున్నాను. అక్కడ బహుశా కొద్ది మంది ద్వేషముగల ప్రజలు ఉండవచ్చునని అంచనా వేసినాను.

సువార్త గురించి మధ్యాహ్న సమయమున అడిగిన అదే వ్యక్తి మరొక ప్రశ్న నన్ను అడిగాడు. "మీ మూడు సంవత్సరముల వయస్సుగల కొడుకును కనికరము లేకుండా కొట్టినవాని యెడల ఉన్న ద్వేషమును నీవు ఏవిధముగా విసర్జింపగలవు?" ఎలా విసర్జించవలెనో అతనికి బోధించిన తర్వాత నేను ఈ విధముగా చెప్పాను, "నీకున్న ద్వేషమును నీవు విసర్జించినప్పుడు అతను వేరే పిల్లలను కొట్టకుండునట్లు నీవు ఆ వ్యక్తికి సహాయపడగలవు."

అతను అన్నాడు, "లేదు, ఆ వ్యక్తి సహాయము పొందలేడు."
నేను అన్నాను, "ఖచ్చితముగా ఆయన సహాయము పొందగలడు."
"లేదు, లేదు."
"ఎందుకు కుదరదు?"
"ఆయన మనతో ఇక లేడు."

ఈ వ్యక్తి అతనిని హత్య చేసినాడు. తన మూడు సంవత్సరముల కొడుకుకు చేసినదానికి ప్రతీకారముగా ఇతడు అతనిని హత్య చేసినాడు. అందుచేతనే ఈ వ్యక్తి చెఱసాలలో ఉన్నాడు. కాని ఇతను ఆ వ్యక్తిని చంపినప్పటికీ *ఇంకను ఇతడు ద్వేషమును కలిగియున్నాడు.* వేరొక మాటల్లో చెప్పాలంటే, కోపాన్ని బయలుపరచడం ద్వారా కాని, లేక ఆ వ్యక్తిని చంపడం ద్వారా కాని ఇతడు ద్వేషము నుండి విడుదలపొందలేదు.



ఎవరో క్షమాపణ అడిగితే అది మనలను ద్వేషము నుండి విడిపించదు. ద్వేషమును విసర్జించడానికి ఒకే ఒక మార్గము కలదు. మరణం నుండి తిరిగి లేచిన యేసు క్రీస్తు వలన మనము దీనిని దేవుని యెదుట ఒప్పుకొని విసర్జించగలము. *ఇదియే దీనికి పరిష్కారము.*

మీరు ఎవరిపట్లైతే ద్వేషము కలిగియున్నారో అతడు ఎన్నో సంవత్సరాల క్రితమే మరణించాడని మీరు అనవచ్చును. చెఱసాలలో ఉన్న ఆ వ్యక్తిలాగా నీవు అతనిని చంపక పోవచ్చు. అయినప్పటికి మనకు, ఆ చెఱసాలలో ఉన్న వ్యక్తికీ ఏ తేడా లేదు. కేవలం ఆ వ్యక్తి మరణించాడు మరియు నీవు ఇంకా ద్వేషము కలిగియున్నావు. మరణించిన వ్యక్తి ఒక వేళ విశ్వాసి అయితే, అతడు క్షమించబడి పవిత్రముగా ప్రభువుతో ఉంటాడు. ఎవరి పేరైతే జీవగ్రంథములో వ్రాయబడి, పరలోకములో సంతోషముగా ఉన్నారో అతని పట్ల నీవు ఇంకా ద్వేషమును కలిగియున్నావు.

ఒక వేళ చనిపోయిన వ్యక్తి అవిశ్వాసి అయితే, క్రింద ఇవ్వబడిన లేఖనముల ప్రకారము అతడు దేవుని యొక్క తీర్పులోనికి వస్తాడు.

***2 థెస్సలొనీకయులకు 1:6-8:***

*ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన*

*చేయునప్పుడు మివమ్మినను శ్రమపరచు వారికి శ్రమయు శ్రమపొందుచున్న మీకు మాతోకూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే.*

*రోమీయులకు* ***12:19:***
*ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి- పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది.*

దేవుడు న్యాయవంతుడు మరియు ఆయన ప్రతిఫలమిచ్చును.

ఒకవేళ ఈ ప్రజలు జీవించినా లేక మరణించినా, వారు మీ ద్వేషమును గూర్చి ఏమి చేయలేరు మరియు నీవు వారితో చనిపోయినప్పటికీ ఏమి చేయలేవు. కాని ద్వేషము కలిగియున్న నీవు బ్రతికినంతకాలము నిన్ను నీవు మరియు నీ చుట్టు ఉన్న వారిని బాధపెడుతూ ఉంటావు. ద్వేషము ఏ విధముగా కలిగినదని నీవు తలంచినప్పటికీ, అది నీ యొక్క పాపము. నీవు మారుమనస్సు పొంది, ద్వేషము దేవునికి వ్యతిరేకముగా ఉన్న నీచమైన పాపమని ఒప్పుకొనినప్పుడు, నీకు చెందవలసిన సంతోషమును మరియు క్షమాపణను అనుభవించులాగున దేవుడు అనుమతిస్తాడు.

ద్వేషమును మనము ఉంచుకొనకూడదు మరియు దీనిని ఇతరులతో పంచుకొనకూడదు. మనము చేయవలసిన ఒకే ఒక కార్యము



ఏమిటనగా – "అది గొప్ప నీచమైన పాపమని ఒప్పుకోవాలి." అవసరమైనంతగా మనము ఒప్పుకొనుటలో పట్టు విడువక ఉండాలి.

నేను ఒకసారి అమెరికా దేశంలో, కాలిఫోర్నియా ప్రాంతంలోని ఒక నావెల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో ప్రసంగిస్తున్నాను. అక్కడ బైబిల్ బోధకునిగా ప్రఖ్యాతిగాంచిన ఒక వ్యక్తి యుండెను. ఆయన నౌకాదళంలో లైన్ ఆఫీసర్‌గా ఉన్నప్పుడు జలాంతర్గామి నౌకాదిపతిని మించిపోయాడు. కాని ఆ జలాంతర్గామి యొక్క నౌకాదిపతి స్థానం ఆయనకు దక్కలేదు. అందుచేత ఆయన ద్వేషమును కలిగియుండెను. నేను పాపపు ఒప్పుదల మరియు ద్వేషము అనే అంశము మీద ప్రసంగించాను. అప్పుడు ఆయన ఒప్పింపబడి తన ద్వేషమును విడచిపెట్టాడు. మరుసటి ఉదయమున, ఆయన భార్య నా యొద్దకు వచ్చి, "నేను నూతనమైన భర్తను పొందుకున్నాను" అని చెప్పినది. అతడు నౌకాదళం పట్ల ద్వేషం కలిగియున్నాడు కాబట్టి, ఇది నౌకాదళం యొక్క పాపము కాదు కాని అతని పాపం.

ఎమీ కార్మైకల్ అనే రచయిత్రి, '*కాని*' అనే తన చిన్ని పుస్తకములో ఒక సందేశము వ్రాసినది. "పాత్రలో నిండుగా ఉన్న తీయటి నీటిని ఎంత కదిలించినా ఒక్క నీటి బిందువు కూడా చేదుగా చిలకరింపబడదు." ఆ పాత్ర పూర్తిగా తీయటి నీటితో నింపబడి కదిలించినట్లైతే దానిలో నుండి ఏమి బయటికి వచ్చును? తీయటి

నీరు. ఇంకా గట్టిగా కదిలించినట్లైతే ఏమి జరుగును? మరి ఎక్కువ తీయుటి నీరు పడును. ఎవరైనా తీయటి నీటితో నింపబడి కదిలింపబడినట్లైతే అతని నుండి ఏమి వచ్చును? తీయటి నీరు. కదిలించుటవలన తీయటి నీరు చేదు నీటిగా మారదు. అది వేరే దాని వలన జరుగుతుంది.

కదిలించుటవలన పాత్రలో ఏదైతే ఉన్నదో అదే బయటకు వచ్చును. ఒకవేళ నీవు తీయుటి నీటితో మరియు వెలుగుతో నింపబడి కదిలింపబడినట్లైతే, అవియే బయటకు వచ్చును. ఒకవేళ నీవు తేనెతో నింపబడినట్లైతే, తేనెయే బయటకు వచ్చును. ఒకవేళ చిరక (చేదు) బయటకు వచ్చినయెడల అది ఏమి రుజువుపరచును? పాత్రలో ఉన్న దానిని మాత్రమే అది కనపరచును. వేరే మాటలలో చెప్పాలంటే, అధికమైన ద్వేషము ఎదుటి వ్యక్తి చేసిన దానిపై ఏమాత్రమును ఆధారపడదు. అది మనము ఏమైయున్నామో మరియు ఏమి చేస్తామనే దాని యొక్క ఫలితమైయున్నది.

చాలా సంవత్సరముల క్రితం, నేను మా పడకగదిలోని నా బల్ల వద్ద పనిచేస్తున్నప్పుడు, నా భార్య బెస్సీ పడకపై చదువుతూ ఉన్నది. నేను చేసే పని సరియైన విధముగా సాగటంలేదు. బెస్సీ నాతో ఏదో అన్నప్పుడు, నేను క్రైస్తవునివలె ప్రతిస్పందించలేదు. ఆమె నావైపు ఆశ్చర్యముగా చూచి పడకగది నుండి లేచి వెళ్ళిపోయింది. నేను అక్కడ కూర్చొని ఈ విధముగా ఆలోచించాను : "ఆమె అలా చెప్పవలసినది



కాదు. చూడు! ఆమె చెప్పింది. చూడు! చూడు! చూడు!" నేను ఈ విధముగా పది నిమిషాలకు పైగా ఆలోచించాను. నేను బెస్సీ పట్ల ద్వేషమును కలిగియున్నాను. ఆమె కేవలం పాత్రలో ఉన్నదానిని కదిలించినది. పాత్రలో ఉన్నది బయటకు వచ్చినది.

నేను తీయదనము మరియు వెలుగుతో నింపబడినట్లైతే, ఏ విధమైన వ్యత్యాసం ఉండదు. ఆమె చేసిన దానిని గూర్చి కూర్చొని ఆలోచించాను. ద్వేషము గురించిన సత్యమును నేను ముందుగానే నేర్చుకున్నాను కాబట్టి బాగా గుర్తించగలిగాను. ఎదుటి వ్యక్తిని నిందించటంలో ఆనందము ఉన్నది కాబట్టి, ఇంకను నేను ఆమె 'పాపము' గురించి ఆలోచిస్తూవున్నాను. ఇలాగే కొంత మంది సంవత్సరముల తరబడి చేస్తారు.

కొద్దిసేపు అక్కడ కూర్చొని, ఆ తర్వాత లేచి వెళ్ళి, నా పడక ప్రక్కన మోకరిల్లి ఈ విధంగా ప్రార్థించాను : "ప్రభువా, నేనే తప్పుచేసాను. ఇది నా ద్వేషము మరియు నా పాపమే. నేను దీనిని ఒప్పుకొనుచున్నాను, విడచిపెట్టుచున్నాను మరియు దయచేసి నన్ను క్షమించుము."

నేను మోకాళ్ళ నుండి లేచి, "కాని చూడు! ఆమె ఏమి చెప్పింది" అని నేను అనుకున్నాను. నేను మరల మోకరించి, " దేవా, నేను చేసిన దానికి నన్ను క్షమించుము. ఇది నా పాపమని, నేనే చేసానని బాధ్యతవహిస్తున్నాను" అని చెప్పాను.

నేను మోకాళ్ళ నుండి లేచి, “దేవా, చేసిన తప్పులో ఎవరున్నారో నీకు మరియు నాకు తెలుసు” అని చెప్పాను. నేను తిరిగి మోకరించాను. “చూడు! ఆమె ఏమి చెప్పింది” అని చెప్పనంతవరకు, నలబైఐదు నిమిషాలు అలాగే మోకాళ్ళ మీదనే ఉన్నాను.

ఇప్పుడు ఆమె ఏమి చెప్పినదో మరియు నేను ఆ బల్ల వద్ద ఏమి చేసానో నాకు జ్ఞాపకము లేదు. నాకు వివరాలేమి జ్ఞాపకము లేవు. ఆమె లేచిన సంఘటన మాత్రమే నాకు జ్ఞాపకము ఉన్నది. కాని ఒకవేళ నాలో ఉండిన ద్వేషమును పరిష్కరించకపోయిన యెడల, *ఈ రోజు వరకు ఆమె చెప్పినదంతయు ఖచ్చితముగా జ్ఞాపకము ఉంచుకునేవాన్ని* అని నాకు తెలుసు. అది ద్వేషము యొక్క స్వభావము.

దీనిని విసర్జించాలంటే, ఇది నీచమైనదనియు మరియు ఇది నా పాపమనియు, కేవలం నా పాపమనియు నేను తెలుసుకొనవలెను. ఎదుటి వ్యక్తి క్షమాపణ అడుగుట ద్వారా నేను ద్వేషమును విసర్జించలేను. ఎదుటి వ్యక్తి విడచిపెట్టినను లేక చనిపోయినను నేను ద్వేషమును విసర్జించలేను. ద్వేషము పరిశుద్ధుడైన దేవునికి వ్యతిరేఖమైన పాపమని ఒప్పుకొని, క్షమాపణ పొందుకొనుట ద్వారా తప్ప, మరే విధముగానైనను ద్వేషమును విసర్జించలేను.



అయితే ఎదుటి వ్యక్తి పాపము నుండి నా దృష్టిని మళ్ళించడం కష్టమైనది. కాని ఇది అతని సమస్యని అనుకోవడమే నిజానికి అతని సమస్యకాదని చూపిస్తుంది. ఒకవేళ ఇది అతని సమస్య అయిన యెడల, నేను ద్వేషముతో గాక తీయదనముతో మరియు వెలుగుతో నింపబడి ఎదుటి వ్యక్తి గురించి లక్ష్యపెడతాను.

నేను అనవచ్చు, “అయ్యో పాపం! అతను ఏమి చేసాడో చూడండి. నేను అటువంటిది ఏదైనా చేసిఉంటే, భీతికరముగా భావిస్తాను. నిజానికి అతను కూడ భీతికరముగా భావించాలి. అతనికి సహాయపడగలనేమో చూస్తాను.” కాని ఇటువంటి ప్రతిస్పందన నాకు లేనట్లైతే, నాలో ద్వేషము కలదని, ఆ పాపము అతనిది కాదు మరియు నాదని తెలుస్తుంది.

ఈ దేశములో ఉజ్జీవమునకు ప్రాముఖ్యమైన ఆటంకము ఈ పాపమని నేను నమ్ముచున్నాను. క్రైస్తవులు తమ పాపములను ఒప్పుకొనడం ప్రారంభించినప్పుడు వారు ఇతరుల పాపములను క్షమించగలుగుతారు.

# ఇతరులను క్షమించుట

## జిమ్ విల్సన్

*మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను (మత్తయి 18:35).*

ఈ వచనంలో, ప్రభువైన యేసుక్రీస్తు తనను వెంబడించువారికి క్షమాపణ గురించి బోధిస్తున్నాడు. ఇతరులు మన వద్దకు వచ్చి క్షమాపణ అడిగిన అనుభవాలు మనలో అనేకులకు కలవు. వేరే సందర్భాలలో మనము కూడా వెళ్ళి క్షమాపణ అడిగియున్నాము.

"నన్ను క్షమించు" అనే ఇటువంటి మనవులకు అనేకమైన సాధారణ ప్రతిస్పంధనలు కలవు. వాటిలో "క్షమించడానికి ఏమి లేదు" అనే మాటలను మనము తరచుగా వింటాము. ఇది వినడానికి చాలా కృపాసహితవముగా ఉంటుంది కాని ఇది నిజవము కాదు. ఇది క్షమించకుండా ఉండుటకు ఒక సాకు. నీవు క్షమాపణ అడిగిన వ్యక్తికి నీకు క్షమాపణ అవసరమని తెలుసు. అయినను, "క్షమించడానికి ఏమి లేదు" అని వారు మన మనవిని తొందరగా తిరస్కరిస్తారు. ఏ సమస్య లేదని వారు ఆలోచించినప్పటికి, వారు ఇలా ఆలోచించడవము సాధారణముగా నిజము కాదు.

కొన్ని సమయాలలో వారు, “పరవాలేదు, నీవు క్షమించబడ్డావు” అని అంటారు. ఎందుకంటే, వారు చెప్పాలి కనుక చెబుతారు కాని యదార్థముగా వారి హృదయములో నుండి చెప్పుటలేదు. వాస్తవముగా, మనము హృదయము నుండి క్షమింపవలెనని లేఖనము సెలవిచ్చుచున్నది. వేరే మాటలలో చెప్పాలంటే, ఎవరు నిజముగా క్షమిస్తున్నారో మరియు ఎవరు నిజముగా క్షమించటంలేదో దేవునికి తెలుసు. మనము హృదయము నుండి మన సహోదరులను క్షమిస్తే తప్ప దేవుడు మన ప్రతి ఒక్కరి పట్ల నిశ్చితమైన విధానములో ప్రవర్తిస్తాడని చెప్పబడినది. మనము సరియైన పదాలను చెప్పాలని దేవుడు ఆదేశించుటలేదు. నీ ఎదుటి వ్యక్తిని నీవు ఒప్పించినప్పటికి, హృదయమును పరిశోధించువానిని నీవు ఒప్పించలేవు. నీవు నీ హృదయము నుండి నీ సహోదరుని ఎప్పుడు క్షమించితివో దేవుడు ఎరుగును.

ఈ విధముగా పాపము చేసినప్పుడు దేవుని నుండి తప్పించుకొనలేము. మన హృదయాలు దేవుని ఎదుట తేటగా ఉన్నవి. ఒకవేళ మనము క్షమించుటకు తిరస్కరిస్తున్నట్లైతే, ఆయనకు తెలియును. ఆయన మన పాపములను ఎరుగును మరియు క్షమాపణ గురించి తన వాక్యము ఏమి కోరుతున్నదో ఆయనకు ఖచ్చితముగా తెలియును.

అయితే, మన పరలోకపు తండ్రి మన పట్ల ఏ విధముగా ప్రవర్తిస్తాడని బైబిల్ బోధించుచున్నది?



*ఆ సమయమున పేతురు ఆయనయొద్దకు వచ్చి - ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతని క్షమింపవలెను? ఏడు మారులమట్టుకా? అని అడిగెను.* ***(మత్తయి 18:21)***

అతడు న్యాయమైన ప్రశ్నను అడిగానని అనుకున్నాడు.

*అందుకు యేసు అతనితో ఇట్లనెను - ఏడుమారులుమట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని నీతో చెప్పుచున్నాను.* ***(మత్తయి 18:22)***

యేసు ఇది చెప్పినప్పుడు, డెబ్బై ఏడు మార్లు మాత్రమే పరిమితమైనదని నీవు అనుకుంటున్నావా? మనము లెక్క పెట్టుట ప్రారంభించాలా? తప్పులను వ్రాసి పెట్టుకొనవలసిన అనుమతి మనకు కలదా?

ఎవరైనా తాను ఎన్ని సార్లు క్షమిస్తున్నాడో అని లెక్క పెట్టినట్లైతే, అది నిజమైన క్షమాపణ కాదు. నీ సహోదరుడు నీకు వ్యతిరేకముగా పాపం చేసిన ప్రతిసారి నీవు హృదయము నుండి క్షమించినట్లైతే, ప్రతి సంఘటన మొదటి సారిగా అనిపిస్తుంది. నిన్ను కుడిచెంపమీద కొట్టువాని వైపునకు ఎడమచెంపకూడ త్రిప్పుము అనే విషయాల గురించిన యేసు బోధను ప్రజలు తప్పుగా అన్వయించుకుంటారు. వీరు, “నిజమే! అతనివైపు ఎడమచెంప త్రిప్పుతాను, కాని అతడు మూడవసారి కొట్టినట్లైతే, నేను అతనిని వదలను.”

కాని వేరే చెంపను త్రిప్పుట గురించి యేసు బోధించినప్పుడు, హృదయము నుండి క్షమింపవలెనని ఆయన మనకు బోధించుచున్నాడు. వేరే వ్యక్తి నీకు వ్యతిరేకముగా పాపము చేసినదానిని గురించి మరియు ఆ వ్యక్తి ఏడు మార్లు, డెబ్బది ఏడు మార్లు లేక నాలుగువందల తొంబై మార్లు తప్పిదము చేసియుండవచ్చునని యేసు ఉదాహరణముగా చెప్పినాడు. కాని నీవు లెక్కపెడుతున్నట్లైతే, నిజానికి నీవు క్షమియించుట లేదు.

*కావున పరలోకరాజ్యము, తన దాసులయొద్ద లెక్క చూచుకొనగోరిన యొక రాజును పోలియున్నది. అతడు లెక్క చూచుకొన మొదలుపెట్టినప్పుడు, అతనికి పదివేల తలాంతులు అచ్చియున్న యొకడు అతనియొద్దకు తేబడెను. అప్పు తీర్చుటకు వానియొద్ద ఏమియు లేనందున, వాని యజమానుడు వానిని, వాని భార్యను, పిల్లలను వానికి కలిగినది యావత్తును అమ్మి, అప్పు తీర్చవలెనని ఆజ్ఞాపించెను. కాబట్టి ఆ దాసుడు అతని యెదుట సాగిలపడి మ్రొక్కి–నాయెడల ఓర్చుకొనుము, నీకు అంతయు చెల్లింతునని చెప్పగా దాసుని యజమానుడు కనికరపడి, వానిని విడిచిపెట్టి, వాని అప్పు క్షమించెను. అయితే ఆ దాసుడు బయటకు వెళ్లి తనకు నూరు దేనారములు అచ్చియున్న తన తోడిదాసులలో ఒకనినిచూచి, వాని గొంతుపట్టుకొని–నీవు అచ్చియున్నది చెల్లింపుమనెను అందుకు వాని తోడిదాసుడు సాగిలపడి – నాయెడల ఓర్చుకొనుము, నీకు చెల్లించెదనని వానిని వేడుకొనెను గాని వాడు ఒప్పుకొనక అచ్చియున్నది చెల్లించువరకు వానిని చెరసాలలో వేయించెను. కాగా వాని తోడి దాసులు జరిగినది చూచి, మిక్కిలి దుఃఖపడి, వచ్చి, జరిగినదంతయు తమ యజమానునికి వివరముగా తెలిపిరి. అప్పుడు వాని యజమానుడు వానిని పిలిపించి–చెడ్డ దాసుడా, నీవు నన్ను వేడుకొంటివి గనుక నీ అప్పంతయు క్షమించితిని; నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడిదాసుని కరుణింపవలసి యుండెను గదా అని వానితో చెప్పెను. అందుచేత వాని యజమానుడు కోపపడి, తనకు అచ్చియున్నదంతయు చెల్లించు వరకు బాధపరచువారికి వాని నప్పగించెను. మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను (మత్తయి* ***18:23-35*).**



మనము మరణము నుండి జీవమునకు దాటినప్పుడు, క్షమించబడ్డాము మరియు అపారమైన వెల చెల్లింపబడెను. మనము క్రైస్తవులగా మారినప్పుడు, షరతులేని క్షమాపణను ఆ సమయమున పొందుకున్నాము. ఇది ఒక వరము మరియు ఏ విధమైన షరతు లేకుండా పొందుకున్నాము. అయితే షరతుతో కూడిన క్షమాపణకు మరియు షరతు లేని క్షమాపణకు చాలా వ్యత్యాసము కలదు. మనము తిరిగి జన్మించినప్పుడు షరతులేని క్షమాపణను పొందుకున్నాము. పై ఉపమానములో క్షమింపబడిన పెద్ద అప్పు వలె ఇది గొప్ప క్షమాపణ.

కొలస్సీ. **3:13**లో చెప్పబడినది ఏమనగా,

*ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనినయెడల ఒకని ఒకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి.*

అయితే ప్రభువు మనలను ఏ విధముగా క్షమించాడు? షరతు లేకుండా! కాబట్టి మనము క్షమింపబడిన రీతిగా ఇతరులను క్షమించవలెనని చెప్పబడినది. షరతు లేకుండా మనము క్షమింపవలెను. కాని మన ఋణస్తుల విషయానికి వస్తే, మనము షరతుతో కూడిన క్షమాపణ కలిగి ఉంటాము. ఉపమానములో దుష్ట సేవకుని వలె ప్రవర్తించువాని పట్ల పరలోకపు తండ్రి ఎలా ప్రవర్తిస్తాడో జ్ఞాపకము చేసుకొనండి.

*మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము. (మత్తయి 6:12)*

ఈ రీతిగా ప్రార్థించాలని ప్రభువు మనకు ఉపదేశించాడు. కాని మనము రూఢిగా, "దేవా, నేను ఈ రీతిగా క్షమింపబడాలని ఇష్టపడటంలేదు. నేను క్షమించునట్లుగా క్షమాపణ పొందుకున్నట్లైతే నేను గొప్ప ప్రమాదములో ఉంటాను."

ఉపదేశింపబడినట్లుగా ప్రార్థించే క్రైస్తవుడు షరతులేని క్షమాపణ కొరకు ప్రార్థిస్తున్నాడు. పద్నాలుగవ వచనములో, యేసు ఇట్లనెను, "మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు



తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు." ఇది నిజమేనా? ఇవి ప్రభువైన యేసు చెప్పిన మాటలు.

ఎవరైనా అభ్యంతరపడి, "ఇది ఎలా కుదురుతుంది? మనము షరతులేని క్షమాపణను పొందుకొనియున్నాము. కాని యేసు చెప్పినదేమనగా – మనుష్యుల అపరాధములను నేను క్షమించినయెడల, నా పరలోకపు తండ్రియు నా అపరాధములను క్షమించును. నేను మనుష్యుల అపరాధములను క్షమింపకపోయినయెడల నా తండ్రియు నా అపరాధములను క్షమింపడు. ఇది షరతుతో కూడిన క్షమాపణగా నాకు అనిపించుచున్నది."

ఇది షరతుతో కూడినది ఎందుకనగా, మనము మరణము నుండి జీవమునకు దాటినప్పుడు అపారమైన వెల నుండి మనము క్షమించబడ్డాము అని ఆయన అన్నాడు. ఆ తర్వాత మనము క్షమింపబడిన రీతిగా క్షమించాలని మనకు స్పష్టమైన ఉపదేశము ఇవ్వబడినది. మనము షరతు లేకుండా క్షమింపబడితిమి మరియు షరతు లేకుండా క్షమించాలని మనకు చెప్పబడినది.

ఎవరైనా ఒకవేళ షరతు లేకుండా క్షమిస్తున్నట్లైతే ఈ విధముగా ప్రార్థించుటకు అతనికి ఏ సమస్య ఉండదు. "ప్రభువా, నేను

క్షమిస్తునట్లుగా నన్ను క్షమించుము.'' నిజమే, ఈ క్షమాపణ షరతులేనిదే. చెప్పింది చేసే క్రైస్తవునికి ఎటువంటి నిరాకరణము లేదు. పొందుకొనిన రీతిగా క్షమాపణను పొడిగించకపోయినప్పుడు ఒకే నిరాకరణము ఉన్నట్లు కనిపించును. క్షమించని దాసునితో ఉండినటువంటి సమస్య ఇదే. అతడు క్షమించబడ్డాడు కాని క్షమింపబడిన రీతిగా క్షమించలేదు.

ఇది ఒక శక్తివంతమైన వాక్యము. "మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను.'' ఒక వేళ నేను క్షమింపనియెడల, నా రక్షణను అనుమానించుటకు మంచి కారణము ఉన్నది.

*మరియు నీ సహోదరుడు నీయెడల తప్పిదము చేసిన యెడల నీవు పోయి, నీవును అతడును ఒంటరిగానున్నప్పుడు అతనిని గద్దించుము; అతడు నీ మాట వినినయెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి. అతడు విననియెడల, ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరినిద్దరిని వెంటబెట్టుకొని అతనియొద్దకుపొమ్ము. అతడు వారి మాటయు విననియెడల ఆ సంగతి సంఘమునకు తెలియజెప్పుము; అతడు సంఘపు మాటయు విననియెడల అతనిని నీకు అన్యునిగాను సుంకరిగాను ఎంచుకొనుము. భూమిమీద మీరు వేటిని బంధింతురో, అవి పరలోకమందును*



*బంధింపబడును; భూమిమీద మీరు వేటిని విప్పుదురో, అవి పరలోకమందును విప్పబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేనినిగూర్చియైనను భూమిమీద ఏకీభవించినయెడల అది పరలోకమందున్న నా తండ్రివలన వారికి దొరకునని మీతో చెప్పుచున్నాను. ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను. (మత్తయి **18:15-20**)*

దీనికి ముందు పరిశీలించిన ఉపమానమును వెంబడించియున్న ఈ పాఠ్యభాగము హృదయము నుండి క్షమించుట గురించి తెలియజేస్తుంది. ఒకవేళ నీ సహోదరుడు నీయెడల తప్పిదము చేసిన యెడల నీవు పోయి నీవును అతడును ఒంటరిగానున్నప్పుడు అతనిని గద్దించుము; అతడు నీ మాట వినినయెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి.

కాని నీవు చెబుతావు, "ఇది జరిగేది కాదు. నేను దీనిని ప్రయత్నించాను. నాయెడల అతడు పాపము చేసినాడు మరియు నేను వెర్రివానివలె పోయి అతనిని గద్దించినాను; కాని అతనిని సంపాదించుకొనలేకపోయాను.'' హృదయములో క్షమాపణ కలిగి పోలేదు కాబట్టి ఈ విధముగా జరిగినది. ఇతరుల వద్దకు వెళ్ళి ఈ రీతిగా పాటించరు కాబట్టి చాలా మందికి ఈ పాఠ్యభాగము అర్థం

కాదు. "నీ యెడల పాపము చేసిన వానియొద్దకు వెళ్ళి, అతడు నీకు ఏమి చేసాడో చెప్పడం వలన అతనిని జయించగలవని నీవు ఎలా చెప్పగలవు? అతడు ఇంకా సమర్ధించుకుంటాడు."

అతడు ఎందుకు సమర్ధించుకుంటాడు? ఎందుకనగా, ఎవరో ఒకరు అతనిని నిందిస్తున్నారు. కాని ఎవరైనా తమ హృదయములో క్షమాపణ కలిగి వెళ్ళినట్లైతే – ఈ బోధ అంతటికి ముగింపు ఇది – అప్పుడు ఫలితము నిందారహితముగా ఉండదు.

సరిచేసే ఒక వ్యక్తి ద్వేషముతో లేక కోపముతో లేక నిందించే మనస్సుతో వెళ్ళినట్లైతే, సరిచేయబడే వ్యక్తిని నీవు సంపాదించుకొనలేవని నేను ఖచ్చితముగా చెప్పగలను. సరిచేసే వ్యక్తి అటువంటి స్థితిలో వెళ్ళకూడదు. మన హృదయాలలో ముందుగానే క్షమాపణ ఉన్నప్పుడు మాత్రమే మనము అతని వద్దకు వెళ్ళవచ్చును. ఈ క్షమాపణ అతని మారుమనస్సు మీద ఆధారపడి ఉండకూడదు. ఒకవేళ హృదయములో క్షమాపణ లేకపోయినట్లైతే, అతడు మారుమనస్సు పొందడని నేను ఖచ్చితముగా చెప్పగలను. మనము ప్రేమ మరియు క్షమాపణతో వెళ్ళవలెను. ఒకవేళ తాను వినినట్లైతే, మన సహోదరుని సంపాదించుకొంటాము.

ఇంకను ఈ రీతిగా వెళ్ళిన, ఒక వేళ అతను వినకపోయినట్లైతే, తమ హృదయాలలో క్షమాపణ కలిగిన ఇద్దరు లేక ముగ్గురుని



అతనియొద్దకు తీసుకొని వెళ్ళవలెను. ఇది సహజముగా సంభవించేది కాదు. ఎవరో ఒకరు నిందతో వెళ్తారు. ఇలా వెళ్ళడం వలన ఎదుటి వ్యక్తి సమర్ధించుకుంటాడు మరియు మార్చబడడు. కావున వెళ్ళిన ఇద్దరు కూడ మొదటివాని వైపు ఉన్నట్లైతే, వారు కూడ విజయవంతులు కారు.

ఒకవేళ ప్రతి ఒక్కరు తమ హృదయాలలో క్షమించినను, గాయపరచినవాడు మారుమనస్సు పొందుటకు తిరస్కరించినట్లైతే, అది కేవలం అతని సమస్య. అతడు వినకపోయినట్లైతే, అప్పుడు సంఘానికి తెలియపరచాలి. సంఘము కూడ పూర్తిగా క్షమాపణ కలిగియుండడము ప్రాముఖ్యమైనది.

కొన్ని సంఘాలు వారు దైవికమైన క్రమశిక్షణ కలిగియున్నారని అనుకుంటున్నారు. కాని ఇది నిజమైనది కాదు. ఎందుకనగా, వారికి క్షమించే స్వభావము లేదు. వారు తప్పిదము చేసిన వాని వద్దకు వెళ్ళి తప్పును చూపించినప్పటికిని అతడు తిరస్కరిస్తాడు. వారు ఇంకా ఇద్దరు లేక ముగ్గురుని తీసుకొని వెళ్ళి అతని తప్పును చూపిస్తారు. అయినప్పటికి అతను వారిని తిరస్కరిస్తాడు. అప్పుడు సంఘము వారి హృదయాలలో క్షమాపణ లేకుండా అతనిని వెలివేస్తుంది. గాయపరచిన వాడిని మంచి స్థితికి తీసుకొనిరావటమే సంఘము యొక్క ఒకానొక క్రమశిక్షణ.

అతడు సంఘపు మాట కూడ విననియెడల అతనిని అన్యునిగాను సుంకరిగాను ఎంచుకొనవలెను. యేసు ప్రభువు వాస్తవముగా అతనిని అన్యుడు లేక సుంకరి ఎలా ఎంచబడతారో అలా ఎంచుకొనమని చెప్పినట్లు నేను నమ్ముటలేదు. అన్యులు లేక సుంకరులు ఏ విధముగా ఎంచబడవలెనో ఆ విధముగా యేసు భావించాడని నేను అనుకుంటున్నాను. మత్తయి **5:45**లో యేసు చెప్పినట్లుగా, పరలోకపు తండ్రి నీతిమంతుల మరియు అనీతిమంతుల యెడల నిష్పక్షపాతంగా ఎలాగ వ్యవహరిస్తాడో, అలాగుననే మనము కూడ వ్యవహరించవలెను.

ఆయన మన శత్రువులను ప్రేమించాలని చెప్పాడు. మనము వారిని అన్యులుగాను మరియు సుంకరులుగాను భావించినప్పటికి, ఇంకను ఇది ప్రేమతో కూడిన చికిత్స. దీని అర్ధమేమనగా, వారు కేవలం సహవాసము నుండి వేరు చేయబడతారు, కాని సంఘము వారిని హృదయము నుండి సంపూర్ణ క్షమాపణ మరియు ప్రేమ చేత సహవాసానికి వారిని దూరస్తులుగా ఎంచుతుంది. భక్తిగలవారు తమ హృదయము నుండి విస్తరింపచేసే  క్షమాపణను వారు కోరుకోరు. ఈ బోధ కారణముగా పేతురు అడిగిన ప్రశ్నకు, ప్రభువు ఈ ఉపమానము చెప్పవలసివచ్చినది. “నేను ఎన్ని మారులు నా సహోదరుని క్షమింపవలెను?” “ప్రేమ...అపకారమును మనస్సులో ఉంచుకొనదు” **(1కొరింథీయులకు 13:4,5)**. ప్రేమ తప్పులను లెక్క పెట్టుకొనదు. కుటుంబములో ఈ రకమైన మాటలు మీలో కొంతమంది



వినిఉండవచ్చు. భర్త లేక భార్య ఇలా అనవచ్చును, “నీవు ఎల్లప్పుడు ఇదే చేస్తావు, మరియు నీవు అది ఎప్పుడు చేయవు.” దీని అర్ధము ఏమిటి? ఇద్దరిలో ఎవరో ఒకరు తప్పిదములను లెక్క పెడుతున్నారు. అలా చేయాలని బైబిల్ ఎప్పుడు చెప్పలేదు. ఎదుటి వ్యక్తి గాయములను ఎక్కువ చేస్తున్నకొలది తప్పులు లిఖితము చేయబడతాయి. కాని క్షమాపణ మాత్రము అలా లెక్కించదు.

“మీరు భూమిమీద వేటిని బంధింతురో, అవి పరలోకమందును బంధింపబడునని” యేసు చెప్పినదానికి అర్ధము ఏమిటి?  యేసు క్రీస్తు నామములో సంపూర్ణమైన  క్షమాపణ కలిగిన క్రైస్తవ సంఘముల గురించి ఇది మాట్లాడుతుంది.  యేసు ప్రభువు చెప్పినట్లు సంఘములు అనుసరిస్తున్నాయి. వారు వాక్యానుసారముగా నిర్ణయించినప్పుడు ఆయన దీనిని ఘనపరుస్తాడు.

ఏదో యాంత్రికముగా పనిచేయుటవలన యేసు సంఘమును ఘనపరచడు. ఒకవేళ యేసుక్రీస్తు యొక్క క్షమాపణ మరియు ప్రేమ గుణము కలిగి విశ్వాసులు పశ్చాత్తాప పడని  వ్యక్తిని క్రమశిక్షణ పరచుటకు తీర్మానము తీసుకొనినట్లైతే, దేవుడు దీనిని పరలోకములో ఘనపరుస్తాడు.

చాలామంది క్రైస్తవులు “ఇద్దరు లేక ముగ్గురు ఎక్కడ ఏకీభవిస్తారో” అనే వచనాన్ని *సందర్భరహితముగా*  ఉపయోగిస్తారు. ఈ వచనము

తోటి సహోదరునిపట్ల సంఘము చూపించవలసిన క్రమశిక్షణ మరియు క్షమాపణ గురించి మాట్లాడుతుంది. ఈ వచనము యేసు ప్రభువు చెప్పిన ఉపమానానికి మరియు ఎన్నిసార్లు క్షమించాలి అని పేతురు అడిగిన ప్రశ్నకు మధ్యలో ఉన్నది. కావున ఇద్దరు లేక ముగ్గురు ఆయన నామములో కూడినప్పుడు, ప్రభువైన యేసుక్రీస్తు వారితో ఉంటాడు. ఇది నీకు వ్యతిరేకముగా పాపము చేసిన వారిని క్షమించాలనే నిర్ణయానికి సంబంధించియున్నది.

ద్వేషమునకు మరియు క్షమించకపోవడానికి మధ్యగల సంబంధమును మీరు చూడవచ్చును. వాస్తవానికి ద్వేషము అనగా క్షమించకపోవడమే. ఇది ఏమి చెబుతుందంటే – "ఎవరోఒకరు ఏదోఒకటి నా పట్ల చేసారు కనుక నేను వారిని ఏమాత్రము క్షమించను." వాస్తవముగా ద్వేషము దాని యొక్క పాపమును చూడదు. ఇది కేవలము ఎదుటి వ్యక్తి యొక్క పాపమును మాత్రమే చూడగలదు.

అయితే, ఒక విధముగా, క్షమాపణ కేవలం ఒక పక్షానికి సంబంధించినది. వేరే విధముగా చూచినట్లైతే, మనము మారుమనస్సు పొందకమునుపే యేసుక్రీస్తు మనందరిని క్షమించాడు. మనము పొందుకునేవరకు ఆ క్షమాపణ కార్యరూపము కాదు. కాని మారుమనస్సు పొందేవరకు మనయెడల దేవుడు పరలోకములో ద్వేషమును కలిగియుండలేదు. మనము మారుమనస్సు పొందేవరకు



దేవుడు మనయెడల చేదు గుణము కలిగియుండలేదు. మనము క్షమాపణ పొందుటకు తగిన అర్హత లేకపోయినను దేవుడు మనయెడల తన హృదయములో క్షమాపణ కలిగియున్నాడు. దేవుడు తన పక్షమునుండి క్షమిస్తుండగా, అలాగే మనకు వ్యతిరేకముగా పాపము చేసిన వారి యెడల మన పక్షమునుండి క్షమించాలని దేవుడు కోరుకుంటున్నాడు. సహజముగా, ఎదుటి వ్యక్తి మనకు వ్యతిరేకముగా ఏమిచేసెనో లేక ఏమిచెప్పెనో అనే విషయము గురించి మనము ఎప్పుడూ ఆలోచిస్తాము. కాని, నిజానికి క్షమాపణ అనేది ఎదుటి వ్యక్తి ఏమిచేసెనో లేక ఏమిచెప్పెనో అనే విషయముపై ఆదారపడదు.

ఒక క్రైస్తవుడు హృదయములో క్షమాపణ కలిగియున్నప్పుడు తనకు వ్యతిరేకముగా పాపముచేసిన వ్యక్తిని గురించి అతడు పట్టించుకుంటాడు. అతడు తనను గురించి లక్ష్యపెట్టడు. మనము పేతురువలె, "ప్రభువా యేడుమార్లు నేను ఖచ్చితముగా క్షమిస్తాను, కాని ఎనిమిదవమారు తప్పిదముచేసినట్లైతే, అతడు సమస్యలపాలవుతాడు."

కాని నిజమైన క్షమాపణ లెక్కను ఉంచుకోదు. ఒకవేళ నీవు కుంటుంబములో లేక ఇతరుల తప్పులు లెక్కించే గుణము ఉన్నట్లైతే, నీవు నిజముగా క్షమించటం లేదని అర్థం. మనము హృదయము నుండి క్షమిస్తే తప్ప పరలోకముందున్న తండ్రి మనలను క్షమింపడని యేసు చెప్పాడు. *నీ హృదయము నుండి నీ సహోదరుని క్షమించుము.*

"సరే, నా హృదయములో నాకు క్షమించే గుణములేదు." అప్పుడు ఎవరికి క్షమాపణ అవసరము?

ద్వేషము, చెడు గుణము, అసూయ, ప్రేమలేని గుణములను కలిగియున్న వారికి మొదటిగా క్షమాపణ అవసరమైయున్నది. నీవు రెండు మార్గములను కలిగియుండలేవు. నీ హృదయములో క్షమాపణలేని గుణము కలిగియుండి, ప్రభువునందు ఆనందించలేవు.

నీ హృదయములో క్షమించలేని గుణము కలిగియుండి, ఇంకను సంఘానికి వెళ్ళి పాటలు పాడడం సాధ్యమే. కాని ఇవన్నియు స్వచ్ఛమైనవి కావు! పాటలు పాడడం అసత్యమైనది. జనాలు పాటలు పాడులాగున నీవు చేయవచ్చు. కాని, వారు పరిశుద్ధముగా ఉన్నప్పుడు నీవు వారు పాటలు పాడులాగున చేయవలసిన పని లేదు. ప్రజలు స్వేచ్ఛగా సంపూర్ణ హృదయముతో దేవునిని ఆరాధించగలరు. ఎందుకు? ఎందుకనగా, వారి హృదయాలు పవిత్రముగా ఉన్నవి.

పాటలు పాడి సంతోషము పొందుకొనుటకు మరియు ప్రభువునందు సంతోషముతో పాటలు పాడుటకు మధ్య చాలా వ్యత్యాసము కలదు. కొంతమంది క్రైస్తవులు సంతోషము పొందుకొనుటకు ప్రతి ఆదివారము సంఘానికి వెళ్ళి పాటలు పాడుతారు. వారు పాటలు పాడటం ముగించగానే వారి సంతోషము కూడ ముగిస్తుంది. ఎందుకనగా వారి హృదయములు అపవిత్రతముగా ఉన్నవి.



మనమంతా మంచివారమని మరియు ఎదుటి వ్యక్తిలోనే సమస్య ఉన్నదని అనుకుంటాము. ఇది నిజము కాకపోవచ్చును. క్షమించలేని సమస్య నీలోనే ఉన్నదని అనుకొనుము. ఒకవేళ క్రైస్తవుని హృదయములో క్షమించే గుణము ఉన్నట్లైతే, అతనికి వ్యతిరేకముగా ఎదుటి వ్యక్తి ఎంత పెద్ద పాపము చేసిన, లేక ఆ వ్యక్తి ఎంత తప్పిదములో ఉన్నా అతడు సంతోషముగా ఉంటాడు.

కాని నీవు ఇతరుల జీవిత విధానాన్ని నమ్మకపోయినట్లైతే, వారిని ఎలా క్షమించగలవు? వాస్తవముగా ఇది అంత కష్టమైనది కాదు. నీ హృదయములో క్షమాపణ కలిగియున్నట్లైతే, నీవు ఎంత దృఢమైన వ్యక్తివో వారు తెలుసుకుంటారు. నీ స్వరమును బట్టి కూడ వారు తెలుసుకుంటారు. నీవు వారిని ప్రేమించినప్పుడు ప్రజలు సాక్ష్యమివ్వగలరు. నీవు ద్వేషమును కలిగియున్నప్పుడు ఎంత దృఢముగా ఉన్నావో వారు చెప్పగలరు, మరియు ప్రేమతో చేసినప్పుడు కూడ వారు చెప్పగలరు. నీవు జాగ్రత్త పడవలసిన విషయము ఏమిటనగా – సంభాషణలో మంచి స్వభావము కలిగియుండాలి. ఇతరులు దీనిని ఎలా స్వీకరిస్తారో అని నీవు చింతించవద్దు. ఫలితములు దేవునివి. వారు దీనిని అంగీకరించక పోయినను దాని వ్యత్యాసమును తెలుసుకుంటారు.

అప్పుడప్పుడు నేను ప్రజలతో కఠినముగా ఉండవలసి వచ్చినది. ఒకసారి, **35** సంవత్సరాల క్రితం, దేవునితో సరిపడిన ఒక వ్యక్తిని నేను

కలిసాను. తాను విధ్యార్థిగా ఉన్నప్పటినుండి క్రైస్తవునిగా ఉన్నాడు కాని, తాను కళాశాల చదువుచున్న చివరి సంవత్సరములో దేవునితో సరిపడినాడు. విధ్యాభ్యాసం తర్వాత, వేసవి కాలములో మా ఇంటిలో ఉంటానని అడిగాడు. ముందుగా అతను తన ఇంటికి వెళ్ళి తిరిగివచ్చాడు. మా పిల్లలను ప్రక్క గదిలో పెట్టి, అతనికి గది ఇచ్చాము. జూన్ నెలలో మా ఇంటిలోనికి తన సామాగ్రినంత తీసుకొని వచ్చాడు. నా భార్య పిల్లలు పైగదిలో ఉండగా, ఆ సమయమున మేము ఇద్దరము క్రింద గదిలో ఉన్నాము.

నేను, "విశేషాలు ఏమిటి" అని అతనిని అడిగాను.

అతను, "అంత మంచిగా లేదు" అన్నాడు.

"గతములో నీకు ఉన్న సమస్యేనా?"

"అవును" అని అతడు అన్నాడు.

" ఆ అమ్మాయేనా?"

"ఆ అమ్మాయే" అని అతను చెప్పాడు.

"మార్చి నెలలో దేవుడు అతనిని ఎంత అద్భుతముగా క్షమించాడో జ్ఞాపకము ఉన్నదా" అని నేను అడిగాను.

అతను, "అది అద్భుతకరమైనది మరియు గొప్ప శాంతి సమాధానము కలిగినది" అని చెప్పాడు.

నేను, "సరే, దేవుడు మరలా చేయగలడు. ఇప్పుడు ప్రార్ధన చేద్దాం.



నీవు మారుమనస్సు పొంది, పాపాలు ఒప్పుకొనుము మరియు సమాదానపడుము."

అతడు, "నా వల్ల కాదు" అనెను.

నేను, "సరే, ఇది నిజమే" అన్నాను.

"అవును, నాకు తెలుసు. నేను దేవుని క్షమాపణను అనుభవించాను. దేవుడు మరలా చేయగలడు అని నాకు తెలియును. కాని నేను ఇప్పుడు సిద్దముగా లేను."

నేను, "సరే, నీవు సరిగ్గా అర్ధముచేసుకోవడం లేదని నేను అనుకుంటున్నాను. నీకు వేరే మార్గము లేదు. అది నీకు బాగా తెలుసు. ఇప్పుడు నీవు సమాదానపడుము" అని అన్నాను.

అతను, "లేదు, ఇప్పుడు కాదు మరి ఎప్పుడైన సమాదానపడతాను."

"సరే, నీవు పాపములో జీవిస్తున్నావని సంఘానికి తెలియచేయాలని నేను అనుకుంటున్నాను."

"నేను రహస్యముగా చెప్పిన దానిని నీవు సంఘమునకు చెబుతావా?"

"ఇది రహస్యమైనదని నాకు తెలియదు మరియు నీవు అప్పుడు చెప్పబోయే విషయము నాకు తెలియదు. నీవు చెప్పిన తర్వాత కూడ మారుమనస్సు పొందకుండా ఉంటావని నాకు తెలియదు. మేము నీతో సహవాసము చేయకూడదు కనుక ఈ విషయమును

సంఘమునకు తెలియపరచవలెనని దేవుడు నాతో చెబుతున్నాడు. మేము నీతో భోజనము చేయము. తనను తాను సహోదరునని చెప్పుకుంటూ, వ్యభిచారములో జీవిస్తున్న వారితో ఎలా ప్రవర్తించవలెనో బైబిల్ మనకు తెలియజేస్తుంది. ఒకవేళ సంఘము దైవికముగా లేకపోయినట్లైతే, నేను నీ గురించి కొండెములాడినందుకు నన్ను సంఘమునుండి వెలివేయవచ్చును. అయినను ఈ విషయమును సంఘానికి తెలియజేయాలని బైబిల్ చెబుతుంది. క్రిష్టియన్ యూనియన్ అధికారులకు కూడ ఈ విషయమును తెలియపరుస్తాను. ఆలస్యము లేకుండా వారు నిన్ను వెలివేస్తారు.''

అప్పుడు అతనికి కోపము వచ్చినది.

మరియొక సమస్య కలదని నేను చెప్పాను. "1కొరింథీయులకు 5వ అధ్యాయములో, మేము నీతో భోజనము చేయకూడదని చెబుతుంది. విశ్వాసులనబడిన వారెవరైనను జారులుగా ఉన్న యెడల, అట్టివారితో సహవాసము చేయకూడదు. సహోదరుడనబడిన వాడెవడైనను, ఇలాగ జీవించినయెడల, అట్టివానితో భోజనము కూడ చేయకూడదు. కాని నీవు మారుమనస్సు పొందకయున్నావు కనుక నీతో సహవాసము చేసి దేవునికి నేను అవిధేయునిగా ఉండాలని నీవు కోరుకుంటుంన్నావు. నీవు మారుమనస్సు పొందకుండా మేము నీతో భోజనము చేస్తూ సహవాసము కలిగియుండాలని నీవు ఆశిస్తున్నావు.



ఇప్పటికే నీ సామాగ్రినంతటిని ఇక్కడకు తీసుకొనివచ్చావు కనుక ఈ రాత్రంతయు ఇక్కడ గడపవచ్చును. కాని రేపు ఉదయములోగ నీవు మారుమనస్సు పొందకపోయినట్లైతే, అల్పాహారమునకు మునుపే, నా భార్యపిల్లలతో మాట్లాడకుండా ఈ ఇంటిలోనుండి నీవు వెళ్ళిపోవలెను.''

అప్పుడు అతనికి విపరీతమైన కోపము వచ్చింది.

నేను చెప్పాను – "నేను నిన్ను చాలా ప్రేమిస్తున్నాను. నేను నిన్ను ప్రేమిస్తున్నాననే విషయం నీకు తెలియును. నీవు వేసవి కాలమంతా మాతో సహవాసము చేయవచ్చును కాని, రేపటి ఉదయములోగ నీవు మారుమనస్సు పొందనియెడల, మాతో అల్పహారము కూడ తీసుకొనవు.''

నేను అతనిని ప్రేమిస్తున్నానని మరియు అతని పట్ల వ్యతిరేకముగా ఏ విధమైన పగలేదని అతనికి తెలుసు. నా ప్రేమ నిజమైనదని అతనికి తెలియును. అయితే ఇదే విషయములో ఒక రకమైన ద్వేషముతో చెప్పినట్లైతే, అది తప్పిదము అగును.

ఉదయములోగ అతడు మారుమనస్సు పొంది వేసవి కాలమంత మాతోనే ఉన్నాడు. అయితే క్షమాపణ దైవికమైన క్రమశిక్షణకు విరుద్ధమైనది కాదు. క్రమశిక్షణ ఉన్నట్లైతే, క్షమాపణలేదని అర్థము కాదు.

దేవునితో ఒంటరిగా సమయము గడపండి మరియు హృదయమును శుద్ధి చేసుకొనండి. ఎవరిపట్లనైనా ఏదైన క్షమింపలేని గుణము ఉన్నట్లైతే, నీవు హృదయపూర్వకముగా అతనిని క్షమించుము. దేవుడు తనకు సంబంధించిన తీవ్రమైన విషయము ఏదైన ఉన్నట్లైతే, దానిని గురించి త్వరగా కార్యము చేస్తాడు. దేవుడు త్వరగా క్షమిస్తాడు.

# మనిషి యొక్క కోపము

*హీథర్ విల్సన్ టొరోస్యాన్*

*యెహోవా కయీనుతో–నీకు కోపమేల? ముఖము చిన్నబుచ్చుకొని యున్నావేమి? నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా? (ఆదికాండము **4:6,7**)*

ఎవరో ఒకరు నీ కారును ఇప్పుడే డీకొట్టి పాడుచేసారు. నీవు అతనిపై కోపగిస్తావు. అతనికి **16** సంవత్సరాల వయస్సు మరియు వేగముగా నడిపిస్తున్నాడు. నీవు ఆ వయస్సులో ఉన్న పిల్లల పట్ల మరియు భాద్యతారహితముగా నడుపుటకు అనుమతించిన విధానం పట్ల కోపగిస్తావు. అప్పుడు ఒక క్రైస్తవుడు వచ్చి నీవు *కోపమును మరియు* ద్వేషమును విసర్జించాలని నీతో చెబుతాడు. *సరే, సర్వసాధారణముగా అతడు ఇలా చెప్పుట తేలికనే. ఇంతే కాకుండ, నీవు కోపపడవచ్చునని బైబిల్ తెలియచేస్తుంది. మందిరములో దనము మార్చువారి పట్ల యేసు కోపపడి వారిని మందిరము నుండి తరిమివేసాడు. ఏవిధముగానైనను, కోపము నీలో ఉంచుకోవడం మంచిది కాదు; వేషదారిగా ఉండటం కంటే నిజాయితీగా ఆ కోపమును కనపరచటం చాలా ఉత్తమము.*

అనేకమైన సాకులు మరియు సమర్ధించుకునే విషయాలు చెబుతూనే ఉంటావు. కోపము కలిగియుండటం సరైనది అనే

ఒప్పుదలకు నీవు వస్తావు. ఈ రకమైన సాకులు మనము విన్నాము మరియు చెప్పామని నేను అనుకుంటున్నాను. ఎవరైన కోపముగా ఉండటం దేవుడు ఆశించడని భావించినట్లైతే తన కోపానికి ఏదో కారణము ఉన్నదని చెబుతాము.

కొంత మంది ప్రజలు నీకు చిన్నవి అనిపించే విషయాల పట్ల కోపపడతారు (అనగా – నిన్ను బాధ పరచని విషయాలు): ఆఫీసులో పని కాకపోవడము, నీ పార్కింగ్ స్థలములో వేరే వాహనమును పెట్టడము, భర్త తన మేజోడ్లను(సాక్సులు) నేల మీద వదలిపెట్టే విధానము, లేక ఆలస్యముగా వచ్చే భార్య పట్ల ప్రవర్తన. ప్రజలకు కోపము కలిగించే విషయాలపై నిజముగా ఆశ్చర్యము కలగదా?

ఇతరులు "అతి నీతి" విషయాల పట్ల కోపపడవచ్చును. ఉదాహరణకు – ఆకలి, గర్భస్రావము, యుద్ధం, హక్కులను అపహరించుట, లేక భేదములు. కోపమును రగిలించే ఇతర చిన్న కారణాలు కూడ ఉన్నవి. మన కారణాలు ఏమైనప్పటికి, కోపము గురించి బైబిల్ కొన్ని ముఖ్య సంగతులను తెలియజేస్తుంది.

*బైబిల్‌లో కోపపడవచ్చు* అనే వచనమును బట్టి అనేకులు దీనిని సమర్థించుకొనుటకు ఉపయోగిస్తారు. సరే, బైబిల్ నిజముగానే "కోపపడవచ్చునని" చెబుతుంది (ఎఫెసీ **4:26**). కాని ప్రజలు తరచుగా ఇక్కడనే ఆగిపోతారు. "పాపము చేయకుడి" అనే మిగతా



భాగమును వారు పట్టించుకొనరు. క్రైస్తవులు ఆజ్ఞ యొక్క మొదటి భాగమును పాటించుటలో ఉత్తములు కాని రెండవ భాగము విషయములో చాలా బలహీనులు. ఈ వచనము "*సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు*" అనే రెండవ షరతును కూడ సూచిస్తుంది.

కోపమును కలిగియుండవచ్చునన్న కొన్ని వచనాలు తీసుకొని ఈ విధంగా వివరించవచ్చు. "ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను..." కాని ఈ క్రింద ఇవ్వబడిన మిగతా భాగమును పాటించినంత కాలము ఏ సమస్య లేదు. "ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు" (యాకోబు **1:19-20**).

బహుశా, కోపము కలిగియుండుట సరైనదైతే,

1. మనము పాపము చేయము;
2. మనము కోపముతో నిద్రించము;
3. ఇది మనిషి యొక్క కోపము గాక, దేవుని యొక్క కోపము;
4. ఇది నీతిని పొందుకుంటుంది;
5. ఇది నిదానముగా వచ్చును.

ఈ అర్హతలు కలిగియున్నట్లైతే కోపము తగ్గించబడునని నీవు భావిస్తున్నావా?

బైబిల్‌లో వేరొక ఉదాహరణ ఏమిటనగా – యేసు మందిరమును శుద్ధి చేయుట (మత్తయి 21; యోహాను 2). ఇది కుయుక్తిగా ఉపయోగించే పాఠ్యభాగము. కాని నిజముగా, మన కోపము అరుదుగా నీతిగలది. యేసు కోపము కలిగియున్నాడని ఈ పాఠ్యభాగము సూటిగా చెప్పకపోయినప్పటికి, ఆయన కోపము పైన చెప్పబడిన అయిదు విషయాలలో నాలుగు అర్హతలను కలిగియున్నది.

ఈ కోపము స్వార్థంతో కూడుకొన్నది కాదు కనుక, ఇది దేవుని నుండి వచ్చినట్లుగా భావించవచ్చును. ఆయన దేవుని మందిరమును పరిశుభ్రపరుస్తున్నాడు. దాని యొక్క ఫలితము నీతిగలది. ఇది దేవుని నుండి వచ్చినది కనుక పాపము కాదు. ఇది నిధానముగా వచ్చుట వలన కొరడాను పట్టుకున్నాడు. సూర్యుడస్తమించు వరకు తన కోపము నిలిచియుండలేదు.

మన కోపము క్రీస్తును పోలియుండని యెడల, "నీకు అర్థంకాదు" అనే పదాలను వాడుకగా ఉపయోగిస్తాము. బహుశా, నేను అర్థము చేసుకొనకపోవచ్చును, కాని క్రీస్తు ఖచ్చితముగా అర్థం చేసుకొనును. "మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో



సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, అయన పాపము లేనివాడుగా ఉండెను" (హెబ్రీ 4:15). క్రీస్తు మన బలహీనతలను అర్థం చేసుకొనును, కాని అది అక్కడితో ఆగదు; సమయోచితమైన సహాయమును పొందుటకు ఆయన తన కృపను కూడ మనకు దయచేయును (16 వ.).

మనస్తత్వశాస్త్రం ప్రకారము, కోపమును వ్యక్తపరచడమే ఉత్తమమని చెబుతారు. కోపమును వ్యక్తపరచనియెడల అల్సర్ వ్యాధికి దారితీయవచ్చును. కాని, మనము కోపమును వ్యక్తపరచినట్లైతే, ఇతరులకు అల్సర్ వ్యాధి రావచ్చును. మరొక అవకాశం ఏమిటనగా, మన కోపమును దేవునికి తెలియపరచటం. ఇలా చేయటం ప్రజలు చాలా అరుదుగా అభ్యసిస్తారు. అంటే దీని అర్థం మన కోపాన్ని చెడు ఉద్దేశంతో దేవునికి తెలియజేయడం అని కాదు కాని, ముందుగా మనము కోపమును కలిగియున్నామని దేవునికి ఒప్పుకొని మరియు ఆ కోపము దేవుని నీతిని కలిగియుండకపోయినట్లైతే దానిని విడచిపెట్టవలెను. ఇలా ఒప్పుకున్నట్లైతే, మన కోపము తీసివేయబడును. అప్పుడు, మన జీవితము ప్రభువునందు సంతోషించును గనుక ఎవరికి అల్సర్ వ్యాధి రాదు.

కొన్ని పరిస్థితులలో కోపమును కలిగియుండటం భావ్యమని లేఖనము సూచించినప్పటికి, కోపము యొక్క వెర్రితనమును మరియు

పాపమును గూర్చి లేఖనము మరి ఎక్కువగా తెలియజేస్తుంది.

"ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి" (కొలస్సి. 3:8). గలతి.5:20 లో వ్రాయబడిన శరీర క్రియలలో "క్రోధము" ఒక పాపముగా చెప్పబడినది. "*కోపిష్ఠుడు కలహము రేపును ముంగోపి అధికమైన దుష్క్రియలు చేయును*" (సామెతలు 29:22). "...ముంగోపి మూఢత్వమును బహుమానముగా పొందును" (సామెతలు 14:29). కోపము గూర్చి సామెతల గ్రంథములో ఎక్కువగా చెప్పబడినది.

మీ కోపము దేవుని సంభంధమైనది కాదని మీరు గుర్తించి మరియు దానిని విసర్జించాలని కోరినట్లైతే, మీరు ఎలా ప్రారంభిస్తారు? మొదటిగా, మీ కోపము ఎక్కడ నుండి వచ్చునో మీరు తెలుసుకొనవలెను:

> *సజ్జనుడు, తన హృదయమను మంచి ధననిధిలోనుండి సద్విషయములను బయటికి తెచ్చును; దుర్జనుడు చెడ్డ ధననిధిలోనుండి దుర్విషయములను బయటికి తెచ్చును. హృదయము నిండియుండు దానినిబట్టి యొకని నోరు మాటలాడును (లూకా 6:45).*

ఇక్కడ మనము గమనించేది ఏమనగా – మన జీవితము యొక్క ఫలము మన హృదయపు స్థితి నుండి ఉత్పన్నమౌతుంది. మన హృ



దయము చెడ్డ ధననిధి కలిగియున్నట్లైతే, దుర్విషయము బయటికి వచ్చును. ఒకవేళ ఇలా ఉన్నట్లైతే, రెండు విషయాలను పరిగణలోనికి తీసుకొనవలెను. మొదటి విషయము, కీర్తన 139:23-24 లో తెలియజేయబడినది: "దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము. నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము, నిత్యమార్గమున నన్ను నడిపింపుము." మొదటిగా, దేవుని చేత పరిశోధింపబడిన హృదయం మనకు అవసరము. రెండవ విషయము, హృదయము యొక్క పాపములను దేవునికి ఒప్పుకొనవలెను : "అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపములేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" (1యోహాను 1:7-9). మందిరము నుండి నూకలు మార్చువారు వెళ్ళగొట్టబడినట్లు మన హృదయము నుండి కోపము అదృశ్యమగును.

ఒకసారి మన హృదయము పరిశుద్ధపరచబడినప్పుడు, మనము అన్ని రకాల సద్విషయములతో నింపబడవలెను. యోగ్యత, మెప్పు, సత్యము, మాన్యము, రమ్యము, న్యాయము, పవిత్రము, ఖ్యాతి కలిగిన సద్విషయాలు పౌలు ఫిలిప్పీ **4:8** లో సెలవిచ్చినాడు. ఇది మీ మనస్సును రూపాంతరపరచుకోవడముగా కూడ నిర్వచించవచ్చును **(రోమా. 12:2).**

కోపమును విసర్జించడమనే సత్యము మీకు అసాధ్యముగా అనిపిస్తున్నదా? మీ సొంత సామర్థ్యముతో దీనిని మీ అదుపులో పెట్టాలని ప్రయత్నిస్తే ఇది మీకు అసాధ్యమే. కాని ఇది దేవునికి అసాధ్యము కానందుకు ఆయనకు వందనాలు చెల్లించుడి.

> *తొట్రిల్లకుండ మిమ్మును కాపాడుటకును, తన మహిమయెదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులనుగా నిలువబెట్టుటకును...ఆమెన్ (యూదా 24).*

*గమనిక : తమ్మును తాము తక్కువగా ప్రేమించుకుంటున్న విషయము గురించి ఎక్కువగా మాట్లాడే ఈ యుగములో, ప్రజలు తమ్మును తాము అత్యధికముగా ప్రేమించుకుంటున్న విషయాన్ని గమనించలేకపోతున్నారు. అధికమైన కోపము ఇతరుల భద్రతను బట్టి రాదు కాని, తన్నుతాను అత్యధికముగా ప్రేమించుకొనటం వలన*



*వచ్చును. “నేను చాలా మంచి వాడను, లేక గౌరవింపబడుటకు చాలా ముఖ్యుడను.” కాబట్టి కోపము. ఈ కోపము “క్రోధముగా” మారినట్లైతే, ఇది అవిశ్వాసికి ఉండే గుణము. గలతీ.**5:19-21** లో వ్రాయబడిన శరీర కార్యముల నుండి యేసు రక్షించి, గలతీ.**5:22-23** లో వ్రాయబడిన ఆత్మ ఫలములో భద్రపరుస్తాడు.*

*ఒకవేళ నీవు క్రైస్తవుడవని యెరిగి మరియు “క్రోధమును” కలిగినట్లైతే, ఈ దినమే దీనిని ఒప్పుకొని, విడిచిపెట్టవలెను.*

*జి.వి.*

# క్రోధావేశం

## *జిమ్ విల్సన్*

*శరీరకార్యములు స్పష్టమైయున్నవి, అవేవనగా: జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పినప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. (గలతీ. 5:19-21)*

*అయితే ఆత్మ ఫలమేమనగా: ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు. క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు. మనము ఆత్మ ననుసరించి జీవించువారమైతిమా ఆత్మనను అనుసరించి క్రమముగా నడుచుకొందము. (గలతీ. 5:22-25)*

"బెదిరించే" క్రోధావేశం కలిగిన అనేకులను నేను చూచితిని:

ఒక సమయమున అపనమ్మకముగా ఉన్న ఒక పాస్టర్‌ను నేను ఎదుర్కొన్నాను. వయస్సులో ఉన్న తన కుమార్తెలను కలుసుకోవడానికి



అతను తన భార్య ఇంటికి వచ్చాడు. కోపములో నాతో మాట్లాడక వెంటనే అతని భార్య మరియు కూతురు పట్ల "క్రోధావేశం" చూపించాడు. అతను వెళ్ళిపోయేటప్పుడు కూడ చాలా భయంకరముగా ప్రవర్తించాడు. కనుక నేను తలుపు వేసాను. అతను మరల తిరిగివచ్చి చాలా కఠినముగా ఆ తలుపును తట్టాడు. వేరే స్త్రీని అతడు వివాహమాడాడు. పది సంవత్సరముల తర్వాత అతను మారుమనస్సు పొందెను.

అనేక సంవత్సరముల క్రితం, ఒక వివాహజంటను సమాదానపరచుటకు నేను నా భార్య బెస్సి కలసి వెళ్ళాము. అక్కడ 'మరొక స్త్రీ' ఉండెను. ఆ 'మరొక స్త్రీ' భయంకరముగా ప్రవర్తించినది. ఎవరును గాయపరచబడలేదు. ఆమె తన క్రోధావేశమును కారు మీద చూపించినది. ఆమె క్రైస్తవురాలు కాదు.

వేరొక సమయమున, నేనున్న కొట్టులోనికి ఒక వ్యక్తి క్రోధావేశముతో వచ్చి తన భార్యను చంపబోతున్నాడని నాకు చెప్పాడు. తన క్రోధావేశం తగ్గేంతవరకు మేము అతని భార్యను దాచినాము. అతడు క్రైస్తవుడు కాదు.

"క్రోధావేశం" అనేది పాపస్వభావము యొక్క క్రియ. చాలా యౌవ్వనస్తులైన వారిలో దీనిని మనము స్పష్టముగా చూడగలము. దీనిని మనము "విపరీతమైన క్రోధావేశము" అని అంటాము. పిల్లలు

పెరుగుతున్నకొలది, "ఉద్రేకము, ఉద్రేకము, ఉద్రేకము!'' అని భాదకరముగా అంటాము. సాధారణముగా, ఇది హింసకు దారితీయును. క్రోధావేశమును వెల్లడిపరచే వేరే విధానాలు కలవు. క్రోధావేశమును అనేకులు పాపముగా గాక మంచి మాటలలో వర్ణిస్తారు. చాలా పాపకరమైన మరియు భాధ్యతారహితమైనటువంటి క్రోధావేశాన్ని తెలియజేయుటకు మనము నూతనమైన మాటలు కల్పిస్తూనే ఉంటాము. త్వరగా కోపపడే వ్యక్తికి 'కొద్దిగా ఉద్రేకము' కలదని మృదువుగా చెబుతాము. అలాంటి రకమైన ప్రజలు మనకు తెలుసు. కొందరు ఉద్రేకమును కలిగియుండుటలో గర్వపడతారు. వారి స్నేహితులు మరియు బంధువులు వారితో ఎలా మృదువుగా ఉండవలెనో మరియు జాగ్రత్తపడవలెనో నేర్చుకున్నారు. ఈ ప్రజలు తమ కుటుంబాలకు అత్యంత భయమును కలిగిస్తారు. వారికి కోపము ఏ సమయములోనైనా రావచ్చును.

ఆత్మ ఫలము పాపస్వభావము యొక్క క్రియలకు వ్యతిరేకమైనది. ఆశానిగ్రహము క్రోధావేశానికి వ్యతిరేకమైనదని గమనించడం చాలా తేలికైనది. కేవలం ఇది మాత్రమే వ్యతిరేకమైనది కాదు. క్రోధావేశము కలిగిన వ్యక్తి ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము మరియు ఆశానిగ్రహము లేని వ్యక్తి. క్రోధావేశము ఆత్మ ఫలమును హరించును. ఇందుచేతనే ఆత్మమూలముగా జన్మించడం తేలికైనది కాదు.



ఒక వ్యక్తి ఆత్మమూలముగా జన్మించినట్లైతే, క్రోధావేశము సహజముగా మరియు అంగీకారముగా ఉండదు. క్రైస్తవులు తమ అదుపును కోల్పోవడానికి గల కారణాలు ఏమిటి? మొదటిగా, అదుపు తప్పిపోవుటను సమర్ధించుకొనుటకు ఎటువంటి మృదువైన మాటలు మరియు వివరణలు లేవు. స్పష్టమైన వివరణ ఏమిటనగా, క్రోధావేశము గల వ్యక్తి రక్షణ పొందలేదు, ఆత్మమూలముగా జన్మించలేదు మరియు అతడు క్రైస్తవుడు కాదు. ఒకవేళ అతడు క్రైస్తవుడైనట్లైతే, పశ్చాత్తాపము పొందని అనేక చిన్న పాపాలను ప్రోగుచేసుకొని, ఆ పాపాలను ఒప్పుకొనక క్షమాపణ పొందలేదు. అతను అత్యధికమైన క్రోధావేశముతో చిన్న శోధనలో కూడ పడిపోవడానికి సిద్ధముగా ఉన్నాడు. ఇది ఈ విధంగా వివరింపబడినది:

*దురభిమాన పాపములలో పడకుండ నీ సేవకుని ఆపుము, వాటిని నన్ను ఏలనియ్యకుము అప్పుడు నేను యధార్ధవంతుడనై అధిక ద్రోహము చేయకుండ నిందా రహితుడనగుదును (కీర్తన 19:13).*

ఈ వివరణ ఒకానొక నివారణ అని గమనించండి. క్రోధావేశము గల క్రైస్తవుడు దురభిమాన పాపముల నుండి దూరముగా ఉండుటకు ఇష్టపడడు. అవి ఎప్పటికి పరిపాలించులాగున అతడు అనుమతిస్తాడు. తుదకు అధిక ద్రోహము చేసినవాడిగా ఎంచబడతాడు.

గతములో ఉన్న సమస్త క్రోధారోపణ విషయములో మారుమనస్సు పొంది సంపూర్ణముగా ఒప్పుకుంటే తప్ప, భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే క్రోధావేశాన్ని నివారించడం సాధ్యము కాదు. ఈ ఒప్పుదల పాపము గురించి తక్కువ అంచనా లేనిదిగా ఉండవలెను. క్రోధావేశమునకు దారితీసిన దురభిమాన పాపములను కూడ ఒప్పుకొనవలెను.

*మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవునికుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్నవాటిమీదనేగాని, భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి; ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది, మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు. (కొలస్సి. 3:1-4).*

కొలస్సయులకు ఇచ్చిన ఈ ఉపదేశం, కోపమునకు, క్రోధమునకు మరియు సన్నిహితంగా 'అంటిపెట్టుకునే' మరే పాపముకైననూ నివారణ ఇచ్చే పునాదిగా ఉన్నది. క్రైస్తవుడు మాత్రమే ఈ ఆజ్ఞలు పాటించగలడు కనుక, నీవు క్రైస్తవునిగా ఉన్నట్లైతే ఈ ఉపదేశము ఉపయోగపడుతుంది:

...పైనున్న వాటినే వెదకుడి...
...పైనున్నవాటిమీదనేగాని భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి.



ఈ ఆజ్ఞలు క్రింద ఇవ్వబడిన వాక్యాలపైన ఆధారపడియున్నవి. ఏ స్వక్రియ అవసరములేదు. నీవు క్రీస్తులో ఉన్నట్లైతే, ఇవన్నియు నిజమైయున్నవి.

*...మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే...*
*ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది. మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు.*

ఎప్పుడైతే మన హృదయాలు మరియు మనస్సులు క్రీస్తుతో "సరైన స్థితిలో" ఉంటాయెా, అప్పుడు ఈ ఉపదేశము మనకు సహాయపడును:

*ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి. (కొలస్సి 3:8)*

అదేవిధముగా, ఈ ఆజ్ఞ దేవుని బిడ్డలు కానివారికి ఇవ్వబడలేదు. అవిశ్వాసులకు ఇవన్నియు అనుమతించబడినవని కాదు కాని, అవిశ్వాసులు ఈ ఆజ్ఞలను పాటించడం సాధ్యముకాదని దీని అర్థము. వారు కోపమును మరియు క్రోధమును ప్రత్యక్ష్యపరచగలరు కాని, దేవుని యెదుట మారుమనస్సు పొందకుండా మరియు ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచకుండా, వారు వీటిని విసర్జించలేరు. వీటిని

జయించుటకు అవిశ్వాసి తన పాపాల విషయమై దేవుని యెదుట మారుమనస్సు పొంది, “యేసుక్రీస్తు ప్రభువు” అని ఒప్పుకొని, తన పాపాల కొరకు క్రీస్తు చనిపోయెననియు మరియు తిరిగి లేచెననియు తన హృదయమందు విశ్వసించటం అవసరము.

*క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలోనుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది. (లూకా **24:46-47**)*

*అదేమనగా–యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు.... ఎందుకనగా–ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయు వాడెవడో వాడు రక్షింపబడును. (రోమా **10:9,13**)*

# గాయమును స్వీకరించుట

*హీథర్ విల్సన్ టొరోస్యాన్*

ఒక వ్యక్తి తన మాటయందు తప్పనియెడల అట్టివాడు లోపము లేనివాడై, తన సర్వశరీరమును స్వాధీనమందుంచుకొన శక్తిగలవాడగునని యాకోబు వ్రాసిన పత్రిక నుండి మనము ఎరుగుదుము. కష్టమైనది ఏమిటంటే - నాలుకకు కళ్ళెం పెట్టుకోవడం నేర్చుకొనలేని అసంపూర్ణమైన ప్రజలు అనేకులు ఉన్నారు. ~~ఈ~~ కారణముగా, ఇతరుల మాటల ద్వారా ప్రజలు గాయపరచబడుతున్నారు.

కేవలం నాలుక మాత్రమే గాక క్రియలు కూడ గాయపరచగలవు. కావున మన స్నేహితులు మరియు పరిచయస్తులు తమ నాలుకకు కళ్ళెం వేసుకొనడం మాత్రమే కాక, అదే విధముగా, వారు తమ శరీరములను కూడ స్వాధీనపరచుకొనవలెను. ఏదో ఒక కారణముగా, గాయపరచబడినవాని కంటే, గాయము కలుగజేసినవాని మీద మనము ఎక్కువ బాధ్యతను పెడతాము. నాలుకను అదుపులో పెట్టనందుకు సాకు చెప్పే ఉద్దేశ్యము నాకు లేదు. నాలుక అదుపులో ఉంచబడవలెను. కాని, అంత వరకు, గాయపరచబడుటకు నాకు ఏమైనా హక్కు కలదా? ప్రతి ఒక్కరూ సంపూర్ణమయ్యేంత వరకు నా భావములు గాయపరచబడులాగున ఉండవలెనా? ఒకే ఫలితమును సాధించుటకు

తక్కువ సమర్ధతగల రెండు మార్గాలు నాకు ఉన్నట్టున్నవి.

గాయపరచబడుటకు ఏ సందర్భము ఉండకుండునట్లు మనతో అన్ని సమయాలలో ప్రజలు మంచిగా ఉండాలని మనము ఇష్టపడుతాము. ఖచ్చితముగా చెప్పాలంటే, ఇది జరిగేది కాదు. కావున గాయపరచబడిన వ్యక్తి దృఢముగా ఉండవలెనని నేను సలహా ఇస్తున్నాను.

ఇలా చేయుటకు, క్రీస్తు యొక్క ఉదాహరణను పరిగణలోనికి తీసుకొనవలెనని నేను సలహా ఇస్తున్నాను.

అతడు తృణీకరింపబడినవాడును ఆయెను. మనుష్యులవలన విసర్జింపబడినవాడును వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడు గాను మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నికచేయకపోతిమి... అతడు దౌర్జన్యము నొందెను, బాధింపబడినను అతడు నోరు తెరవలెదు. (యెషయా 53:3,7)

మనలో ఎవరైనా ఇదే స్థితిలో ఉన్నట్లైతే, గాయపరచబడుటకు మనకు హక్కు కలదని భావిస్తాము. *ఈ రీతిగా వారు ఉండబోయినట్లైతే,* నేను *1) వారితో మరలా మాట్లాడను, 2) మరలా వారితో మంచిగా ఉండను, 3) వారిని క్షమించను, మరియు 4) వారికోసం మరణించను.* ఒకవేళ మన ప్రభువు యొక్క ప్రతిస్పందన ఇలాగ ఉన్నట్లైతే, ఆయన ఎన్నడనూ సిలువ వద్దకు వెళ్ళేవాడు కాదు. సరే, ఇది మినాహాయింపబడిన స్థితి. ఆయనకు సమస్తమైన దేవుని శక్తి అందుబాటులో ఉండెను. ఆయన



సంపూర్ణుడు మరియు మనము పరిపూర్ణులము కాము.

*క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. (ఫిలిప్పీ 2:5-8)*

చివరిగా, మనము క్రీస్తు కలిగిన మనస్సును చెప్పబడిన ఈ నాలుగు దశలలో కలిగియుండవలెను:

1) మీ గుర్తింపుకోసము మరియు హక్కులకోసము ప్రాకులాడవద్దు.
2) నిన్ను నీవు రిక్తునిగా చేసుకొనుము.
3) సేవకునిగా ఉండుము.
4) వినయముగా ఉండుము.

ఈ యొక్క మనస్సును కలిగి, మన యెదుట ఉంచబడిన ఆనందముకొరకై, అవమానమును నిర్లక్ష్యపెట్టి, అన్ని శ్రమలను సహింపవలెను. (హెబ్రీ. 12:2)

సాధారణముగా, మనకు సన్నిహితముగా ఉన్నవారే మనలను అధికముగా గాయపరచగలరు. భర్త, భార్య, స్నేహితుడు, సహోదరుడు లేక సహోదరి కన్నా ఒక దూరస్తుడు తక్కువగా గాయపరచే అవశ్యకత కలదు. మనకు సన్నిహితముగా ఉన్నవారిచేత గాయపరచబడినప్పుడు, మనకు మనము ఇలా చెప్పుకుంటాము, "అతడు *నిజముగా* నన్ను ప్రేమించినట్లైతే, అతడు అలా మాటలాడడు."

కాని ఈ మాటలను పరిశీలించినప్పుడు, మనము ఎవరి గురించి నిజముగా ఆలోచిస్తున్నామో తెలుస్తుంది. ఎదుటి వ్యక్తిలోని కొదువైయున్న ప్రేమ గురించి మరియు అతనికి ఎలా సహాయము చేయవలెనని ఆలోచిస్తున్నామా? లేదు, ఎదుటి వ్యక్తిలోని కొదువైయున్న ప్రేమ మనలను ఏ విధముగా గాయపరచినదో ఆలోచిస్తాము. వేరే మాటలలో, మనము గర్విష్టులము -- మనము స్వయము గురించి మరియు ఇతరుల క్రియలు మన స్వయానికి ఎలా సంబంధించినవని ఆలోచిస్తాము.

**1**కొరింథీ. **13** అధ్యాయము ప్రేమ గురించిన చాలా ముఖ్యమైన పాఠ్యభాగము. "...స్వప్రయోజనమును విచారించుకొనదు, త్వరగా కోపపడదు, అపకారమును మనస్సులో ఉంచుకొనదు" అని ప్రేమ గురించి వివరిస్తుంది.



మన యొక్క హృదయములో క్షమించుటకు సిద్ధముగా లేము కనుక, మనము గాయపరచబడుతాము. *క్షమాపణ, స్వాభావికముగా అపకారములను మనస్సులో ఉంచుకొనదు.* ఎఫెసీ. **4:32** లో, చాలా ప్రాముఖ్యమైన మరియు తక్కువగా అభ్యసించే వచనములో పౌలు మనకు చెబుతున్నాడు: "ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించినప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి." మనము క్షమించబడిన ప్రకారము ఇతరులను కూడ క్షమింపవలెను. డెబ్బది ఏడు మారులు గుర్తించుకొనుడి. ఏ హద్దు లేదు. ప్రాముఖ్యముగా, దేవుని యొక్క క్షమాపణకు ఏ హద్దు లేదు.

ప్రభువు ప్రతి శోధన తప్పించుకొనుటకు మార్గమును కలుగ జేయును అనే సత్యమును గ్రహించినప్పుడు, మనము మరలా గాయము పొందుటకు ఏ కారణము లేదు. ఇది ఒక పెద్ద ఆజ్ఞలాగా అనిపిస్తుందని నాకు తెలుసు, మరియు  చాలా మంది అసాధ్యమని చెబుతారు. కాని నేను ఏమి నమ్ముచున్నానంటే, మనము తప్పించుకొనుటకు మార్గమును కలగ జేయునని ప్రభువు వాగ్దానము చేసినట్లైతే, ప్రతి సమయమందు అది నెరవేరును.

*"దృఢముగా ఉండడం" అనగా "గోడను కట్టుట" లేక గాయము పొందుట నుండి కాపాడుకోవడానికి యాంత్రికముగా ఉపయోగించే ఆయుధము కాదు. అలాగ పని చేయదు; ఆ వ్యక్తి కఠినముగా మరియు నిర్దయవంతముగా అవుతాడని అర్థము.* ***1పేతురు 2:21*** *చెప్పిన విధముగా, యేసును పోలి వెంబడించడము అని అర్థము. యేసు గాయమును ఎదుర్కొన్నాడు. యేసు ప్రభువును వెంబడించడమే గాయపడకుండా ఉండుటకు ఉత్తమమైన మార్గం. ఆ వ్యక్తి మృదువుగా ఉంటాడు. అతను కఠినముగా మారడు. దృఢముగా ఉండుటకు ఉత్తమమైన మార్గం ఏమనగా – గాయమును ఎదుర్కొని మరియు స్వీకరించవలెను. ఇది కొద్దిగా గాయపరచును.*



# నాలుకకు కళ్లెం వేయుట

*క్రిస్ వ్లాకోస్*

కొంత కాలము క్రితం, న్యూయార్క్‌లో ఒక పెద్ద తుఫాను సంభవించినది. ఆ సమయమున టెలిఫోన్‌లో ఇద్దరు వ్యక్తుల మధ్య సంభాషణ జరిగినది. తుఫాను ఫలితంగా ఈ యొక్క సంభాషణ రేడియో తరంగాల ద్వారా తీరము నుండి తీరమునకు ప్రసారమైనది. ఈ విషయం, మాట్లాడుకుంటున్న ఆ ఇద్దరి వ్యక్తులకు తెలియదు.

మనమంతా ఏదో ఒక సమయములో ఇతరుల గురించి కొండెములాడుటలో దోషులుగా ఉన్నాము. నిజానికి, అనేక సంఘాలలో కొండెములాడుట ఎంతగా ఉన్నదంటే, దీనిని సమోదు చేసే దేవుని దూత కూడ దుఃఖిస్తున్నాడు. ఇది తీవ్రముగా ఎంచే పాప కార్యము కనుక దీనిని విసర్జించవలెనని దేవుడు కోరుకుంటున్నాడు.

**1 తిమోతి 3:11**లో పౌలు కొండెములాడడము గురించి మాట్లాడినాడు: "అటువలె పరిచర్యచేయు స్త్రీలును మాన్యులై కొండెములు చెప్పనివారును, మితానుభవముగలవారును, అన్ని విషయములలో నమ్మకమైనవారునై యుండవలెను." పురుషులు ఈ రోగము నుండి విడిపింపబడ్డారని మనము అనుకోకూడదు. అంత్య దినములలో మనుష్యులు ఎలా ఉంటారో పౌలు తిమోతికి వ్రాసిన రెండవ

పత్రికలో ప్రవచించాడు : "అనురాగరహితులు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జనద్వేషులు" (2తిమోతి 3:3).

పౌలు వ్రాసిన ఈ రెండు లేఖనాలలో *డయబొలొస్* అనే గ్రీకు పదమును వాడాడు. దీని నుండి "అపవాది" అనే పదము వచ్చినది. మనము కొంత మంది పరిశుద్ధులను సంప్రదించి ప్రత్యేకమైన కొండెములాడే పరిశుద్ధుడు ఎవరో తెలుసుకోవలసిన అవసరము లేదు! కొండెములాడే వ్యక్తి "సాతాను యొక్క రాయబారి."

కొన్ని సమయాలలో *డయబొలొస్* అనే పదము దూషకునిగా తర్జుమా చేయబడినది. కొండెములాడుటయే దూషణ. 2 తిమోతిలోని పాఠ్యభాగములో పౌలు కొండెములాడుటను పాప కార్యములలో ఒకటిగా పేర్కొన్నాడు. కొండెములాడుట అనే పాపపు స్వభావమును లేఖనము స్పష్టముగా వర్ణిస్తుంది.

దురదృష్టవశాత్తు మనలో ఉన్న కొండెములాడుటను లేక దూషించుటను గుర్తించడము తరచుగా కష్టమైనది. మనము కొండెములాడుతున్నామని ఏ విధంగా తెలుసుకొనగలము? ఇతరుల గురించిన విషయాలను పంచుకోవాలని శోధింపబడినప్పుడు మనలను మనము నాలుగు ప్రశ్నలు వేసుకొనవలెను. ఈ ప్రశ్నల యొక్క జవాబు ద్వారా మనము కొండెములాడుతున్నామో లేదో గుర్తించవచ్చును.



**1. ఈ విషయమును నేను ఎందుకు చెబుతున్నాను?**

నా యొక్క నిజమైన ఉద్దేశము విమర్శించటానికా? నేను మాట్లాడుతున్న వ్యక్తి గురించి నాకు నిజముగా సహాయము చేయాలని ఉందా లేక వాళ్ళను గాయపరచడం నా యొక్క లక్ష్యమా? నిజానికి ఒక ప్రార్థన అవసరతను గురించి పంచుకున్నప్పుడు మనము తరచుగా ఆ ముసుగులో చేసేది ఏమనగా – కొండెములాడుటము లేక దూషించడము. మనము ఉత్తములమని తెలుపుకొనుటకు తరచుగా ఇతరులను కించపరచే ఉద్దేశముతో తెలివిగా కొండెములాడుతాము. ఈ మొదటి ప్రశ్నకు నీవు జవాబు ఎలా ఇస్తావో జాగ్రత్త పడుము. నీవు ఇతరుల గురించి చెడుగా మాట్లాడే విషయములలో సమర్థించుకోవడము లేక సాకులు చెప్పుతున్నట్లైతే, బహుశా నీవు దూషించుటకు ప్రారంభిస్తున్నావు.

**2. కథకు వేరే భావము ఉండుట సాధ్యమేనా?**

కొండెములాడుట గురించి వెబ్‌స్టర్ నిఘంటువులో "వదంతిని వ్యాపింపజేయడం లేక పుకారు పుట్టించడం" అని వ్రాయబడినది. 'వదంతి' అనేది యదార్థము కాని కథ. మన యొక్క కథ యదార్థము కాని యెడల మనము కొండెములాడుతున్నాము. ఒకసారి ఈ విధముగా చెప్పబడినది – ప్రజలు తమకు తెలిసిన విషయాలన్నీ చెప్పడము ద్వారా కాదు కాని, తెలిసిన వాటికన్నా ఎక్కువ విషయాలను

చెప్పడము ద్వారా సంఘములో ఎక్కువ సమస్యలకు కారణమౌతుంది.

3. యేసుక్రీస్తుకు దీనిని గూర్చి తెలియజేయుటకు అసౌకర్యముగా భావిస్తానా?

ఇతరుల గురించిన చెడు విషయాలను ఆయనతో పంచుకున్న తర్వాత ఆయన మనకు ఇచ్చే జవాబు ఏమిటి? మనము ఆయనను వెంబడించుటలో, ఆయనతో పంచుకున్న విషయము ఏ విధముగా సంబంధము కలిగియున్నదని మనలను ఆయన అడుగును (యోహాను **21:22**). నీవు ప్రభువుతో పంచుకొనుటకు అసౌకర్యంగా భావించిన ట్లైతే, బహుశా వేరే ఎవ్వరికిని కూడా ఈ విషయం పంచుకోవడం సరియైనది కాదు.

4. నేను పంచుకునే విషయము వినుచున్న వ్యక్తికి అభివృద్ధి కలుగజేయునా?

చార్లెస్ స్పర్జన్ అనే దైవజనుడు కొండెములాడుట గూర్చి ఇలా చెప్పాడు – "ఇది మూడంతల విషమును ప్రసరింపజేయును; చెప్పేవానిని, వినేవానిని మరియు చెప్పబడే వ్యక్తిని గాయపరచును." పౌలు ఉపదేశమును ఆచరించుటలో మనము జాగ్రత్త పడవలెను : "వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీ నోట రానియ్యకుడి" (ఎఫెసి **4:29**).



మనము కొండెములాడుతున్నామా/దూషిస్తున్నామా కనుక్కొనుటకు పైన ఇవ్వబడిన నాలుగుప్రశ్నల యొక్క జవాబులు మనకు సహాయపడును. నిన్ను నీవే ఈ నాలుగు ప్రశ్నలను అడుగుకొనిన తర్వాత, ఇంకను నీవు పంచుకొనేది కొండెములాడుటము అని గుర్తించకపోయినట్లైతే, నీవు పంచుకొనవద్దు. నీవు ఇలా పంచుకోవడము నిజముగా అవసరమా?

చివరి మాట. మన జీవితాలలో మాత్రమే గాక సంఘాలలో చొరబడి నాశనము చేసే పాపకరమైన ఈ కొండెములాడే అలవాటును ఎలా ఆపగలము? రెండు పద్ధతుల ద్వారా కొండెములాడుటను పరిష్కరించవచ్చును:

మొదటిగా, దానిని వ్యాపింపచేయవద్దు. 'కొండెములాడుట' అనేది చెవితో విని నోటితో చెప్పేది. నాలుకకు కళ్ళెం వేసుకో! నీవు ఇతరుల గురించి మంచిని ఏ మాత్రమును చెప్పలేకపోతే, అప్పుడు ఏమియు చెప్పవద్దు.

రెండవదిగా, దానిని వినవద్దు. నీవు కొండెములను వినే చెవులను కలిగియుంటే తప్ప, కొండెములాడే నాలుకను కలిగియుండలేవు. కొండెములాడే వారిని ప్రోత్సహించవద్దు. చెప్పిన దానిని నమ్ముటకు త్వరపడ వద్దు. వ్యక్తి యొక్క మంచి విషయాల వైపు మీ సంభాషణను

మరలించండి. ఇలా చేయడం తప్ప మరేదైనను కొండెములాడువానిని/ దూషించువానిని త్వరగా ఆపలేదు.

కొండెమునకు కాళ్ళు లేక రెక్కలు లేవు కాని, ఇదంతయు "కథలతో" కూర్చబడినదని చెప్పబడినది. విచారకరంగా, జీవితము లేక సంఘములోని ఉజ్జీవ కార్యము మీద ఈ కథలు విషపూరితమైన ప్రభావాన్ని చూపిస్తాయి. పరిశుద్ధాలయములో ఈ కందిరీగల వల్ల మనము అనేక సమయాలలో బాధపడినప్పటికిని, ఈ విషపూరితమైన తెగులు, కొండెములు, సంఘములలో నాశనమైపోవును గాక!

*మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను, మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి (ఫిలిప్పీ. 4:8).*



# స్వపరీక్ష

*జిమ్ విల్సన్*

"స్వపరీక్ష" అనగా ఒకరు తన గత జీవితములోని క్రియలను మరియు భావాలను క్షుణ్ణంగా పరిశీలించే అభ్యాసము. ఈ పరిశీలన గత విషయాలను మన దృష్టికి తెచ్చును; మరియు వాటిమీద మనము కేంద్రీకరిస్తాము; మరియు వాటిని మనము అస్థిరపు వెలుగులో పరిశీలిస్తాము. అనేకులు తమ ప్రస్తుతపు క్రియలను మరియు భావాలను కప్పిపుచ్చుకొనుటకు గతములో జరిగిన వాటిని ఒక కారణముగా తీసుకుంటారు. తరచుగా స్వపరీక్ష ప్రోత్సహింపబడుతుంది. ఇది ఇతరుల చేత ప్రోత్సహింపబడనప్పటికిని, అనేకమైన క్రైస్తవులు క్రమముగా అభ్యసిస్తారు.

"స్వపరిక్ష" అనేది వేసవి కాలపు ఎండలో నడిచేలాంటిది కాదు. దీనికి బదులుగా, నీ చేతిలో ఆరిపోయేటటువంటి క్రొవ్వొత్తిని పట్టుకొని చెఱసాలలో వెళ్ళుతున్నట్లుగా ఉంటుంది. ఈ చిన్న దీపము పొడుగాటి నీడను పారదోల్తుంది; ఎముకలను, సాలెపురుగు గూళ్ళను, మరియు మోటైనవాటిని, ప్రాకు జీవులును మబ్బుగా చూపిస్తుంది.

ఈ ఎముకలు ఏమనగా - గతములో ఎవరో మనకు చేసిన లేక మనము ఇతరులకు చేసిన క్రియల పట్ల సిగ్గుపడుట. అవి ఊహించిన వాటితో కూడ సంబంధించినవి. స్వపరీక్షకు అలవాటుపడిన వ్యక్తి మృతమైన సమాధివలె ఉండే చెఱసాలలోనికి లోతుగా వెళ్ళి, అదే ఎముకలను మరలా మరలా పరీక్షిస్తాడు. ఈ క్రొవ్వొత్తి సరియైన వెలుగు కాదు మరియు అది భయంకరమైన గత జీవితమునకు ఎప్పటికి పరిష్కారము కాదు. ఈ విషయము ఎన్నటికిని సంతోషమునకు ఆధారము కాదు. ఇది నిరాశకు కారణము. బహుశా, ఇది సంపూర్ణ వ్యక్తిత్వముగల ప్రజలు నిరాశపొందుటకు ముఖ్య కారణము.

## న్యాయాధిపతి యొక్క ఒప్పుదల

స్వపరీక్ష ఇలా చెబుతుంది: "ఎంత భయంకరమైనది!" "ఎంత నీచమైనది!" "ఇప్పుడు ప్రభువు నన్ను అంగీకరించడు." "నేను దేవుడనై యున్నట్లైతే, నన్ను నేను క్షమించను."

స్వపరీక్ష క్రిందికిపంచుతుంది కాని పైకిలేవనెత్తదు. స్వపరీక్ష నేరము మోపుతుంది కాని ఒప్పించదు. న్యాయస్థానములో నేరము మోపువానికి మరియు ఒప్పించువానికి మధ్య వ్యత్యాసము కలదు. నేరము మోపువాడు వ్యాజ్యమాడే న్యాయవాది మరియు ఒప్పించువాడు న్యాయాధిపతి. వ్యాజ్యమాడే న్యాయవాది దోషిగా నిరూపించుటకు



ప్రయత్నిస్తాడు మరియు న్యాయాధిపతి నిరూపించబడిన దానిని నిర్ణయిస్తాడు. ఒక్కసారి న్యాయాధిపతి నిర్ణయించినట్లైతే, సమస్య ముగుస్తుంది. న్యాయాధిపతి ఆ వ్యక్తి దోషి కాదని చెప్పినప్పటికిని, నేరము మోపువాడు ఇంకను ఆ వ్యక్తి దోషి అని చెబుతూనే ఉంటాడు. సాతాను నేరము మోపువాడని మరియు పరిశుద్ధాత్ముడు ఒప్పించువాడని బైబిల్ చెబుతుంది.

## సంపూర్ణమైన వెలుగు

స్వపరీక్షతో కూడిన దుష్పరిణామాలకు బదులుగా వేరొక మార్గము **1**యోహాను **1:5-10**లో చూస్తాము. నేను **5** మరియు **7** వచనాలు పంచుకుంటాను : "మేమాయనవలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా: దేవుడు వెలుగై యున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు.... అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును."

సమస్త వెలుగునకు ఈ వెలుగు మూలమైనది. ఇది చీకటిలో ఆరిపోయే క్రొవ్వొత్తి కాదు. ఏ ఛాయయైనను లేదు. యాకోబు **1:17**లో ఈ విధముగా చెప్పాడు: "శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన

ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనా గమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేదు.”

ఈ వెలుగు సంపూర్ణమైనది గనుక, మనము ఈ వెలుగులో నడచినట్లైతే, ఏదియు మరుగు పరచబడదు. పాపము, నింధించే శక్తికి వ్యతిరేకముగా ఒప్పించే శక్తిలో చూపించబడుతుంది. యేసుక్రీస్తు రక్తము పవిత్రపరుస్తూనే ఉంటుంది గనుక పాపము తక్షణమే క్షమించబడుతుంది. మనము వెలుగులో ఉండి పవిత్రపరచబడుతున్నాము కనుక సహవాసము సహజముగా ఉంటుంది. విధేయత అనునది ఒప్పుదల మరియు పవిత్రపరచబడటము ద్వారా వచ్చే సహజమైన ఫలితము.

ఒప్పుదల–పరిశుద్ధపరచబడటం–సహవాసము–విధేయత అను వాటికి ఒక గొప్ప ఉదాహరణ యెషయా **6:1–8**లో చెప్పబడినది:

*రాజైన ఉజ్జియా మృతినొందిన సంవత్సరమున అత్యున్నతమైన సింహాసనమందు ప్రభువు ఆసీనుడైయుండగా నేను చూచితిని; ఆయన చొక్కాయి అంచులు దేవాలయమును నిండుకొనెను. ఆయనకు పైగా సెరాపులు నిలిచియుండిరి; ఒక్కొక్కరికి ఆరేసి రెక్కలుండెను. ప్రతివాడు రెండు రెక్కలతో తన ముఖమును రెంటితో తన కాళ్లను కప్పుకొనుచు రెంటితో ఎగురు చుండెను. వారు – సైన్యముల కధిపతియగు*



*యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు; సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి. వారి కంఠస్వరమువలన గడప కమ్ముల పునాదులు కదలుచు మందిరము ధూమము చేత నిండగా, నేను – అయ్యో, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను; అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్యను నివసించువాడను; నేను నశించితిని; రాజును సైన్యముల కధిపతియునగు యెహోవాను నేను కన్నులార చూచితిననుకొంటిని. అప్పుడు ఆ సెరాపులలో నొకడు తాను బలిపీఠముమీదనుండి కారుతో తీసిన నిప్పును చేత పట్టుకొని నాయొద్దకు ఎగిరి వచ్చి నా నోటికి దాని తగిలించి – ఇది నీపెదవులకు తగిలెను గనుక నీ పాపమునకు ప్రాయశ్చిత్తమాయెను, నీ దోషము తొలగిపోయెను అనెను. అప్పుడు – నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను – చిత్తగించుము నేనున్నాను.*

స్వపరీక్ష వలన కాదు గాని దేవుని సన్నిధిలో ఉండుట వలనే యెషయా తన యొక్క పాపమును గుర్తించగలిగాడు. అతడు వెలుగులో ఉండెను. తన పాపము గురించి అతను మౌనముగా ఉండలేక పోయాడు; అతడు దాగలేక పోయాడు. తన పాపమును ఒప్పుకున్న వెంటనే అతను క్షమించబడ్డాడు. అతడు క్షమించబడిన వెంటనే, అతడు విధేయుడవుటకు సిద్ధపడ్డాడు.

అలాగుననే అతి త్వరగా నీవు ఎన్నడును క్షమింపబడలేదని అనవచ్చును. బహుశా, ఒప్పించు వానికి – పరిశుద్ధపరచు వానికి

బదులుగా నింధించేవాని మూలముగా నీవు అలా భావిస్తున్నావు. ఎవరైననూ క్షమింపబడటము నేరము మోపువానికి ఇష్టములేదు.

## వెలుగులో నడుచుట

మరొకసారి స్వపరీక్ష చేసుకోవాలని నీవు భావిస్తునట్లైతే, దానిని చేయుటకు తిరస్కరించుము. దీనికి బదులుగా, వెలుగులోనికి రావలెను. ఎలా? కీర్తన **139:23-24**లో ఉన్న ప్రార్ధనను చేయుము: "దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము. నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము. నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము. నిత్యమార్గమున నన్ను నడిపింపుము."

నీ దృష్టి పైన తప్పు క్రింద పెట్టకూడదు. పాపము కొరకు నీవు చూడవలసిన పని లేదు. నీవు దేవుని మరియు యేసుక్రీస్తు యొక్క సంపూర్ణ కార్యము దగ్గరకు వచ్చినప్పుడు, నీవు పాపమును చాలా తొందరగా, బొత్తిగా మరియు దానితో పాటు పరిష్కారమును కనుగొందువు.

పాపము క్షమింపబడటము, పాపము అణచివేయబడునట్లుగా కాదు. స్వపరీక్ష, గతములో చేసిన పాపములను జ్ఞాపకముంచుకుంటూ మరియు భవిష్యత్తు గురించి చింతిస్తూ ఉంటుంది. పౌలు, "వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు, క్రీస్తు యేసునందు



దేవుని ఉన్నత పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను" అని చెప్పాడు. యేసు, "రేపటిని గూర్చి చింతింపకుడి; రేపటి దినము దాని సంగతులనుగూర్చి చింతించును; ఏనాటికీడు ఆనాటికి చాలును" అని చెప్పెను. ఒకవేళ గతములో నీ పాపము క్షమించబడినట్లైతే, గతమును మరచిపోవుట అనునది పాపమును అణచివేయడం కాదు.

వెలుగులో నడుచుట అనునది వర్తమాన-కాల కార్యక్రమము. ఇది గతము లేక భవిష్యత్తు మీద ఆధారపడదు. ఇది ఒప్పించే వానికి వింటుంది కాని, నేరము మోపే వానికి వినదు. ఇది పవిత్రతను పొందుకుంటుంది మరియు విధేయతతో ప్రతిస్పందిస్తుంది.

# తల్లిదండ్రులతో సంబంధము

*జిమ్ విల్సన్*

---

నేను తరచుగా ఇచ్చిన ప్రసంగాలలో, రెండు ప్రసంగాలకు ప్రతిస్పందన చాలా మంచిగా లభించినది. ముఖ్యముగా యవ్వనస్తుల మరియు వృద్ధుల మధ్య ఫలభరితమైన కార్యము జరిగినది.

మొదటిది, "ద్వేషము నుండి విడుదల పొందుట ఎలా?" మరియు రెండవది, "తల్లిదండ్రులతో సంబంధము." ఇప్పుడు నేను ఇలినోయుస్ విశ్వవిధ్యాలయం వద్దనున్న, అధ్యాయన గదిలో కూర్చొనియున్నాను. గత వారము, అర్బనా '93 వద్ద, "తల్లిదండ్రులతో సంబంధము" అనే అంశము మీద నేను ఒక కూడిక జరిపాను. కేవలం 50 మంది విధ్యార్థులు మాత్రమే హాజరైనారు. అభ్యసించుటకు అసాధ్యమైన ఈ బోధ, యువకులలో ఉన్న దిగులు, అవిశ్వాసము మరియు తిరుగుబాటు నుండి కన్నీళ్ళకు, ప్రశ్నలకు, వ్యాఖ్యనములకు మరియు తదుపరి చర్చలకు కార్యము చేసినది. ఈ కారణము చేత నేను దీనిని వ్రాయుటకు ఇక్కడ ఉన్నాను.

పాత నిబంధనలోని రెండు వాక్య భాగాలవైపు మీ దృష్టిని మళ్ళించాలని ఇష్టపడుతున్నాను. మొదటిగా, వాటి మీద వ్యాఖ్యానించి



దాని తర్వాత ఈ లేఖనాలు మీ జీవితములో ఎలా అన్వయించుకొనవలెనో కొన్ని సలహాలు ఇస్తాను.

*పైనున్న ఆకాశమందే గాని, క్రిందనున్న భూమియందే గాని భూమి క్రిందనున్న నీళ్లయందే గాని, యుండు దేని పోలికనైన విగ్రహమును చేసికొనకూడదు. వాటికి నమస్కరింపకూడదు; వాటిని పూజింపకూడదు. నీ దేవుడనైన యెహోవాయగు నేను రోషముగల దేవుడను; నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరములవరకు తండ్రుల దోషమును కుమారులమీదికి రప్పించుచు, నన్ను ప్రేమించి నా ఆ ఆజ్ఞలను గైకొనువారి విషయములో వేయితరములవరకు కరుణించువాడనై యున్నాను (ద్వితీ. 5:8-10).*

*అయితే మీరు - కుమారుడు తన తండ్రియొక్క దోష శిక్షను ఏల మోయుటలేదని చెప్పుకొనుచున్నారు. కుమారుడు నీతిన్యాయముల ననుసరించి నా కట్టడలన్నిటిని అనుసరించి గైకొనెను గనుక అతడు అవశ్యముగా బ్రదుకును. పాపము చేయువాడే మరణము నొందును; తండ్రియొక్క దోష శిక్షను కమారుడు మోయుటలేదని కుమారుని దోష శిక్షను తండ్రి మోయడు, నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును. (యెహెజ్కేలు 18:19-20).*

"నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరములవరకు తండ్రుల దోషమును కుమారులమీదికి రప్పించుచు" అని మనము ద్వితీయోపదేశకాండము 5:9లో చదివినప్పుడు, ఇది

న్యాయం కాదని మన అంచనా ప్రకారం నిర్ణయిస్తాము. అయినప్పటికిని, తండ్రులు చేసిన పాపాలకు పిల్లలు బాధ్యులు కారని యెహెజ్కేలు గ్రంథములోని **18**వ అధ్యాయమంతయు వివరిస్తుంది. అయితే, రెండవ ఆజ్ఞ ఏమి చెబుతుంది? పాపము క్రిందికి ప్రవహించుటవలన మన పితరుల పాపపు ప్రభావం మన మీద కొన్ని తరాల వరకు ఉంటుంది. ఇది తరతరాల దుర్వార్త. ఈ యొక్క వాక్యము **9**వ వచనముతో ముగియలేదు; "తన్ను ప్రేమించి తన ఆజ్ఞల ననుసరించి నడుచుకొనువారికి తన నిబంధనను స్థిరపరచువాడును, వేయితరములవరకు కృపచూపువాడును" అని కొనసాగుతుంది. "వేయి" అనే పదము నిజముగా **3** లేక **4** తరాలకు వ్యతిరేకముగా "వేయితరములగా" పేర్కొన బడింది. ఇది "వేయితరములు" అని మనకు ఎలా తెలియును? రెండు కారణముల వలన మనకు తెలియును. మొదటిగా, వాక్యమే ఈ రీతిగా తెలియజేస్తుంది. రెండవదిగా, దీని యొక్క ఫలితము గురించి రెండు అధ్యాయాల తర్వాత స్పష్టముగా వివరింపబడినది.

*కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను ప్రేమించి తన ఆజ్ఞల ననుసరించి నడుచుకొనువారికి తన నిబంధనను స్థిరపరచువాడును, వేయితరములవరకు కృపచూపువాడును నమ్మతగిన దేవుడుననియు, తన్ను ద్వేషించువారిలో ప్రతివానిని బహిరంగముగా నశింపజేయుటకు వానికి దండన విధించువాడనియు నీవు తెలిసికొనవలెను. (ద్వితీయోపదేశకాండము 7:9)*



పాపము మరియు దేవుని పట్ల అసహ్యాము మూడు లేక నాలుగు తరముల వరకు దుష్పరిణామాలు కలిగియుంటుంది; మరియు విధేయత, దేవుని పట్ల ప్రేమ వేయితరముల వరకు సత్పరిణామాలు కలిగియుంటుంది.

ఈ రకమైన మాటలు నేను అనేక మారులు విన్నాను. "నన్ను పెంచిన తండ్రి (లేక తల్లి) వలె ఉండకూడదని నేను నిర్ణయించుకున్నాను. నేను క్రైస్తవునిగా మారుతాను, క్రైస్తవ వ్యక్తిని మాత్రమే పెళ్ళి చేసుకుంటాను మరియు మంచి కార్యములు చేస్తాను. దాని తర్వాత నేను క్రైస్తవునిగా మారితిని, క్రైస్తవ వ్యక్తిని పెళ్ళి చేసుకున్నాను, కాని నా తల్లిదండ్రుల వలె నేను తప్పిదము చేయుచున్నాను. నేను చెడిపోయిన రెండవ తరములో ఉన్నాను; నా తరము మారడానికి సాధ్యమవుటకు మునుపే రెండు తరాల వారు చెడిపోవటము నేను ఎదురు చూడవలెనా?" లేదు, నీవు వేచియుండవలసిన అవసరము లేదు, కాని నీ తల్లిదండ్రులతో మరియు నీ పితరులతో నీ సంబంధము మార్చుకుంటే తప్ప, రెండు తరములు వేచి యుండవలెను. క్రైస్తవునిగా మారడము మరియు నీ తల్లిదండ్రులకు సువార్తను చెప్పడము సంబంధమును మార్చదు. తమ గృహములో మరియు తల్లిదండ్రులతో కోపముగా ప్రవర్తించవచ్చునని చాలా మంది క్రైస్తవులు అనుకుంటారు. ఇలా చేయుట వలన సంబంధము ఇంకను చెడిపోవును.

క్రీస్తు పూర్వం 400 సంవత్సరముల క్రితం, ప్రవక్త మలాకీ, నిబంధన సహితమైన ప్రవచనము ఇచ్చినాడు. ఇది పాత నిబంధనలోని చివరి వచనాలలో ఉన్నది.

*యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాకమునుపు నేను ప్రవక్తయగు ఏలీయాను మీ యొద్దకు పంపుదును. నేను వచ్చి, దేశమును శపించకుండునట్లు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టును, పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రిప్పును (మలాకీ 4:5-6).*

దూతయైన గాబ్రియేలు ఈ యొక్క ప్రవచనమును లూకా 1:17లో సూచించినాడు.

*మరియు అతడు (యోహాను) తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతిమంతుల జ్ఞానము ననుసరించుటకును త్రిప్పి, ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై ఏలీయాయొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్లును గనుక నీకు సంతోషమును మహా ఆనందమును కలుగును; అతడు పుట్టినందున అనేకులు సంతోషింతురనెను.*

గమనించండి, జరుగబోవుచున్న శాపాన్ని ఆపడానికి రెండు విధాలుగా హృదయములను త్రిప్పవలెను. నేను చెప్పే ఉదాహరణలలో చాలా మట్టుకు పిల్లల గురించి మాట్లాడుతున్నప్పటికిని, వాస్తవానికి,



తల్లిదండ్రులు వారి యొక్క తల్లిదండ్రులతో కలిగియున్న సంబంధము గురించి కూడ నేను ప్రాముఖ్యముగా మాట్లాడుతున్నాను. ఒకవేళ మీరు క్రైస్తవ తండ్రి (లేక తల్లి) వైతే, మీ తల్లిదండ్రుల వైపును మరియు మీ పిల్లల వైపును మీ హృదయాలను త్రిప్పండి.

ఇప్పుడు పది ఆజ్ఞలలో తరముల గురించిన రెండవ ఉదాహరణను పరిశీలించెదము.

*నీ దేవుడైన యెహోవా నీ కనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడవై నీకు క్షేమముగునట్లు నీ దేవుడైన యెహోవా నీ కాజ్ఞపించినలాగున నీ తండ్రిని నీ తల్లిని సన్మానింపుము (ద్వితీయోపదేశకాండము 5:16).*

తదుపరి సారాంశము: దేవునిని ప్రేమింపవలెను (ద్వితి. 5:9); 2) దేవునికి లోబడవలెను (ద్వితి. 5:9); 3) నీ తండ్రిని నీ తల్లిని సన్మానింపుము (ద్వితి. 5:16); మరియు 4) మీ హృదయములను తండ్రుల తట్టున త్రిప్పుము (మలాకీ 4:5,6).

పది ఆజ్ఞలలోని రెండు ఆజ్ఞలు పాటించుట లేదు గనుక మనము మూడు మరియు నాలుగు తరముల వాగ్దానములో ఉండవచ్చు. ఇందు వలన మనము భూమి మీద ఎక్కువ కాలము జీవించము (ఎఫేసీ. 6:1). దేశము శపించబడే ప్రమాదములో ఉన్నది. మలాకీ వాక్యము హృదయాలు త్రిప్పుటకు మరియు మారుమనస్సు పొందుటకు పిలుపును ఇస్తుంది.

1) శాపమును ఆపివేయుటకు, 2) ఎక్కువ కాలము జీవించుటకు, 3) మూడు లేక నాలుగు తరముల దుర్వార్తను వేయితరముల శుభవార్తగా మార్చే, మారుమనస్సు గల హృదయమును ఎలా కలిగియుండవలెనో నేను కొన్ని సలహాలిస్తాను.

మొదటిగా, త్రిప్పబడుటకు కొన్ని ముఖ్యమైన విషయాలు ఉన్నాయి, కాని నిజమైన మారుమనస్సు కలిగి యుండుటకు అవి మాత్రమే సరిపోవు. మారుమనస్సుకు అవి అవసరమైనప్పటికి, అవి మాత్రమే స్వయంగా శాపమును తొలగించునని నిశ్చయత లేదు.

1. క్రైస్తవునిగా మారండి. క్రీస్తునకు మారుమనస్సు పొందకుండా దేవునిని ప్రేమించడం మరియు ఆయనకు విధేయత కలిగియుండుట అసాధ్యము.
2. క్రైస్తవ వ్యక్తిని పెళ్ళి చేసుకొనండి. క్రైస్తవ వ్యక్తిని పెళ్ళి చేసుకొనకుండా క్రైస్తవ పిల్లలను కలిగి ఉంటారనే నిశ్చయత లేదు.
3. వివాహమునకు కట్టుబడి ఉండండి: "మరియు పెండ్లియైన వారికి నేను కాదు ప్రభువే ఆజ్ఞాపించునదేమనగా, భార్య భర్తను ఎడబాయకూడదు... మరియు భర్త తన భార్యను పరిత్యజింప కూడదు" (1 కొరింథీ. 7:10,11).

ఈ మూడు లేకుండా నీవు చెడు తరాలను అశించగలవు. అయినను, వీటితో చెడు తరములు ఇంకను సంభవింపవచ్చును.



ఎందుకు? ఎందుకనగా నీ మునుపటి తరములు, నీ మరియు నీ యొక్క పిల్లల మీద ఇంకను ప్రభావితం చూపుతుంది. నీ తండ్రిని మరియు నీ తల్లిని విడిచి నీ భార్యను హత్తుకోవడం అనగా నీ తండ్రి నుండి నీ హృదయమును త్రిప్పుమని అర్థం కాదు. ఇలా జరిగినట్లైతే, నీవు వేరే చెడు తరమును కోరుకుంటున్నావు. నీవు నీ తండ్రి నుండి హృదయమును త్రిప్పినట్లైతే, నీవు మంచి భర్తగా లేక మంచి తండ్రిగా ఉండలేవు.

నీ హృదయమును నీ తండ్రి వైపు త్రిప్పుటలో నాలుగు ముఖ్యమైన విషయాలు అవసరమైనవి. వాటిలో ఒకటి అతనికి సువార్తను బోధించడం కాదు; అలా చేయవద్దు, ఏలయనగా ఇది నీ మీద అతనికి ఉన్న అధికారమును చెడిపివేస్తుంది. దీనికి బదులుగా, ఈ నాలుగు విషయాలను తెలియజేసే లేఖను నీవు అతనికి వ్రాయవచ్చును. ఈ క్రింద చెప్పబడిన విధంగా ఒక విషయాన్ని ఒక పాఠ్యభాగములో తెలియజేయాలని నేను సిఫారసు చేస్తున్నాను:

1. గతములో నీ తండ్రి లేక తల్లి పట్ల ఉన్న తిరుగుబాటును దేవునికి ఒప్పుకొనిన యెడల, ఏ విధమైనటువంటి సాకులు లేక నిందలు లేకుండ, నీ భూలోకపు తండ్రికి కూడ ఒప్పుకొనవలెను.

2. ఈ లేఖలో నీ తండ్రిని ఎంతగా గౌరవిస్తున్నావో అతనికి చెప్పవలెను. నీవు అతనిని గౌరవించని యెడల, నిజముగా నీవు వేషధారిగా

ఉండకుండా వ్రాయలేవు. కాని నీవు దీనిని వ్రాయవలెను. ఎలా? మొదటిగా, నీ తండ్రి పట్ల గల అగౌరవాన్ని దేవునికి ఒప్పుకొనవలెను. "అతడు దీనికి అర్హుడు కాడు గనుక, నేను ఎందుకు చేయవలెను?," అని నీవు అడుగవచ్చును. "నీ తల్లిదండ్రులను సన్మానింపవలెనని" లేఖనము సెలవిస్తుంది. ఇది వారు "గౌరవమునకు అర్హులైతేనే" అని చెప్పుటలేదు. నీ తండ్రి సన్మానింపబడవలెను. ఎందుకనగా, అయన నీ యొక్క తండ్రి. అతనిని సన్మానించవలెనని ఆజ్ఞాపింపబడినది. ఇది మినహాయింపు కాదు. నీవు అతనిని సన్మానించలేకపోతే, నీవు పాపము చేసినవాడవగుదువు. నీ తల్లికి కూడా ఇది వర్తిస్తుంది. పాపము క్షమించబడేది కాని మారుమనస్సు అవసరమైనది.

నీ తండ్రి పట్లనున్న అగౌరవాన్ని లేక తక్కువ గౌరవమును ఒప్పుకొనిన తర్వాత, నీవు నిశ్చయముగా క్షమింపబడతావు. అప్పుడు, అతనిని గౌరవించడం ప్రారంభించాలి. "ఎలా? అతడు గౌరవింపదగినవాడు కాడు?" అని నీవు అనవచ్చును. గౌరవము అనేది వ్యక్తి గౌరవింపదగినవాడా అనే విషయము పై ఆధారపడదు. ఇది గౌరవించే వానికి మరియు దేవునితో తనకున్న అన్యోన్య సహవాసము మరియు విధేయత మీద ఆధారపడుతుంది. ఇప్పుడు, ఈ రెండవ భాగములో నీ తండ్రిని ఎంతగా గౌరవిస్తున్నావు అనే విషయము స్వేచ్ఛతో మరియు నిజాయితీగా వ్రాయుము.



**3.** మూడవ భాగములో నీవు అతనిని ఎంతగా ప్రేమిస్తున్నావో తెలియజేయుము. నీవు అతనిని ప్రేమించకపోయినట్లైతే, మొదటిగా అది సరిచేయబడాలి. "అతడు నన్ను ప్రేమించలేదు గనుక నేను అతనిని ప్రేమించను" అని నీవు అనవచ్చును. విషయము ఇలాగ ఉన్నట్లైతే, నీవు ప్రేమతో ప్రతిస్పంధించులాగున, తను నిన్ను ఒక తండ్రిగా ప్రేమింపవలెను అనే విషయము నిజమే. కాని మనము బాల్యదశకు వెళ్ళి మరలా ప్రారంభించలేము. ఒకవేళ అలా చేయగలిగినా, రెండవ సారి నీ తండ్రి వేరుగా ప్రవర్తిస్తాడని కాదు. ఎక్కడ ఉండవలెనో అక్కడ నుండి గాక, ప్రస్తుతము ఉన్న దగ్గర నుండి మనము సమస్యను పరిష్కరింపవలెను. ఇప్పుడు నీవు ఎదిగిన వ్యక్తివి మరియు ఒక క్రైస్తవునిగా ప్రేమించడానికి మరియు క్షమింపడానికి హద్దులేని ప్రవేశము ఉన్నది. ఈ ప్రవేశము నీకు లేని యెడల నీవు క్రైస్తవుడవు కాదు అనుటకు సాధ్యత కలదు. ఒక క్రైస్తవునిగా మీ తండ్రి పట్ల ఉన్న కొదువైన ప్రేమను దేవునికి ఒప్పుకొనవలెను. ఇది పాపమా? అవును, ఇది పాపమే. ఇది దేవుని ఆజ్ఞకు అవిధేయత. మనము పొరుగువారిని, సహోదరులను మరియు శత్రువులను ప్రేమింపవలెను అని ఆజ్ఞ ఇవ్వబడినది. ఒకవేళ నీ తండ్రి ఈ విభాగములో దేనికీ చెందిన వాడు కాదు అని నీవు అనుకొనట్లైతే, బహుశా నీవు ప్రేమకు, విధేయతకు గల బైబిల్ సంబంధాన్ని మరియు షరతు లేని ప్రేమ యొక్క లక్షణమును గురించి అధ్యయనం చేయవలెను.

నీవు ఈ పాపమును ఒప్పుకొని మరియు క్షమించబడిన తర్వాత, నీ తండ్రిని ప్రేమించడం ప్రారంభించవలెను. ఈ ప్రేమ చూపించబడాలి కనుక, నీ లేఖలో తెలియజేయుము.

4. తర్వాత భాగములో, అతని పట్ల నీకున్న కృతజ్ఞతను తెలియజేయుము. నీవు కృతజ్ఞత చూపించనియెడల, ప్రేమ మరియు గౌరవము అనే విషయములో ఇది నీ సమస్యే కాని అతనిది కాదు. విధానము ఒకటే. నీకు కృతజ్ఞత లేదని దేవునికి ఒప్పుకొనుము. నీవు క్షమించబడినప్పుడు, నీ యొక్క కృతజ్ఞతను నీ తండ్రికి వ్యక్తపరుచుము.

ఈ నాలుగు విషయాలు ముఖ్యమైనవి మరియు అవసరమైనవి. గౌరవమును తెలియపరుచుటకు, క్రింద రెండు సలహాలు ఇవ్వబడినవి.

1. నీ తండ్రి యొక్క జీవిత చరిత్రను చెప్పుటకు లేక వ్రాయుటకు అతనిని అడగండి. ఆయన అలా చేయకపోవచ్చు, కాని నీవు ఆయన గురించి తెలుసుకోవాలని ఆశపడుతున్నావు కనుక అతడు సంతోషించును.

2. సాధారణ మరియు ప్రత్యేక విషయాలలో తన సలహా మరియు ఆలోచన కోసం అడగండి. ఇది సన్మానములో ఒక భాగం.

ఇదే విధమైన మరియొక లేఖను ఒక మార్పుతో మీ తల్లికి వ్రాయుము. ఒకటవ భాగములో, నీ ప్రేమను వ్యక్తపరుచుము మరియు



రెండవ భాగములో నీకు ఆమె పట్ల ఉన్న గౌరవమును తెలియజేయుము. స్త్రీ పురుషజాతులకు ప్రేమ మరియు గౌరవము వారి ఇద్దరి నుండి అవసరమైనది. వారి ఇద్దరిలో, స్త్రీలు గౌరవము కన్నా ప్రేమను ఎక్కువగా ఆశిస్తారు మరియు పురుషులు ప్రేమ కన్నా గౌరవమును ఎక్కువగా ఆశిస్తారు. అయినప్పటికిని, ఇద్దరికి ఈ రెండు అవసరము. కాని వీరు వాటిని పొందుకొనుటకు ఏమి సంపాదించవలసిన అవసరము లేదు.

ఈ లేఖ వేరే రకమైన వ్యక్తిగత లేఖలతో, కౌగిలింపుతో, మరియు ఇతర శారీరక భావన(చేతులు కలపడము) ద్వారా తెలియజేయవలెను.

లేఖలో సాకులు మరియు నిందలు లేకుండా వివరింపవలెను. ఇక్కడ ఒక సలహా: “నాన్న! నీవు నన్ను అధికముగ ప్రేమిస్తున్నావని నాకు తెలుసు. కాని నీ ప్రేమను ఉత్తమముగా వ్యక్తపరచలేదు. అయితే, నేను ఎదుగుచుండగా నీవు నన్ను ప్రేమిస్తున్నావని అనుకొనలేదు. ఇప్పుడు కూడ నేను విశ్వాసముతో అంగీకరించినాను. పాఠశాల నుండి కళాశాల వరకు నేను వెఱ్ఱితనముతో ఎందుకు జీవించినాను అని నీవు ఆశ్చర్యపడినట్లైతే, నేను వాత్సల్యము కొరకు ఆశించినాను కాబట్టి ఇలా ప్రవర్తించినాను అని నేను అనుకుంటున్నాను. నిజమే, నేను ఆశించినది పొందుకొనలేనప్పటికిని, అలాగుననే ప్రవర్తించాను. ఇప్పుడు నేను వ్రాసిన

ఉత్తరము గురించి మరియు నేను నిన్ను దర్శించునప్పుడు నీవు పొందుకునే కౌగిలింతల గురించి నీవు ఆశ్చర్యపడవచ్చును. ఇప్పుడు నాకు భర్త మరియు పిల్లలు ఉన్నప్పటికి, ఇంకను నీకు నేను మరియు నా తండ్రిగా నీవు నాకు అవసరము. అందుచేతనే, నేను నిన్ను కౌగిలిస్తున్నాను.''

పైన ఇవ్వబడిన ఉదాహరణ, నీకు సరిపోవులాగున ఉపయోగించుకొనండి. ఈ రెండు ఉత్తరములు మీ తల్లిదండ్రులు పొందుకున్నప్పుడు, కొన్ని సంగతులు సంభవింపవచ్చును.

1. లేఖ ఒక్కసారి కన్నా ఎక్కువగా చదువబడును.
2. ఇది పడవేయబడదు.
3. నీవు మంచి ప్రతిస్పందన పొందుకొనెదవు.

నీవు గనుక ప్రతిస్పందన పొందుకొనకపోయినట్లైతే, నీవు ఏదో తప్పిదము చేసావు అని అనుకొనవద్దు. దీర్ఘశాంతము కలిగి ఇంకను వ్రాస్తూనే ఉండు. ఉద్రేకములు అదుపుతప్పడం తప్ప, కొన్ని సంస్కృతులలో భావాలు వ్యక్తపరచబడవు. ఈ రకముగా తెలియజేయుటము, నీ తల్లిదండ్రులకు కలవరపెట్టవచ్చును. వారికి ఎలా తిరిగి ప్రతిస్పందించవలెనో తెలియనప్పటికిని, ఈ వ్యక్తపరచే ప్రేమను ఇంకను వారు పొందుకోవాలని కోరుకుంటారు.

ఏబది సంవత్సరముల వయస్సుగల ఒక వ్యక్తి ఈ రకమైన లేఖను



తన తండ్రికి వ్రాసాడు. ఆయన తల్లి ఇలాగు జవాబు ఇచ్చినది, "నీ తండ్రితో వివాహమై 60 సంవత్సరములు గతించినాయి. నీ లేఖను అతడు చదివినప్పుడు, మా వివాహ జీవితంలో అతని కళ్ళలో కన్నీటిని మొదటిసారిగా చూసాను.''

1980 సం॥ ఆరంభములో, డెల్టా హౌస్ విశ్వవిద్యాలయము వద్ద, వేసవి కాలపు క్రైస్తవ పాఠశాలను మేము నిర్వహించాము. సుమారు 40 మంది విధ్యార్థులు హాజరైయ్యారు. తల్లిదండ్రులను సన్మానింపవలెను అనే అంశము బోధించబడినది. వాషింగ్టన్ స్టేట్ విశ్వవిధ్యాలయములో మరలా ఇదే అంశమును బైబిల్ తరగతిలో బోధించినాను. విధ్యార్థులలో ఒకడు లేచి ఈ విధముగా తన కథను పంచుకున్నాడు.

"గత వేసవి కాలములో, డెల్టా హౌస్ వద్ద, నేను ఈ విషయమును నేర్చుకున్నాను. నేను 16 సం॥ వయస్సులో ఉన్నప్పుడు, నా తండ్రి నన్ను ఇంటి నుండి వెళ్ళగొట్టి మరి నన్నెనడును చూడనని చెప్పెను. అప్పుడు నేను ఇంటిని విడచి వెళ్ళాను. ఆ తర్వాత, నేను క్రైస్తవునిగా మారి క్రైస్తవ వ్యక్తిని పెళ్ళిచేసుకున్నాను. WSU వద్ద, నేను ఆర్థిక శాస్త్రములో పట్టబద్రుడనయ్యాను. ఆ మధ్య కాలములో, నేను నా తండ్రిని చూడలేదు. నా తల్లిదండ్రులు ఒకే గృహములో ఉంటూ, వేరుగా జీవిస్తూ, విడాకులు తీసుకునే పరిస్థితికి వచ్చారు. నాకు ఈ విషయము తెలిసినప్పుడు నేను రెండు లేఖలను – ఒకటి నా తండ్రికి, మరొకటి

నా తల్లికి వ్రాసాను. నేను ఇద్దరికి వేర్వేరు సమయాలలో ఉత్తరములు వ్రాసినప్పటికిని, ఏదో కారణముచేత ఒకే దినమున నా తల్లిదండ్రులు ఇంట్లో ఉన్నప్పుడు వారికి చేరాయి. ఆ ఉత్తరవయులు వేర్వేరుగా వ్రాయబడ్డాయి అని తెలుసుకొని, నా తల్లి తన లేఖను మరియు నా తండ్రి తన లేఖను తమ గదులలోనికి తీసుకొని వెళ్ళి చదివారు. ఉత్తరములను చదివిన తర్వాత, వారు తమ లేఖలను మార్చుకొని మరలా తమ గదులలోనికి వెళ్ళి చదివారు. వారు బయటకు వచ్చిన తర్వాత, నా తండ్రి తన కళ్ళలో కన్నీటితో, 'నా కొడుకును చూచుటకు నేను వె ళ్ళుచున్నాను' అని చెప్పెను. గతించిన వేసవి కాలములో నా తండ్రిని నేను చూసాను మరియు నా తల్లిదండ్రుల వివాహము రక్షింపబడెను.''

అయితే ఇక్కడ రెండు సమస్యలు గలవు – హృదయమునకు సంబంధించిన సమస్య మరియు క్రియకు సంబంధించిన సమస్య. హృదయానికి సంబంధించిన సమస్య మొదటిది. నీ యొక్క ప్రేమలేని తనమును, నీ అగౌరవమును మరియు నీకు కృతజ్ఞతలేని విషయములో దేవుని యెదుట నీవు మారుమనస్సు పొందవలెను. దేవుని చేత క్షమించబడకుండా లేఖను వ్రాయడము నిజాయితి లేనిదిగా మరియు వేషధారణగా ఉంటుంది.

మొదటిగా నీ తండ్రి నీ వద్దకు తిరిగి రావలెనని ఎదురుచూచినట్లైతే, నీవు ఎక్కువ కాలము ఎదురుచూడవలసి వస్తుంది. నీవు అంత కాలము ఎదురుచూడలేవు.



మీరు పవిత్రపరచబడిన తర్వాత, లేఖలను వ్రాయండి. అప్పుడు నీ ప్రేమను, గౌరవమును మరియు కృతజ్ఞతను ఉత్తరము ద్వారా, ఫోన్ ద్వారా, మరియు దర్శించడం ద్వారా తెలియజేస్తూ ఉండండి.

ఇవి చేయడము ద్వారా నీవు మార్చబడతావు. నీవు మంచి భర్తగా, కుమారునిగా మరియు తండ్రిగా లేక మంచి భార్యగా, కుమార్తెగా మరియు తల్లిగా మారెదవు. నీ ప్రేమ మరియు విధేయత వేయితరములవరకు ప్రేమను అందిస్తుంది.

# పరిపూర్ణమైన ప్రేమ

## జిమ్ విల్సన్

---

మనము ప్రేమింపవలెనని దేవుని వద్ద నుండి ఆజ్ఞలు ఉన్నవి. ఈ యొక్క ఆజ్ఞలు భార్యలకు, సహోదరులకు, పొరుగువారికి, పరదేశియులకు మరియు శత్రువులకు వర్తిస్తాయి. యేసుక్రీస్తు మన కొరకు చనిపోయినప్పుడు దేవుడు మన పట్ల చూపిన ప్రేమయే ఈ ప్రేమ. ఇది త్యాగపూరితమైనది. మొదటిగా ఇది ఇవ్వడం అనే ప్రాథమిక లక్షణముతో వ్యక్తపరచబడుతుంది. ఉపయుక్తముగా ఉండుటకు ఇది నిర్మాణించబడినది. ఈ ప్రేమ మన రక్షణ కొరకు పనిచేసినది. ప్రేమ చూపించబడవలెను మరియు పొందుకొనవలెను."దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను గనుక ఆయన అనుగ్రహించెను..." (యోహాను 3:16). లోకము, ప్రేమ యొక్క గురియై యుండెను మరియు అనుగ్రహించడం, ప్రేమ యొక్క వక్తీకరణై యుండెను . ఈ ప్రేమ అసంపూర్ణమైనది కాదు, సమ్మతి లేనిది మరియు "దాదాపుగా చాలినది" కాదు. ఇది సంపూర్ణమైనది మరియు లోకములో ఉన్న పాపులకు మరియు పాపాలన్నిటికి కావలసిన దాని కన్నా మించిన ప్రేమ. "కావున పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను" (రోమీయులకు 5:20).

ఈ ఆజ్ఞలను పాటించడములో దేవుడు ప్రేమించినట్లుగా మనమును ప్రేమింపవలెను. ఇది షరతులేనిది, అయిష్టములేనిది మరియు దాచిపెట్టనిది. ఈ ప్రేమ మనలో కలిగియుండి, ప్రేమ అవసరమున్న వ్యక్తికి ఎక్కువగా ఇచ్చినప్పుడు అతనికున్న అవసరము తృప్తిపరచబడుతుంది. అది అసాధ్యమని నీవు అనుకొనవచ్చును. ఈ వ్యక్తి ప్రేమ కొరకు ఎంత పస్తున్నాడంటే, అతనిని ప్రేమించడం ఎలుక రంధ్రములో నీళ్ళను కుమ్మరించడములాంటిది. ఆ రంధ్రము నింపబడక మునుపే నీళ్ళు అయిపోతాయి అని నీవు అనుకొనవచ్చును. ఈ మధ్యకాలములో, అతను నీ మీద ఎక్కువ ప్రేమ కొరకు ఆనుకుంటాడు. ఈ ప్రేమ కొరకు పస్తుండే వ్యక్తి ప్రేమతో తృప్తిపరచబడక మునుపే నీ ప్రేమ ముగిసిపోతుందని నీవు అనుకొందువు. నిజమే, నీ యొక్క అవసరతలు తీర్చబడులాగున అతను తిరిగి చెల్లించే ప్రేమను నీవు లెక్కించినట్లైతే, ఇలాగ అనుకొందువు. కాని నీవు మరలా పరిశుద్ధాత్మతో నింపబడినట్లైతే, నీవు ఎప్పటికి ముగిసిపోవు.

ఇప్పుడు, పిల్లలను పెంచడంలో ఈ నియమాలను అన్వయించుకుందాము. పిల్లలను పెంచడంలో అనేక రకములైన సమస్యలు ఉన్నాయి గనుక బైబిల్ సూత్రాలను అర్థము చేసుకొని అన్వయించుకొనవలెను. మొదటిగా, ఇప్పుడు కొన్ని సమస్యలను తెలియజేయుచున్నాను.



1. విధేయతలో కొరత
2. అవిధేయత పట్ల కఠినమైన క్రమశిక్షణ
3. కఠినమైన శిక్షణ మరియు బోధ
4. పిల్లల మధ్య పోటి మరియు అసూయ
5. మూల్గడం, ఏడ్వడం మరియు అధికంగా కోపించడం అనే వాటిని ఆకర్షించబడుటకు వాడే పన్నాగాలు
6. బిగ్గరగా అరవడం, మొటిమలు, అధిక బరువు, దురద, కొట్టుకోవడం, కొరకడం, శరీరమును పొడుచుకోవడం మరియు హస్త కృతములు వంటివి అభద్రతకు సూచనలు.

వీటిలో ప్రతి యొక్క అంశాన్ని వివరించటానికి ఒక పుస్తకము కావలెను; నిజానికి ఈ యొక్క అంశాలపై అనేక పుస్తకములు వ్రాయబడినవి. బహుశా వాటిలో కొన్ని చదివి, ఆ పుస్తకము నుండి నేర్చుకున్న వాటిని నీవు ఆచరించినావు. చదివిన వారిలో కొందరికి ఆచరణలో పెట్టినా ఫలితం లేకపోవచ్చు. ఈ విధముగా పుస్తకము తప్పని చెప్పడం చాలా సులువు. ఆ పుస్తకము మరియు నీవు దానిని అన్వయించడం రెండూ సరైనవి కావచ్చు. అయితే, ఎక్కడ తప్పిదము జరిగినది?

ముందుగా చెప్పబడిన నియమము ఇక్కడ సూచింపబడినది. దీనిని నేను పరిపూర్ణమైన ప్రేమగా వర్ణిస్తాను. పరిపూర్ణమైన ప్రేమ, తగిన

ప్రేమ మరియు పరిమాణ కాలము లేక నాణ్యత కాలము నుండి విభిన్నమైనది. ఈ ప్రేమ కదల్చబడని శ్రద్ధను మరియు పైన తెలిపిన చివరి రెండు లక్షణాలను కలిగియుంటుంది. పరిపూర్ణము అనగా అత్యధికమైన స్థాయిలో చేరినది.

కరిగిపోయిన పదార్థములో వేరొకపదార్థము వేసినప్పుడు కరుగని స్థితియే పరిపూర్ణమైన ద్రావణం. ఉదాహరణకు, ఒక గ్లాసు నీటిలో పంచదారను కలుపుతూ కరిగించినప్పుడు, ఆ నీరు పంచదారలో పూర్ణముగా కరిగిపోతుంది. ఆ తర్వాత ఆ నీరులో మరెక్కువ పంచదార వేసినప్పుడు, అది ఏ మాత్రమును కరుగకుండా గ్లాసు యొక్క అడుగు భాగమున నిలుచును.

ప్రేమ కూడ ఇలాగే ఉంటుంది. *అదనపు ప్రేమను పొందుటకు* అవసరము లేకుండా ఒక వ్యక్తిని పరిపూర్ణముగా ప్రేమించుట సాధ్యమే. ఇది తృణీకరించబడినది కాదు; కేవలం అవసరములేనిది.

గడచిన సంవత్సరాల నుండి తల్లిదండ్రులు వారిని ప్రేమిస్తున్నారని అనుకున్నట్లైతే, చేతులు పైకి చూపించుమని నేను ప్రేక్షకులను అడిగినాను. **95%** ప్రజలు తమ చేతులను పైకెత్తెను. **100%** ఎప్పుడూ కాలేదు కాని ఎక్కువ శాతంలో ఎల్లప్పుడూ ఉంటుంది. అప్పుడు చేతులను పెకెత్తిన వారిని ఈ ప్రశ్న అడిగాను – "మీ తల్లిదండ్రులు ఈ ప్రేమను తగినంత చూపించారని మీరు అనుకుంటున్నారా?"



కేవలం సగం ప్రజల చేతులు మాత్రమే మిగిలినాయి. మూడవ ప్రశ్న ఏమిటంటే: "మీ పట్ల మీ యొక్క తలిదండ్రులు తగినంత ప్రేమను చూపించారని అనుకునే మీరు ఇంకా అధికమైన ప్రేమను తెలియజేయగలరా?" అని అడిగినప్పుడు, అందరు తమ చేతులను పైకెత్తారు.

1. ప్రేమ లేదు
2. కొంత ప్రేమ
3. తగినంత ప్రేమ
4. ఇంకా అధికమైన ప్రేమ కావలెను

తమ తల్లిదండ్రుల నుండి చాలినంత ప్రేమను పొందుకున్నారని ఎవరూ అనుకోనలేదు. వారి యొక్క పిల్లలను అడిగినట్లైతే, వారి గురించి ఇదే చెప్తారు.

చాలినంత ప్రేమను పొందకపోవటం వల్ల ఉండే ఫలితాలు ఏమిటి? కొరత గల ప్రేమ ఎక్కువైతే అవిధేయత ఎక్కువ అవుతుంది. కొరతగల ప్రేమ కొదువైతే అవిధేయత కొదువు అవుతుంది. (*పిల్లవాడు పాపపు స్వభావముతో జన్మిస్తాడని మరియు దాని తర్వాత ఆ ప్రకారమే జీవిస్తాడని మనము ఎరుగుదుము. అతని యొక్క అవిధేయతకు ఈ పాపపు స్వభావము ప్రాధమికమైన కారణము. ఇది మారుమనస్సు పొందినప్పుడు మారుతుంది. అతని అవిధేయత, మారుమనస్సు*

*పొందక ముందు మరియు పొందిన తర్వాత ప్రేమలోని కొరత వలన ఏర్పడుతుంది).* పిల్లవాడు చాలినంతగా ప్రేమించబడకపోతే, అవిధేయత పట్ల సరైన రీతిలో క్రమశిక్షణ చేసినప్పటికిని ఉపయోగం ఉండదు. అతడు అనుకుంటాడు, "నేను గతసారి దెబ్బతిన్నప్పుడే నా పట్ల శ్రద్ధ చూపబడినది." అతని అవిధేయత శ్రద్ధ పొందుటకు ఉపయోగపడినది. కాబట్టి మీ పిల్లలను తగినంతగా ప్రేమించక పోయినట్లైతే, మీ యొక్క శిక్షణ మరియు బోధ ఉపయుక్తముగా ఉండదు.

మీ పిల్లల పట్ల ఉన్న తక్కువ ప్రేమ ద్వారా, పిల్లల మధ్య పోటి, స్వార్థము, అసూయ అనేవి అధికమవును. అయితే పిల్లలందరూ ప్రేమలో పరిపూర్ణముగా ఉన్నప్పుడు, వారి మధ్య పోటీలు, జగడములు మరియు పోట్లాటలు కొద్దిగా లేక అసలే ఉండవు. ప్రేమ ఎక్కువైన కొలది, మూల్గుట, అవిధేయత, అసూయ, ఏడ్చుట మరియు కోపగించుట తక్కువ అవుతుంది. ప్రేమ ఎక్కువైన కొలది, పిల్లవాడు త్వరగా క్రైస్తవునిగా మారుతాడు.

> లేదా, దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని యెరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును సహనమును దీర్ఘశాంతమును తృణీకరించుదువా? (రోమా. 2:4).



మనము పాపులుగా ఉన్నప్పటికినీ, మన యెడల దేవుడు సహనము, దీర్ఘశాంతము, దయను చూపించుట ద్వారా మనలను మారుమనస్సు వైపునకు నడిపించును. మన పిల్లల పట్ల దీనిని మరి ఎంత ఎక్కువగా చూపించవలెను?

మన సమస్యలేమిటి? మనము మూల్గే వానికి కౌగిలింతలు మరియు వాని పట్ల శ్రద్ధ చూపించడం ఇష్టపడము. చెడు ప్రవర్తనను మనము అభినందించవము. ఇది నిజమే, కాని చెడు ప్రవర్తనను మనము అభినందించటము లేదు. దీనిని మనము నయము చేస్తున్నాము. ఇలా ప్రేమించడం పిల్లవాని నిరంకుశత్వాన్ని ప్రోత్సహించటము కాదు కాని, అతని నిజమైన అవసరతను తీరుస్తున్నాము. నీ ఆలోచన కన్నా అతని ఆలోచన ఎక్కువగా నిజమైనది. "మూల్గువాడు" ప్రేమగల శ్రద్ధను కోరుతున్నాడు. చిన్న శిశువు ఏడ్చినప్పుడు మనము శ్రద్ధ చూపిస్తాము. ఏ సమస్య ఉండకపోవచ్చు; అతనికి ఆకలి లేదు, పడక తడుపలేదు, మురికిగా లేడు లేక జబ్బుతో లేడు; కేవలం అతడు కొంత ప్రేమను కోరుతున్నాడు. పిల్లవాడు రెండు లేక మూడు లేక తొమ్మిది లేక పది సంవత్సరాల వయస్సులో శ్రద్ధను ఆశించినట్లైతే, మనము చూపించుటకు ఇష్టపడము. పిల్లవానికి ఇది అవసరమని మనము అనుకోనము. నన్ను నమ్మండి, అతనికి అవసరము ఉన్నది కాబట్టి, అతడు అడుగుతాడు. అతడు ప్రేమలో పరిపూర్ణమైనప్పుడు అడుగుట ఆపివేయును.

[మరొకవైపు కొంత మంది పిల్లలకు శ్రద్ధ అవసరమైనప్పటికి, వారు గట్టిగా అడగరు. *గట్టిగా అడిగేవాని* కన్నా తక్కువగా వారి యొక్క అవసరతను పొందుకుంటారు. వారు గట్టిగా అడగడము లేదు గనుక వారు తృప్తిపరచబడ్డారని నీవు అనుకొనవచ్చు.]

మన సమస్య ఏమింటంటే, పిల్లవాడు గట్టిగా అడగక మునుపే మనము ఇవ్వకుండా ఉంటాము. అతడు మన శ్రద్ధ కొరకు గట్టిగా అడగడము ఎన్నడను మానివేయుడని మనము అనుకొని, మానివేయడానికి మునుపే, మనము ఇవ్వడము మానివేస్తాము. మనము శ్రద్ధను చూపిస్తూ ఉంటే, మన పిల్లవాడు తృప్తిపరచబడటం చూస్తాము. పిల్లవాడు పూర్తి ప్రేమను పొందుకొని, దాని ఫలితంగా అతడు చాలా భద్రపరచబడి, రాబోవు సంవత్సరాలలో తక్కువ శ్రద్ధను ఆశిస్తాడు. నీ పట్ల నీ పిల్లవానికున్న విధేయతలో ఈ భద్రత చాలా ప్రాముఖ్యమైనది.

చాలా సంవత్సరాల క్రితం, ఒక చిన్న బాబుకు తన ఎడమ హస్తము మరియు బాహువు మీద పులిపిరి పుండ్లు కలిగెను. అవి **18** ఉన్నాయని నేను అనుకుంటాను. అతనికి కొన్ని నెలల వరకు అవి ఉండెను. ఒక రోజు తన తండ్రి అతనిని ఇలా అడిగాడు, "జానీ నీ పులిపిరి పుండ్లు తొలగించబడులాగున నేను దేవునికి ప్రార్థించాలని నీవు ఇష్టపడుతున్నావా?" అందుకు జానీ, "లేదు, అవి నా స్నేహితులు, నేను వాటితో ఆడుకుంటాను," అని జావాబిచ్చాడు. అప్పుడు ఈ పులిపిరి పుండ్లు తన కుమారుని అభద్రతకు సూచన అని తండ్రి గుర్తించెను. ఈ అభద్రత, తండ్రి తన కుమారునికి తగినంత ప్రేమను చూపించకపోవటం వల్ల వచ్చినది. తండ్రి అధికమైన ప్రేమను చూపించాలని నిర్ణయించుకున్నాడు. కొద్ది కాలములోనే ఆ పులిపిరి పుండ్లు మానిపోయెను.

కొన్ని సంవత్సరముల క్రితం ఒకటి, రెండు, మూడు మరియు నాలుగు సంవత్సరాల వయుస్సు పిల్లలు కలిగిన ఒక యువ్వన కుంటుంబమునకు నేను సన్నిహితుడనై ఉంటిని. ఒక దినమున తమ పెద్ద కొడుకు గూర్చి తల్లిదండ్రులు నా యొద్దకు వచ్చారు. వారు సరిచేయడానికి వీలు కానటువంటి రెండు ముఖ్యమైన సమస్యలు అతనికి ఉండెను.

**1)** అతడు దినమంతయు తన చిన్న సహోదరులను కొడుతూనే ఉంటాడు. ప్రతి సంధర్భములో గద్దించబడటం లేక దెబ్బల ద్వారా అతడు సరిచేయబడతాడు.

**2)** తన మొకమంతటి మీద చిన్న ఎర్రటి గజ్జి పొక్కులు వచ్చులాగున అతడు తన మొకమును అనేక చోట్లలో గిల్లుకుంటాడు. అతడు తట్టమ్మవారు అనే రోగము ఉన్నవాని వలె ఉంటాడు.

అతనిని కొట్టడము ఏమి పనిచేయలేదు. "మేము ఏమి చేయాలి?" అనేది వారి ప్రశ్న. నీవు దీనిని చదివే దాని కన్నా నేను వారికి వివరించుటకు ఎక్కువ సమయం పట్టినది. నేను ఈ విధంగా జవాబు ఇచ్చాను:

"మరొకసారి పెద్ద కొడుకు చిన్న వానిని కొట్టినప్పుడు, పెద్ద వానిని తీసుకొని కౌగిలించుకొనండి." ఆమె జవాబు, "ఆ రకమైన ప్రవర్తనను ప్రోత్సహించటం నాకు ఇష్టము లేదు." "చింతింపవద్దు, అతనికి సందేశం ముందుగానే అర్థం అయింది. మరొకసారి తన తమ్ముడ్ని కొట్టినప్పుడు నీవు అతనిని కౌగిలించడం మాత్రమే గాక, దినమంతయు నీవు అతనిని కౌగిలించుకొనవలెనని నేను కోరుతున్నాను. రెండవ కుమారుడు పుట్టినప్పటి నుండి అతడు తగిన ప్రేమను పొందుకొనలేదు; మరియు ఇప్పుడు మూడవ, నాల్గవ కుమారులు ఉన్నారు. కేవలం తాను చెడుగా ప్రవర్తించినప్పుడు మాత్రమే తన మీద ఇతరుల దృష్టి పడుతుంది. కావున ఇతరుల దృష్టి తనపై పడులాగున తన తమ్ముడ్ని కొడతాడు. అతడు అభద్రతలో ఉన్నాడు గనుక తన ముఖమును గిల్లు కుంటాడు. ఒకవేళ మీరు అతని మీద అతిగా ప్రేమను కుమ్మరించినట్లైతే, అతని ముఖము మంచిగా మారును మరియు తన సహోదరులను కొట్టడం రెండు వారములలోనే ఆపివేస్తాడని నేను అభయమిస్తున్నాను." "నేను ఈ విధంగా చేయగలనని అనుకోవడం



లేదు" అని ఆమె అనెను. "ఎందుకు చేయలేవు?" "అతనిని నేను ఏ మాత్రమును ఇష్టపడను."

ఆ తల్లిదండ్రులు వారి పాపమును ఒప్పుకొని చెప్పిన దానిని ఆచరించినప్పుడు, చెప్పబడిన రీతిగ ఫలితాలు సంభవించినాయి.

మరొకసారి **12** సంవత్సరాల వయస్సుతో నిండిన చురుకైన బాలుని యొక్క తండ్రి, సహాయము కొరకు నా దగ్గరకు వచ్చెను. చిన్న చిన్న విషయాల పట్ల తప్పుగా ప్రవర్తించినప్పుడు ఆ కుమారుడు కఠినమైన క్రమశిక్షణకు లోనైనప్పటికి, దాని నుండి ఏమియు నేర్చుకున్నట్లుగా లేడు. ఆ కుమారునికి తన తోటివాళ్ళతో కూడ సమయము కష్టమైనదిగా ఉండెను.

తల్లిదండ్రులు బాలుని పట్ల మామూలుగ ప్రేమను, శ్రద్ధను మరియు సమయాన్ని ఇచ్చినప్పటికిని, అతడు తరచుగా దెబ్బలు తిన్నప్పుడు మారుమనస్సు పొందలేదు మరియు సరిచేసుకొనలేదు. అతను అత్యధికమైన ప్రేమను కుమ్మరింపలేక పోయాడని నేను ఆ తండ్రికి చెప్పాను. ఆ తండ్రి, అభివృద్ధిని చూడలన్న ఆపేక్షతో శారీరక ప్రేమను కుమ్మరించి, ప్రతి చిన్న విషయాలలో మాటలతో సరిచేయుటను తగ్గించినాడు. తండ్రి ఆ బాలుడ్ని పురుషుల కూడికకు తీసుకొని వెళ్ళి, రెండు గంటలు ఆడించి మరియు తన కుమారుడ్ని హత్తుకుంటూ సందేశము ఆలకించాడు. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత, ఆ బాలుని

స్వభావములో మార్పును తల్లి వెంటనే గుర్తించినది. కోపపడకుండా సరిదిద్దబడుటకును మరియు ఇతర పిల్లలతో కలసి మెలసి ఉండుటకును అతడు ఇష్టమును చూపించినాడు.

కొన్ని సంవత్సరాలుగా ప్రశ్నలు అడుగుతూ మరియు వింటున్న జవాబులలో ఒక ప్రాముఖ్యమైన జవాబు ఏమింటంటే – “నా తండ్రి ఏ విషయములో నైననూ తాను తప్పిదము చేసెనని ఒప్పుకొనడం నేను ఎన్నడూ వినలేదు. మధ్యకాలములో అతడు తప్పిదము చేసెనని తల్లి గుర్తించెను; అతడు తప్పిదము చేసెనని పిల్లలమైన మేము కూడ గుర్తించాము; తనదే తప్పిదము అని దేవునికి మరియు అతనికి తెలియును. కాని దీనిని అతడు ఒప్పుకొనలేడు.” పెరిగిన పిల్లలు కలిగిన కొంత మంది తండ్రుల విషయములో ఈ మాటలు మీకు నిజము కావచ్చును. దీనిని చదువుచున్న నీవు నీ పిల్లలు పెరుగుతున్నప్పుడు వారి పట్ల పరిపూర్ణమైన ప్రేమను చూపించలేదని నీవు గుర్తించవచ్చు. ఈ మధ్యకాలములో వారు అనేక రకాల సమస్యలను కలిగియున్నారు. తగినంతగా ప్రేమింపబడని యవ్వన వయస్సులో ఉన్న పిల్లలు కలిగిన వారు మీలో కొంత మంది ఉండవచ్చు.

దీని గూర్చి ఇప్పుడు నీవు ఏమి చేయగలవు? మొదటిగా నీ యొక్క చెడు కార్యాలను అనగా – కఠినశిక్షణ, కించపరచడం, ఎగతాళి చేయడం, పట్టించుకొనక పోవడం, అరవడం, కోపం, పక్షపాతం మరియు కొరతగల ప్రేమను దేవుని యెదుట ఒప్పుకొనవలెను. దీని తర్వాత దేవునికి నీవు



ఒప్పుకున్న పాపాలన్నిటిని పిల్లలలో ప్రతి ఒక్కరికి తెలియజేయుటకు మీరు లేఖను వ్రాయండి. మీరు దేవుని యెదుట మీ స్వభావములను మరియు క్రియలను ఒప్పుకున్నారని వారికి చెప్పవచ్చును. నీకు జ్ఞాపకము ఉన్న ప్రత్యేక విషయాలను కూడ ఒప్పుకొనగలవు. నీ పట్ల, నీ తండ్రి ప్రవర్తన ద్వారా నీవు గాయపరచబడినట్లుగా, ఏ విషయములలో మీ పిల్లలు ఇంకనూ గాయపరచబడుతున్నారో ఆ విషయాలను నీకు తెలియజేయమని వారిని అడుగగలరు. వారు మీకు చెప్పినప్పుడు, మీరు సమర్ధించుకొనక, దైవచిత్తానుసారమైన దుఃఖముతో ఒప్పుకొనండి. “దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును; ఈ మారుమనస్సు దుఃఖమును పుట్టించదు. అయితే లోకసంబంధమైన దుఃఖము మరణమును కలుగజేయును” (2కొరింథీ. 7:10). దాని తర్వాత వారికి అనేక రీతులుగా ప్రేమను వ్యక్తపరచండి.

మీ పిల్లలు ఇంకను మీతో ఉన్నట్లైతే, లేఖకు అదనముగా మరియు వ్యక్తిగతముగా కూడ ఇలా చేయండి. లేఖ ఎందుకు ముఖ్యమైనదనగా, 1) ఎలాంటి అంతరాయము లేకుండా నీవు చెప్పాలనుకున్నది చెప్పవచ్చు, 2) లేఖ అనేక సార్లు చదువబడుతుంది, 3) లేఖ భద్రముగా ఉంచబడుతుంది.

బాల బాలికలకు తల్లిదండ్రుల ప్రేమ అధికంగా అవసరమని గుర్తించుకొనుడి. మీరు విడాకులు తీసుకునట్లైతే, పరిపూర్ణమైన ప్రేమను చూపించడం కష్టమే, కాని ఇది అవసరమైనది. ఒకవేళ మీ పిల్లల ప్రేమను మరియు నమ్మకత్వాన్ని పొందుటకు గత భాగస్వామిని కించపరచడం ద్వారా లేక మీ పిల్లల ప్రేమను కొనే ప్రయత్నం ద్వారా ఆశించినట్లైతే వ్యతిరేకమైన ఫలితమును పొందుదువు. ఇది పరిపూర్ణమైన ప్రేమ కన్నా తక్కువైనది మాత్రమే గాక, ఇది అసలు ప్రేమయే కాదు.

మీ భాగస్వామితో జగడమాడక పోవటం ద్వారా మీ పిల్లల పట్ల ప్రేమను ఒకానొక ఉత్తమమైన విధముగా తెలియపరచవచ్చు. ఇది అభద్రతకు ప్రాముఖ్యమైన కారణము. నీవు దీనిని అంగీకరించకపోయినట్లైతే, దీనిని పిల్లలు ఎప్పుడూ వినకూడదు. మీ పిల్లల ముందు మీకు జగడమాడే చరిత్ర మరియు మీ భాగస్వామితో విరోధము ఉన్నట్లైతే, మొదటిగా దేవునికి, తర్వాత మీ భాగస్వామికి మరియు మీ పిల్లలకు ఒప్పుకొని, అప్పుడు జగడమాడడం విసర్జించండి.



# స్త్రీ ఏ విధంగా భద్రపరచబడుతుంది?

*జిమ్ విల్సన్*

స్త్రీ ప్రేమింపబడుటకు, పోషింపబడుటకు మరియు సంరక్షింపబడుటకు దేవునిచే సృష్టింపబడినది. అయినప్పటికిని, కొన్ని కారణాలచేత స్త్రీ ప్రేమను, భద్రతను లేక సంరక్షణను అనుభవించలేక పోవచ్చును. భద్రత అనేది తరచుగా బాహ్యమైన సత్యము మరియు అంతర్గతమైన భావము యొక్క క్రియ. దీని ద్వారా నేను చెప్పునది ఏమనగా – కొంత మంది స్త్రీలు తమ తల్లిదండ్రులను, తమ భర్తలను, తమ పిల్లలను, తమ ఆహారమును మరియు తమ వస్త్రములను కోల్పోయారు. బాహ్యకరంగా వారు భద్రతాలేమి కలిగియుండుటకు కారణము కలదు మరియు అంతర్గతంగా వారు ఈ భద్రతాలేమిని కలిగియుండకపోవచ్చును. ఇదే సమయంలో వారు భద్రతాలేమిని కలిగియుండే అవకాశము యున్నది మరియు ఈ లేమిని బాహ్యకరముగా తీర్చ గల వాటిని గూర్చి ఊహించుకునే అవకాశము కూడ యున్నది, ఇక్కడ ఒక ఉదాహరణ.

ఒక స్త్రీ భద్రతాలేమి భావన కలిగియున్నదని అనుకుందాము. ఆ భావన ఎంత బలమైనదంటే, అది బాహ్యకరమైన సత్యమని కూడ ఒప్పించబడుతుంది. ఆమెలో ఉన్న శూన్యత నింపబడటమే స్త్రీ యొక్క

గొప్ప అవసరత. పురుషుడు దానిని నింపుతాడని అనుకుంటుంది. ఇది కొంతవరకు సత్యము. అయినను, తన శూన్యతను తీర్చలేనటువంటి పురుషుడిని పొందుకుంటుంది. అతను నింపలేడు, ఎందుకనగా, అతను కూడ శూన్యతను కలిగి తన యొక్క శూన్యతను నింపే స్త్రీ కోసం ఎదురుచూస్తుంటాడు. శూన్యత, అభద్రతను కలిగిన వీరిద్దరూ తమ యొక్క అవసరాలు తీర్చబడుటకు వివాహం చేసుకుంటారు. కాని ఇది తీర్చబడదు. ఇప్పుడు స్త్రీ ఇంకా ఎక్కువగా అభద్రతను కలిగి ఉంటుంది. ఒక బిడ్డ ఉంటే, తన యొక్క అవసరము తీరుతుందని ఆమె అనుకొనును. మరలా అది కొంతమట్టుకే సత్యము. పిల్లలను కనుటకు స్త్రీలు సృష్టింపబడినారు. అయినను, చంటి పిల్లలు కూడ అవసరతలు మరియు కోరికలను కలిగిన జీవులే. ఇప్పుడు అభద్రతగల స్త్రీ పై ఆమె ఎదుర్కొన గలిగిన దానికంటే ఎక్కువ భాద్యతలు పెరిగాయి (ప్రత్యేకముగా పిల్లలు ఎక్కువగా ఉన్నప్పుడు). ఇట్లుండగా ఆమె అభద్రత కలిగియుండి అలసిపోతుంది. చక్కటి ఇంటిలో చక్కటి గృహోపకరణములు అవసరమని ఆమె అనుకుంటుంది. వీటికి చాలా డబ్బులు కావాలి. భర్తతో పాటు ఆమె కూడ పనిచేయవలసిన అవసరము ఏర్పడుతుంది. ఇట్లుండగా ఆమె అభద్రత కలిగియుండి అలసిపోతుంది. ఇప్పుడు బట్టలు, సంగీతము, విందులు మరియు బహుశా వేరొక పురుషుడు అవసరమైనవి. ఆమె యొక్క భర్త ఆకర్షణీయముగా కనబడుటలేడు. అతని యొక్క అవసరాలు తీర్చబడలేదు కనుక వివాహము చేసుకున్న మొదటిలోనే వదలిపెట్టాడు.



ప్రస్తుతము నాకు పరిచయం ఉన్న అనేక స్త్రీల గూర్చి వివరిస్తాను . కొంత మంది స్త్రీలు మరియు పురుషులు ఒకసారి కన్నా ఎక్కువగా వివాహం చేసుకున్నారు. వారిలో కొంత మంది ఐశ్వర్యవంతులుగా ఉన్నారు. పురుషుడు, పిల్లలు, ఇల్లు, సంపదలు మరియు విలాసాలు వారి శూన్యతను నింపలేవు అనియు మరియు వారు ఆశిస్తున్న భద్రతను ఇవ్వలేవు అనియు వారు ఆలస్యముగా గుర్తెరుగుతున్నారు.

ఈ యొక్క అవసరత తీరాలి కాని తనలో ఉన్న స్వార్థం కారణంగా – పురుషుడ్ని, పిల్లలను, ఇంటిని మరియు సంపదను పొందుకొని కూడ ఆమె భద్రతను పొందదు. మొదటిగా స్వార్థము పోవలెను. ఆమె హృదయంలో స్వార్థం ఒక ఆటంకంగా ఉంటుంది. ఆ స్వార్థం వ్యక్తిని ఆయాసపర్చి నాశనం చేస్తుంది.

దేవుని యెదుట, స్వార్థమును పశ్చాత్తాపముతో ఒప్పుకొని విసర్జించవలెను. అప్పుడు దేవుడు అనుగ్రహించే ఆశ్చర్యకరమైన ఆనందం, శాంతి మరియు స్వేచ్ఛను ఆమె కలిగియుంటుంది. క్రీస్తులో ఆమె చాలా క్షేమముగా ఉంటుంది.

లోకములో అనుగ్రహించబడే భద్రత ప్రకారం, ఇది సన్నిహితముగా ఉండే ఆమె యొక్క తండ్రి, తల్లి, సహోదరులు, సహోదరీలు మరియు ఇతర కుటుంబ సభ్యుల నుండి లభించును. తర్వాత యేసుక్రీస్తులో ప్రేమించే మరియు పంచుకునే సహోదరులు మరియు సహోదరీల

నుండి లభించును. ఇది అన్ని రకములైన ప్రజలకు వారు తిరిగి ప్రేమను చూపించకపోయినను, ఆమె ప్రేమించే మరియు పంచుకునే మనస్సు నుండి వచ్చును.

స్త్రీ ఏ విధంగా భద్రపరచబడుతుంది?

ఆమె తన క్రియను మాత్రమే కాకుండా, స్వభావమును కూడ ఒప్పుకొనవలెను. దేవుని కృపతో ఆమె తన యొక్క తండ్రి, తల్లి, సహోదరులు మరియు సహోదరీలను ప్రేమించుటకు నిర్ణయించుకొనవలెను. ఆమె ప్రేమ షరతుతో కూడినదిగా ఉండకూడదు. "నేను ప్రేమిస్తాను కాని...." అని ఆమె చెప్పకూడదు.

ఈ ప్రేమ దయగల మాటలు, కౌగిలింతలు, పంచుకునే మనస్సును మరియు సహాయకరమైన క్రియలను కలిగియుంటుంది. ఆమె ఈ ప్రేమను అనేకమైన ప్రజలకు విస్తరింపజేయవలెను.

క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది; ఏలయనగా అందరికొరకు ఒకడు మృతిపొందెను గనుక అందరును మృతిపొందిరనియు, జీవించువారికమీదట తమకొరకు కాక, తమనిమిత్తము మృతిపొంది తిరిగి లేచినవాని కొరకే జీవించుటకు ఆయన అందరికొరకు మృతిపొందెననియు నిశ్చయించుకొనుచున్నాము. (2 కొరింథీయులకు 5:14,15)



పరిశుద్ధత, ప్రేమ, దయ మరియు సంతోషమును కలిగియుండుటయే స్త్రీ యొక్క అంతిమ గురియై ఉండాలి. ఆమె ప్రేమగల కుటుంబమును, పిల్లలను మరియు మనువళ్ళను, మనమరాళ్ళను కలిగియుండాలని కోరుకొనవలెను. "భళా నమ్మకమైన మంచి దాసురాలా! నీ ప్రభుని సంతోషములో పాలుపొందుము" అనే సాక్ష్యమును కలిగియుండాలని ఆమె కోరుకొనవలెను. క్రియారూపముగా, స్త్రీ తన తండ్రికి ప్రేమను ఇచ్చి పుచ్చుకునే స్థాయిలో ఉండవలెను.

దేవుని కుమారుడైన యేసుక్రీస్తును విశ్వాసంతో ప్రభువుగా మరియు రక్షకునిగా అంగీకరించి క్రైస్తవురాలుగా మారిన స్త్రీని దృష్టిలో పెట్టుకొని ఈ పరిష్కారం ఇవ్వబడినది. ఆమె మరణము నుండి జీవమునకు దాటినది. పురుషులకు, స్త్రీలకు మరియు ప్రతి ఒక్కరి భద్రతకు ఇది ప్రారంభము.

# చివరి మాట

నీవు ఈ పుస్తకము చదివిన తర్వాత ద్వేషమును లేక గాయపరచబడ్డావని లేక కొండెములాడావని లేక నిరాశపడ్డావని లేక నీ తల్లిదండ్రులతో సరైన సంబంధము లేదని బహుశా నీవు కనుగొనవచ్చును. నీ గురించిన విషయాలు నీకు ముందే తెలిసియుండి ఈ పుస్తకమును ఒక పరిష్కారము కొరకు చదివియుండవచ్చు. నీవు పరిష్కారములను అర్థం చేసుకొనకపోయినట్లైతే లేక అర్థము చేసుకొని కూడ వీటిని పాటించలేకపోయినట్లైతే లేక నీకు మారాలని ఇష్టములేకపోయినట్లైతే, నీలో ఉన్న ప్రాముఖ్యమైన సమస్య ఏమిటనగా నీవు క్రైస్తవుడవు కాదని చెప్పడానికి సాధ్యత కలదు.

మీకు ఏమైన సందేహాలు, సలహాలు మరియు ప్రశ్నలు ఉన్న యెడల ఈ క్రింది చిరునామాకు వ్రాయగలరు లేక సంప్రధించగలరు:

సహో. జిమ్ విల్సన్
c/o సహో. సి స్టీవెన్ డేవిడ్
6-96, శ్రీనివాస నగర్ కాలని, రామచంద్రాపురం,
హైద్రాబాదు-502032. ఆంధ్రప్రదేశ్. ఇండియా.
E-mail : livingwitnesses@rediffmail.com

# ద్వేషము నుండి విడుదల పొందుట - ఎలా?

## జిమ్ విల్సన్

అనువాదము:
సజీవ సాక్షుల సమాజము